సండే
గత వారంరోజుల్లో వివిధ విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
4-6-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 123 పేజీలు: 12 వెల: 6.50

**జి-7 సమావేశాలకు ఆహ్వానం లేదా?**

**24 గంటల్లో 1430 మంది ఉక్రెయిన్ సైనికులు హతం** 9లో



## ఐపిఎల్ విజేత ఆర్సీబీ

**ఫలించిన 18 యేళ్ల నిరీక్షణ** 2లో

**కప్పును ముద్దాడిన రాయల్ ఛాలెంజర్స్**

**6 పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ ఓటమి**

# మరో 4 పోర్టులు, 4 హార్బర్లు

**తొలిదశలో అమరావతి, కుప్పం, దగదర్తి, శ్రీకాకుళం ఎయిర్‌పోర్టుల నిర్మాణం**

**పిపిపి విధానంలో రహదార్ల విస్తరణ**

**జాతీయ రహదారులతో అన్ని రాష్ట్ర రహదారుల అనుసంధానం**

**పోర్టుల నిర్వహణపై సమీక్షలో సిఎం చంద్రబాబు**



మంగళవారం పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్లపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న మచిలీపట్నం, రామయపట్నం, మూలపేట పోర్టుల మొదటి దశ పనులు, అలాగే కాకినాడ గేట్ వే పోర్టు పనులు వచ్చే ఏడాది డిసెంబర్ కల్లా పూర్తి చేయాలని. సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జువ్వల దిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల మొదటి దశ పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు నిర్దేశించారు.. పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మన రాష్ట్ర సంపదని అన్నారు. వాటి నిర్మాణం త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి మంగళవారం ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. పోర్టుల ఆపరేషన్ మెయింటెనెన్స్‌పైనా అధికారులతో చర్చించారు. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా...ఆ ప్రాంతానికి మరింత ఆదాయం సమకూర్చేలా ఫిషింగ్ హార్బర్లను మైనర్ పోర్టులుగా అభివృద్ధి చేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

**గిరిజన ప్రాంతాల్లో హెలీ పోర్టులు**

రాష్ట్రంలో కొత్తగా నిర్మించ తలపెట్టిన కుప్పం, దగదర్తి, అమరావతి, శ్రీకాకుళం(పలాస) ఎయిర్ పోర్టుల నిర్మాణం ముందుగా చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు. >>2

## తుని కేసుపై అప్పీలుకు వెళ్లం: ప్రభుత్వం

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** తుని కేసుకు సంబంధించి ఎపి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తుని కేసు తిరగదోడే ఉద్దేశం లేదని ప్రభుత్వం తేల్చిచెప్పింది. తుని కేసు కొట్టేస్తూ రైల్వేకోర్టు ఉత్తర్వులపై అప్పీల్‌కు వెళ్లే యోచనలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. తుని కేసును హైకోర్టులో అప్పీల్ చేయాలనే ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఏ స్థాయిలో ఆమోదంతో ఫైల్ నడిచిందనే విషయంపై సర్కార్ ఆరా తీసింది. కేసుపై ఆర్‌పిజి సీనియర్ డివిజినల్ సెక్యూరిటీ కమిషనర్ చేసిన ప్రతిపాదనల ఆధారంగా ఉత్తర్వులు వెలువడినట్టు గుర్తించింది. ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని ప్రభుత్వం నుంచి అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. జీవోను రద్దు చేస్తూ ఉత్తర్వులను ప్రభుత్వ వెల్లడించనున్నది.

## ఇంజినీరింగ్ విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్య

**రాజమహేంద్రవరం, సిటీ జూన్ 3(ప్రభాతవార్త):** రాజానగరం సమీపంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న పరుచూరి ప్రగతి (19) వసతిగృహం గదిలో ఉరివేసుకుని మృతి చెందిన సంఘటన జరిగింది. ఈమె నెల్లూరు జిల్లా నర్సాపురం మండలం గుడ్లూరుకు చెందిన విద్యార్థినిగా పోలీసులు తెలిపారు. సంఘటనా సమయంలో వసతిగృహంలో ప్రగతి ఒక్కత్తే ఉందని రూమ్మేట్స్ బి.టెక్ రెండో సంవత్సరానికి చెందిన వారు కావడంతో వారింకా వసతిగృహానికి రాలేదు. సోమవారం నుంచి రెండొవ సెమిస్టర్ తరగతులు ప్రారంభంకావడంతో ప్రగతి స్వగ్రామం నుంచి ఆదివారమే వసతిగృహానికి చేరుకుంది. మొదటి సెమిస్టర్‌లో నాలుగు పరీక్షలు ఫెయిల్ అయ్యానని, దాంతో మానసికంగా ఆందోళనగా ఉందని, అంతేగాక ఒంటరితనం ఫీలవుతున్నానని తల్లిదండ్రులను జాగ్రత్తగా ఉండమని రాసిన ఆత్మహత్య లేఖ సంఘ >>2

## మెగా డిఎస్సీని ఆపలేం..

**రాత పరీక్షలు నిలిపి వేయలేమన్న హైకోర్టు**

**'స్టే' కోరుతూ వేసిన అనుబంధ పిటిషన్లు కొట్టివేత**

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మెగా డిఎస్సీ-2025 నోటిఫికేషన్ ఆధారంగా ఈ నెల 6నుంచి నిర్వహించనున్న రాత పరీక్షలను నిలిపివేయడానికి (స్టే) హైకోర్టు నిరాకరించింది. పరీక్షలపై స్టేవిధించాలని కోరుతూ దాఖలైన అనుబంధ పిటీషన్లను కొట్టేసింది. డిఎస్సీ పరీక్షల నిర్వహణను నిలిపి వేయడానికి సహేతుకమైన కారణాలు కనిపించడం లేదని పేర్కొంది. విస్తృత ప్రజాప్రయోజనాలు, డీడీకెస్సీ పరీక్షలను నిర్వహించే ప్రక్రియ తుది దశలకు చేరుకున్న నేపథ్యంలో స్టేఇవ్వలేమంది. హాల్‌టిక్కెట్లు జారీ చేయడం, పరీక్ష నిర్వహణకు అన్నిఏర్పాట్లు పూర్తి చేశారని గుర్తుచేసింది. ఉద్యోగాల భర్తీ విషయంలో విధానపరమైన నిర్ణయం తీసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంటుందని స్పష్టం చేసింది. అత్యవసరంగా (హౌస్ >>2

## మంగినపూడి బీచ్‌లో రేపటి నుంచి మసులా ఉత్సవాలు

**జాతీయ స్థాయిలో అద్భుతంగా నిర్వహిస్తాం: మంత్రి కొల్లు రవీంద్ర**



మంగళవారం మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** చరిత్రలో నిలిచిపోయే విధంగా మంగినపూడి బీచ్‌లో మసులా ఉత్సవాలను ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు జాతీయ స్థాయిలోఅత్యద్భుతంగా నిర్వహిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ఆయన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావుతో కలిసి నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో మసుల ఉత్సవాల ఏర్పాట్లపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం ఈనెల 5, 6, 7, 8 తేదీలలో 4 రోజులపాటు మంగినపూడి బీచ్‌లో 'మసుల ఫెస్ట్ 2025' నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశంలోనే అతిపెద్ద ఉత్సవంగా పర్యాటక పురోభివృద్ధి దిశగా అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.

ఈ ఉత్సవాల్లో భాగంగా జల క్రీడలు, సాహస క్రీడలు, వినోద కార్యక్రమాలు, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ వంటి జాతీయ క్రీడలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోటీలలో 24 రాష్ట్రాల నుండి స్త్రీ, పురుష క్రీడాకారుల బృందాలు పాల్గొంటున్నాయన్నారు. కయాకింగ్ జల క్రీడలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలిసారిగా మంగినపూడి బీచ్‌లో నిర్వహిస్తున్నామన్నారు. జాతీయస్థాయి పోటీలలో పాల్గొనేందుకు వివిధ రాష్ట్రాల నుండి ఉత్తమ క్రీడాకారులు 2000 మంది వస్తున్నారన్నారు.ఈనెల 5వ తేదీన ఉదయం 9 గంటలకు మసులా వుత్సవాలు ప్రారంభిస్తామని, అందులో భాగంగా 60 అడుగుల అమరావతి అసెంబ్లీ టవర్‌ను పోలిఉన్న ముఖద్వార నిర్మాణాన్ని తొలుత ప్రారంభిస్తామన్నారు. తదుపరి 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేస్తామన్నారు. అదే రోజు సాయంత్రం వివిధ రకాల ప్రదర్శనశాలలు ప్రారంభిస్తామన్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్రస్థాయిలో పలువురు ప్రముఖులు రాబోతున్నారన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని, ఇతర ప్రముఖులను, వివిధ రాష్ట్రాల ప్రముఖులను ఉత్సవాలకు ఆహ్వానించామన్నారు. ఇందు కోసం 2కె రన్ నిర్వహించామన్నారు. ఈ పరుగులో భైరవం చిత్ర యూనిట్ నారా రోహిత్, మంచు మనోజ్ , బెల్లంకొండ సాయి శ్రీనివాస్, దర్శకులు పాల్గొంటున్నారన్నారు. వినోద కార్యక్రమాలు ఈనెల 6 వ తేదీ సాయంత్రం నుండి మొదలవుతాయన్నారు. ప్రముఖ సంగీత కళాకారులు, సినిమా కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

తెలుగు సంస్కృతి ప్రతిబింబించే విధంగా కలంకారి వస్త్రాలు, ఏటికొప్పాక వస్తువులతో పాటు 100 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల ఆహారపు అలవాట్లకు తగ్గట్టుగా పలు రకాల వంటకాలను ప్రదర్శనశాలల్లో ఏర్పాటు చేస్తామన్నారు. ఉత్సవాల్లో 25 వీడియో కెమెరాలు, వినియోగించి అత్యద్భుతంగా ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేస్తున్నామన్నారు. సముద్రస్నానంచేసేపర్యాటకులకు ఎలాంటి >>2

## అమరావతిలో భారీగా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్లు




**రూ. 3673 కోట్లతో నిర్మాణం: మంత్రి నారాయణ**

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతి కోర్ క్యాపిటల్ ఏరియాలో రూ.3,673 కోట్ల అంచనా వ్యయంతో ఐదు అడ్మినిస్ట్రేటివ్ టవర్ల నిర్మాణానికి ఎల్1 టెండర్లను ఖరారు చేస్తూ సిఆర్డిఏ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. రూ.882 కోట్లతో నిర్మించే జిఎడి టవర్ నిర్మాణాన్ని ఎన్‌సిసి, రూ.1,487 కోట్లతో నిర్మించే హెచ్ఓడి టవర్1 2 నిర్మాణాన్ని షాపూర్జీ అండ్ పల్లంజీ మరియు రూ.1,304 కోట్లతో నిర్మించే హెచ్ఓడి టవర్3 4 నిర్మాణాన్ని ఎల్ అండ్ టి కంపెనీలు దక్కించుకున్నాయని, త్వరలో నిర్మాణ పనులను కూడా ఆయా కంపెనీలు ప్రారంభిస్తాయని "ఎక్స్' వేదికగా నారాయణ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన 48వ సిఆర్డిఏ సమావేశం రాష్ట్ర సచివాలయంలో జరిగిందని, ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధి పనులకు సంబంధించిన పలు టెండర్లను ఆమోదించడం జరిగిందన్నారు. ప్రజలు పలు చోట్లకు తిరుగకుండా ప్రజా పరిపాలన సులువుగా ఉండేందుకై పరిపాలన అంతా ఒకేచోట జరిగే విధంగా ఈ ఐదు టవర్ల నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. 2014-19 మధ్య కాలంలో రూపొందించిన డిజైన్ల ప్రకారమే ఈ టవర్ల నిర్మాణాల పనులు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. రెండో దశలో 40 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్‌కు చర్యలు. హైదరాబాదులో నిర్మించిన శంషాబాద్ ఎయిర్ పోర్టు తరహాలో అమరావతిలో ఐదు వేల ఎకరాల్లో అంతర్జాతీయ ఎయిపోర్టును, 2,500 ఎకరాల్లో స్మార్టు ఇండస్ట్రీస్‌ను మరియు మరో 2,500 ఎకరాల్లో అంతర్జాతీయ క్రీడా సిటీని నిర్మించేందుకు దాదాపు 10 వేల ఎకరాల భూమి కావాల్సి ఉందని మంత్రితెలిపారు. ఇందుకు కావాల సిన భూమిని రైతుల నుండి భూసేకరణ చేయాలా లేదా ల్యాండ్ పూలింగ్ ద్వారా సేవకరించాలా అనే నిర్ణయాన్ని ఇప్పటి వరకూ తీసుకోవడం జరగలే దన్నారు. ఇందుకై గ్రామసభలు నిర్వహిస్తూ రైతుల అభిప్రాయాన్ని సేవకరించడం జరుగుచున్నదన్నారు. ఈ గ్రామసభలో రైతులు ల్యాండ్ పూలింగ్‌కే మొగ్గుచూపుతున్నారని, ఇప్ప >>2

## సోదాలు సరే.. చర్యలేవి?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కొండనాలుకకు మందేస్తే ఉన్ననాలుక ఊడిందనే చందంగా హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో తొలిసారిగా పదినెలల క్రిందట ప్రభుత్వ విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వరుసగా చేసిన సోదాల వివరాలు ఏమయ్యాయనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో సంచలన చర్చనీయాంశంగా మారింది.



మొన్నటికిమొన్న మళ్లీ టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి ఏకంగా గత ఐదేళ్లలో తులాభారంలో కోట్లాది రూపాయలు స్కామ్ జరిగిందని, ఆ నిధులు పక్కదారి పట్టాయని విజిలెన్స్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడం తెలిసిందే. గత విచారణలో ఎంత వరకు అక్రమాలు జరిగాయి? ఏమిటనేది పూర్తిస్థాయిలో బయటకు రాలేదు. పైగా మళ్లీ ఇప్పుడు తులాభారం అక్రమాలు ఏమిటనేది ఉద్యోగవర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. తిరుమల వేంకటేశ్వరస్వామికి భక్తులు కానుకలుగా సమర్పించే కోట్లరూపాయలు నిధులు వడ్డీకాసులవాని ఖజానాకు చేరుతాయి. ఈ ఖజానా నుండి గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో నిధులు దుబారా చేశారని, లెక్కకు మించి ఇంజనీరింగ్ పనులకు నిధులు కేటాయించారనే ఆరోపణలపై రాష్ట్ర విజిలెన్స్ఎన్‌ఫోర్స్‌మెంట్ గతంలో అధికారులు సోదాలు చేశారు. టిటిడిలో నిధుల దుబారాపై, ఇంజనీరింగ్ పనులకు కేటాయించిన పెద్దమొత్తంలో అక్రమాలు జరిగాయని, శ్రీవాణి దర్శనాలతోబాటు ఆర్జితసేవల టిక్కెట్లు వ్యాపారంపై అందిన ఫిర్యాదులతో విజయవాడ కేంద్ర కార్యాలయం నుండి వచ్చిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఎస్పీ, ఇద్దరు డిఎస్పీలు,ఐదారుగురు సిఐలు గతంలోనే తిరుమల జెఇఒ కార్యాలయం, తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలోని ఇంజనీరింగ్ విభాగం కార్యాలయాల్లో వరుస తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో గత ఐదేళ్లలో టిటిడి ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా (2019-2023జులై వరకు) వ్యవహరించిన వైవి సుబ్బారెడ్డి నేతృత్వంలో కేటాయించిన నిధులు ఏమేరకు ఖర్చుచేశారు, ఇంకా జరగాల్సిన పనులు ఏవి?2023 ఆగస్టులో నూతనంగా ఏర్పాటైన టిటిడి బోర్డు ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో కేటాయించిన నిదులు, ఏఏ పనులకు ఎంతమేరకు నిధులు తరలించారు అనేకోణంలో ఈ తనిఖీలు జరిగాయనేది సమాచారం. 2023-24లో తక్కువకాలంలోనే ఇంజనీరింగ్ పనులకు సంబంధించి 1,500 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగినట్లు రికార్డుల ద్వారా గుర్తించారు. అయితే సాధారణంగా ప్రతి ఏటా ఇంజనీరింగ్ పనులకు కేటాయించే బడ్జెట్ నిదులు ఎంత?ఆ ఐదారు నెలల్లో కేటాయింపులు ఎన్ని >>2

## తెనాలిలో 'గంజాయ్ల సుడిగాలి!

**జగన్ పర్యటనలో నిరసనల హోరు..**

**పరామర్శను అడ్డుకున్న దళిత సంఘాలు..**

**ఐతానగర్ ఉదంతంపై తీవ్రవిమర్శలు..**



**ప్రభాతవార్త,ప్రతినిధి-విజయవాడ బ్యూరో:** ఆంధ్రా పారిస్,కళల కాణాచి 'తెనాల్లి.. ప్రస్తుతం రాజకీయ నిప్పుల కుంపటిగా మారింది. అధికార,ప్రతిపక్ష పార్టీల రాజకీయ కేళికి, బలా,బలాల వ్యవహోళికి వేదికైంది. వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మంగళవారం తెనాలి పర్యటనకు రావడంతో తీవ్ర ఉద్రిక్త,ఉద్విగ్న పరిస్థితులకు లోనైంది. వై.ఎస్.జగన్ పరామర్శ పర్యటనకు,ప్రత్యామ్నాయంగా దళిత సంఘాల ధర్నాలు, రాస్తారోకోలు, మానవహారాలు, నిరసనలు పట్టణ వాతావరణాన్ని ఒక్కసారిగా వేడెక్కించాయి. విపక్ష,అధికారపక్ష నేతల పరామర్శలతాకిడికి తెనాలిజనాలకు ప్రశాంతత కరువై అసహనం తప్పడం లేదు. ఇక్కడి ఐతానగర్‌లో ఇటీవల వెలుగుచూసిన పోలీసు లాఠీల విన్యాసం ఇరు పార్టీల రాజకీయ లబ్ధికి ఆయాచిత వరమైంది.

**ఎక్కడైనా..బడుగుల బిడ్డలే బలిపశువులు**

అమెరికాలోని మిన్నియాపాలిస్‌లో ఐదేళ్ల క్రితం జరిగిన జార్జి ఫ్లాయిడ్ ఉదంతం అయినా.. తెనాలిలోని ఐతానగర్ ఇటీవలి తాజా ఉదంతం అయినా.. బడుగుల బిడ్డలే బలిపశువులు అనేది మరోమారు రుజువైంది. ఐదేళ్ల క్రితం ఇదే రోజుల్లో అమెరికా మిన్నెసోటా..మిన్నియాపాలిస్‌లో నల్లజాతి యువకుడు జార్జి ఫ్లాయిడ్‌పై అక్కడి శ్వేతజాతి పోలీసులు మెడలు వంచి.. అదుపులో తీసుకునే క్రమంలో ఊపిరాడక చనిపోయాడు. ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర సంచలనం కల్గించిన ఈ ఉదంతం ప్రభావం అప్పటి ట్రంప్ సర్కారు ఓటమికి కారణమైంది. నల్లజాతీయుడి చావుకు కారణమైన పోలీసు అధికారికి 22 ఏళ్ల కఠిన జైలు శిక్షను అక్కడి న్యాయస్థానాలు విధించాయి. గంజాయి నేరాలకు అలవాటు పడ్డ ముగ్గురు యువకులను తెనాలి పోలీసులు బహిరంగంగా, అత్యంత అమానవీయంగా దండించిన వీడియోలు ఆలస్యంగా వెలుగుచూసి.. సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ గావడంతో.. ఆ అమానుషం తెలుగు రాష్ట్రాలో ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశమైంది.

**రాష్ట్రాన్ని గడగడలాడిస్తున్న గంజాయి నేరాలు**

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతాల్లో పండించిన గంజాయితో పాటు, గిరిజన ప్రాంతాల నుంచి పలుమాదక ద్రవ్యాలను.. ఆ తరహా మాఫియా వివిధ ప్రాంతాలకు గుట్టుచప్పుడు కాకాకుండా చేర్చి, యువతను, ముక్కు పచ్చలారాని విద్యార్థులను వ్యవసనపరులుగా మారుస్తున్న ఉదంతాలు రాష్ట్ర వ్యాప్తంగా అనేకం. ఓ మాటలో చెప్పాలంటా గంజాయి నేరాలు స్థానిక శాంతి భద్రతలను అతలాకుతలం చేస్తున్నాయి. పట్టణాలు, నగరాలతో నిమిత్తం లేకుండా, గ్రామీణప్రాంత యువతరంసైతం గంజాయికిబానిసలుగా మారడంతో అనేకానేక నేరపూరిత సంఘటనలు తరుచూవెలుగు చూస్తు >>2



## మీరేమైనా చరిత్రకారులా? క్షమాపణ చెప్పండి..

**కమల్ హాసన్‌ను మందలించిన కర్ణాటక హైకోర్టు**

**చెప్పను.. నా సినిమాను కర్ణాటకలో విడుదల చేయను**

**- మొండికేసిన కమల్**

4-6pg2exHMNWJQE.qxd:4-6pg2exHMNWJQE.qxd 01/01/01 9:44 AM Page 1






మంగళవారం యోగాంధ్రపై సమీక్షలో సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్, అనిత

# పంచ కర్మలను లయం చేసే ప్రక్రియ యోగా: సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** యోగా అన్న విషయాన్ని ప్రపంచానికి మరోసారి చాటి చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ పునరంకితమవుతోందని సిఎం చంద్రవాబు నాయుడు స్పష్టం చేసారు పంచ కర్మలను లయం చేసే ప్రక్రియ యోగా.. ఈ సనాతన సత్యాన్ని మన పూర్వీకులు క్రీ.పూ. 5,000 సంవత్సరాల నుండి అనుసరిస్తూ మనకు అందించిన వారసత్వ సంపద అనాఢ్ర. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21న జరిగే కార్యక్రమాన్ని గ్లోబల్ రికార్డు నెలకొల్పే విధంగా ఒక ఛాలెంజ్ గా తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు ప్రత్యేకంగా మన పర్యాటక ప్రాంతాలకు విస్తృతమైన ప్రచారం రావడంతోపాటు ఆయా ప్రాంతాలకు టూరిస్టులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి, వసతులు ఆధునికీకరించబడ్డాయి.. ప్రస్తుత వత్తిడి జీవితంలో మనకు మనపై నియంత్రణ కలిగి, ప్రశాంతతో, ఏకాగ్రతతో, శారీరక, మానసిక ప్రశాంతతో అందరూ యోగాను అనుసరించి ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలనే ధృడ సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఉన్నారు. రాష్ట్రంలో నెలరోజులపాటు జరిగే ఈ బృహత్తర యజ్ఞంలో ప్రజలను భాగస్వాములను చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో కూడా యోగా ను నేడు ఆచరిస్తున్నారు. ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయడానికి ప్రజలందరికీ యోగాను చేరువ చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పనిచేస్తున్నారు..ఈ నెల 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమం సన్నద్ధతపై ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష జరిపారు. మంత్రులు నారా లోకేష్ కందుల దుర్గేష్ వంగలపూడి అనిత డోలా బాలవీరాంజనేయస్వామి సత్యకుమార్ యాదవ్ సీఎస్ విజయానంద్, డిజిపి హరీష్ కుమార్ గుప్తా హాజరయ్యారు. అధికారులు ఉచ్ఛ్వాస, నిశ్వాసల నియంత్రణే యోగా.. మన ఉచ్ఛ్వాస, నిశ్వాసలను నియంత్రిం చడం ద్వారా, మనం మన శరీరం, మనస్సు, ఆత్మల మధ్య సామరస్యాన్ని సాధించగలమని యోగా తెలియజేస్తుంది. యోగా కేవలం వ్యాయామమే కాదు, అది ఒక జీవన విధానం. ఈ సత్యాన్ని గ్రహించిన ఎంతోమంది అనుభవజ్ఞులు ప్రపంచ వ్యాప్తంగా తమ అనుభవాలను యోగా ద్వారా మంచి ఆరోగ్యం, శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతోందని ప్రచారం చేస్తూనే ఉన్నారు.

**ఎపికి ప్రపంచంలో ఒక గుర్తింపు...**

ప్రభుత్వం చేపడుతున్న యోగా కార్యక్రమాల వల్ల యోగాంధ్ర గా రాష్ట్రానికి ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. నెల రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో, బీచ్ ల్లో, పర్యాటక ప్రాంతాల్లో యోగాను పెద్ద ఎత్తున ఆచిరించే విధంగా ప్రతి రోజూ ఒక థీమ్ తో, వినూత్నంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగా కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, మంత్రుల భాగస్వామ్యం వల్ల యోగాతో రాష్ట్రం మొత్తం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలు యోగా కార్యక్రమాలతో దద్దరిల్లుతున్నాయి.. ముఖ్యంగా ఆల్ ఇండియా సర్వీస్ అధికారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఎంతో ప్రాముఖ్యత లభిస్తుందన్నారు.

# సోదాలు సరే.. చర్యలేవి?

>> వందలకోట్లరూపాయలు అనే కోణంలో విజిలెన్స్ అధికారులు ఆరా తీసి కొన్ని రికార్డులు, ఆధారాలు కూడా సేకరించారు. సహజంగా టిటిడిలో 2కోట్ల రూపాయల వరకు ఇంజనీరింగ్ పనులకు సంబంధించి ఆమోదం తెలిపి నిధులు విడుదల చేసే అర్హత టిటిడి ఇఒకు ఉంది. ఆ పై నిధులు కేటాయింపు జరగాలన్నా టిటిడి బోర్డులో ప్రతిపాదించి ఆమోదించిన తరువాత నిధులు విడుదల చేస్తారు. అయితే గత ఐదేళ్ళవైసిపి పాలనలో,పాలకమండలిలో పూర్తిగా టిటిడిలో తనదైన రీతిలో సర్వంతానై వ్యవహరించిన ఓ అధికారి చెప్పిందే వేదంగా బోర్డు కూడా బడ్జెట్ నిధులు కేటాయింపులు జరిగినట్లు విజిలెన్స్ ఆరాలో తేలింది. అయితే ఇంత భారీ మొత్తంలో నిధులు గోల్‌మాల్ జరగడం, ఆపై విచ్చలవిడిగా ఖర్చుచేశారనే ఒక అంచనాకు విజిలెన్స్ అధికారులు నిర్ధారణకు వచ్చారనేది అప్పట్లోనే గుప్పుమంది.

**నిధులు దుబారా ఎవరి మెడకు చుట్టుకోనుందో!?:**

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు వస్తున్నారు. భక్తులు తమ మొక్కుబడుల్లో బాగంగా హుండీకి సమర్పిస్తున్న కానుకల ద్వారా టిటిడి వార్షిక ఆదాయం గణిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 5,141.74కోట్ల రూపాయల అంచనాతో బడ్జెట్‌ను ఆమోదించారు. ఇందులో ఒక్క హుండీద్వారానే 1,611కోట్ల రూపాయలు రాబడి వస్తుందని అంచనావేశారు. ఇంజనీరింగ్ పనులకు 350కోట్ల రూపాయలు కేటాయించేలా అంచనా తయారుచేసిన విషయం విదితమే. గతంలో 100కోట్ల నుండి 150కోట్ల రూపాయల వరకు ఉండే ఇంజనీరింగ్ కేటాయింపులు ఈ బడ్జెట్‌లో ఏకంగా 350కోట్ల రూపాయలుకు పెంచడం కూడా గతంలో దుమారం రేపింది. తిరుపతి అలిపిరి వద్ద నూతన ంగా మార్కెటింగ్ గోడౌన్‌ల నిర్మాణానికి 11.05కోట్ల రూపాయలు టెండర్లు ఆమోదించడం, తిరుపతి రేణిగుంటరోడ్డులో 80అడుగుల రోడ్డు విస్తరణకు 15.12కోట్లు రూపాయలు మంజూరు, పుదిపట్ల నుండి వకుళమాత ఆలయంవరకు జాతీయరహదారికి నాలుగులేన్లరోడ్డుకు 21.10కోట్లతో టెండర్లుఆమోదం, స్విమ్స్‌లో నూతన కార్డియో న్యూరోబ్లాక్ నిర్మాణానికి 74.24కోట్లతో టెండర్లు ఆమోదం, స్విమ్స్ ఆస్పత్రి భవనాల ఆదునీకరణకు, పునర్నిర్మాణానికి మూడేళ్ళలో దశలవారీగా 197కోట్ల రూపాయలు అనుమతికి ఆమోదం తెలపడం వంటివి ప్రధానంగా విజిలెన్స్ దృష్టిపెట్టింది.

# ఐపిఎల్ విజేత ఆర్సీబీ

**అహ్మదాబాద్,జూన్ 3:** ఐపిఎల్ 18వ సీజన్ విజేతగా రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిలిచింది. పంజాబ్‌కింగ్స్‌పై జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్సీబీ ఆల్‌రౌండ్ ట్యాలెంట్‌ను చూపించి విజయంసాధించింది. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్సీబీకి ఐపిఎల్ ఛాంపియన్‌ట్రోఫీ దక్కింది. గతంలో మూడుసార్లు ఫైనల్‌వరకూ వెళ్లినా ట్రోఫీ చేజిక్కించుకోలేదు. నాలుగో ప్రయత్నంలో సాధించింది. పంజాబ్‌కింగ్స్‌పై ఆరు పరుగుల తేడాతో ఆర్సీబీ కప్పును గెలుచుకుంది. ఆర్సీబీ కెప్టెన్ రజత్‌పటీదార్‌జట్టు అభిమానుల్లో తన స్థానం సుస్థిరం చేసుకున్నాడు. ఇక విరాట్ కోహ్లీ ఐపిఎల్‌లోనూ కింగే అని నిరూపించాడు. మొన్నటివరకూ తన కెరీర్‌లో వెలితిగా ఉన్న ఐపిఎల్‌ట్రోఫీని కూడా తాను టీమ్‌లో ఉండగానే తన జట్టు సొంంచేసుకుంది. 191 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్‌కింగ్స్ 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 184 పరుగుల మాత్రమేచేసింది. శశాంక్‌సింగ్ 30 బంతుల్లో 61 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రెండుఫోర్లు, మూడు సిక్సర్లుకూడా చేసి బ్యాట్‌ఝుళిపించాడు. జాష్ ఇంగ్లీష్ 23 బంతుల్లో ఒకఫోర్, నాలుగు సిక్స్‌లతో 39 పరుగులుచేసాడు.

ఇక ఇతరత్రా మిగిలినప్లేయర్లందరూ కూడా నిరాశపరిచారు. ఆర్సీబీ బౌలర్లలో కృనాల్‌పాండ్యా రెండు, భువనేశ్వర్‌కుమార్ రెండు వికెట్లు సాధించారు. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ తొమ్మిది వికెట్ల నష్టానికి 190 పరుగులుచేసి ప్రత్యర్థి పంజాబ్‌కింగ్స్‌కు 191 లక్ష్యం విధించింది. ఫిల్‌సాల్ట్ 16, విరాట్‌కోహ్లీ 35 బంతుల్లో 43 పరుగులుచేసారు. మయాంక్ అగర్వాల్ 18 బంతుల్లో 24 పరుగులుచేస్తే రజత్‌పటీదార్ 16 బంతుల్లో 26 పరుగులుచేసాడు. లియామ్ లివింగ్‌స్టోన్ 15 బంతుల్లో 25 పరుగులు, జితేశ్‌శర్మ 10 బంతుల్లో 24పరుగులు, రొమారియో షెపర్డ్ 9 బంతుల్లో 17 పరుగులుచేసి తలా ఒక చేయి వేసి జట్టు విజయానికి తోడ్పడ్డారు.

ఒకదశలో ఆర్సీబీకి నిరాశతప్పదేమోననిపించింది. కానీ టైటిల్‌ను ఒడిసి పట్టుకుంది. సమిష్టిప్రదర్శనతో తొలి ఐపిఎల్ టైటిల్ ముద్దాడింది. 2009, 2011, 2016ల్లో తుదిపోరుకు అర్హత సాధించినా డక్కన్ ఛార్జర్స్, చెన్నై సూపర్‌కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్‌జట్లచేతిలో ఓటమి చవిచూసి రన్నరప్‌గా నిలిచింది. తొమ్మిదేళ్ల తర్వాత మళ్లీ ఫైనల్‌కు చేరిన ఆర్సీబీ ఎట్టకేలకు అనుకున్నది సాధించింది. అటు 11 ఏళ్ల తర్వాత ఐపిఎల్‌ఫైనల్‌కు చేరిన పంజాబ్‌కింగ్స్‌కు నిరాశ తప్పలేదు. టోర్నీ ఆద్యంతం అద్భుత ప్రదర్శనచేసిన ఆజట్టు ఫైనల్‌లో మాత్రం ఓటమిని అంగీకరించింది.

## బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** బుగ్గమఠం భూముల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. బుగ్గమఠం భూముల అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజరు కరోల్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

వారం రోజుల్లోగా పెద్దిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్ పై వారం రోజుల్లోగా పిటిషనర్ రిజాయిండర్ దాఖలు చేయాలని ధర్మాసనం గడువు ఇచ్చింది. అప్పటివరకు భూములపై యధాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

# తెనాలిలో 'గంజాయ్ల సుడిగాలి!

>> న్నాయి. గత ఐదారేళ్లుగా గంజాయి దుష్ఫలితాలు మరింత రెట్టింపవడం దరిమిలా.. అప్పటి, ఇప్పటి అధికార,విపక్ష నేతల మధ్య 'గంజాయ్ల అంశం.. 'తిలా పాపం తలా పరికెడ్డు చందమై విమర్శలు, ప్రతి విమర్శల దాడికి కీలకమైంది. గంజాయి నేరాల నమోదు అప్పటికీ,ఇప్పటికీ అటూ..ఇటుగా ఒకేలా ఉన్నప్పటికీ, ఐతానగర్ ఉదంతంతో ఇరుపార్టీలు మధ్య నిప్పు,ఉప్పు చిటపటలు స్థాయి దాటి కయ్యానికి సై అంటున్నాయి.

**రాజకీయ రణరంగంలో గంజాయి అస్త్రం**

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని., దళితులు, మైనార్టీలపై పోలీసుల దమన కాండ పెచ్చురిల్లిందని తెనాలి పరామర్శ పర్యటనలో జగన్ మండిపడ్డారు. ముఖ్యమంతి చంద్రబాబు నాయుడు ఓ పథకం ప్రకారం పోలీసుల వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని, ప్రశ్నిస్తున్న గొంతులను అణిచి వేస్తున్నారని, వైఎస్సార్సీ మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలపై అక్రమ కేసులు బనాయిస్తూ జైళ్లకు పంపుతున్నారని విమర్శించారు. జగన్ పర్యటనను స్వాగతిస్తూ తెనాలి పట్టణ నుంచే కాక చుట్టుపక్కల నుంచి వేలాది మంది జనం తరలిరావడంతో పట్టణంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరామర్శ కాస్తా వైఎస్సార్సీ శ్రేణుల కోలాహలంగా మారడంతో.. అదే స్థాయిలో ఎంఆర్‌పిఎస్‌కు చెందిన దళిత సంఘాలు జగన్ పర్యటనను వ్యతిరేకిస్తూ ధర్నాలు.. రాస్తారోకోలు,మానవ హారాలు నిర్వహించాయి. జగన్ కాన్వాయ్‌ని అడ్డుకునే ప్రయత్నం చేస్తూ జగన్ గో బ్యాక్ వంటి నినాదాలతో హోరెత్తించాయి. శాంతి భద్రతల పరిస్థితి చేయిదాటకుండా,కవ్వింపు చర్యలు జరగకుండా తెనాలి పోలీసులు గట్టి భద్రతా చర్యలు తీసుకున్నారు. పోలీస్ మార్కు ట్రీట్‌మెంటులో దళిత యువకులే బాధితులు కాగా జగన్ పరామర్శ పర్యటనను దళిత సంఘాల యువకులే వ్యతిరేకించడం ఇక్కడ కొసమెరుపు. జగన్ వ్యతిరేక నిసనలకు దళిత వర్గానికి ప్రాతినిధ్యం వహించే ఎం.ఆర్.పీ.ఎస్.ఆధ్వర్యం వహించగా, దళితసంఘాల నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరుకావడం మరో విశేషం. జగన్ పరామర్శకు వ్యతిరేకంగా చేపట్టిన నిరసన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విశేషంగా ప్రసారమవుతున్నాయి. బాధితులుగా ప్రచారం జరుగుతన్న యువకులు మానవ మృగాలని,అన్నింటా రాటు తేలిన నేరస్తులని స్వయంగా దళిత సంఘాల నేతలు విమర్శిస్తున్నారు.

గంజాయి వ్యసపరులు, హంతకుల ఆగడాలకు విసిగి వేసారిని స్థానిక పోలీసులు తగు రీతిని బుద్ధిచెప్పితే మాజీ ముఖ్యమంత్రి స్థాయి కల్గిన వై.ఎస్. జగన్ పరామర్శించడంలో ఔచిత్యాన్ని ప్రశ్నిస్తున్నారు. మొత్తం మీద జగన్ పర్యటనను తాము వ్యతిరేకిస్తున్నట్లు దళిత సంఘాలు ప్రకటించినా... ఈ తంతంగ మంతటిలో దళిత సంఘాల పాత్రల తెరవెనుక అదృశ్య హస్తం లేక పోలేదనే అభిప్రాయం పరిశీలకుల్లో వ్యక్తమవుంది.

ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టే క్రమంలో.. ఈ నెల 4 నుంచి వైఎస్సార్సీ రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అధినేత వై.ఎస్.జగన్ వ్యూహాత్మకంగా.. తెనాలి ఐతానగర్ ఉదంతాన్ని పరామర్శ సాకుగా.. తనకు అనుకూలంగా మలుచుకున్నారనే అభిప్రాయం రాజకీయ పరిశీలకుల్లో వక్తమవుతోంది. తెనాలి..అమానుష ఉదంతం పరిణామాలు,పర్యవసనాలు,రానున్న రోజుల్లో ఎలా రూపాంతరం చెందనున్నా.. ఐతానగర్ యువకులకు అక్కడి పోలీసుల అమానుష ట్రీట్‌మెంట్., న్యాయవ్యవస్థ పరిధిని అతిక్రమించిందనే అభిప్రాయం న్యాయనిపుణలనుంచి వ్యక్తమౌతోంది.

## ప్రభుత్వ ఉద్యోగులకు 5న ప్రత్యేక సెలవు

**విజయవాడ,జూన్3. ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపిజిఇఎ) విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 5న నిర్వహించనున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యే వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ ప్రతినిధులకు ఒకరోజు స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం జిఒఆర్‌టి నెంబరు 1084ని విడుదల చేసింది. ఈ ఉత్తర్వులను ఉద్యోగ ప్రతినిధులు వినియోగించుకోవచ్చునని ఎపి జిఇఎ నాయకులు తెలిపారు.

## ఉరివేసుకుని ఆత్మహత్య

>> టనా స్థలంలో లభించిందని సిఐ ఎస్ ప్రసన్న వీరయ్యగౌడ్ తెలిపారు. వసతిగృహంలోని పక్కగదిలో ఉంటున్న స్నేహితులు తరగతులకు వెళ్లగా ప్రగతి తాను బయటకు కనిపించకుండా దుప్పటి అడ్డుగా ఏర్పాటు చేసుకుని బట్టలు ఆరేసుకునే హుక్కుకు చున్నీని బిగించుకుని ఉరివేసుకుందని పోలీసులు తెలిపారు. సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల్లిదండ్రులకు సమాచారం అందించామని వారు వస్తున్నారని పోలీసులు తెలిపారు.

## మెగా డిఎస్సీని ఆపలేం..

>> మోషన్లో)దాఖలైన వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుంచం మహేశ్వరరావు ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. 2024 ఫిబ్రవరి 12న జారీ చేసిన డిఎస్సీ-2024 తాము వయసుపరంగా అర్హుల మని, దానిని రద్దుచేసి ఈ ఏడాది ఏప్రిల్ 20న జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం అర్హులమయ్యామనిపేర్కొంటూ కొందరు హైకోర్టులో వ్యాజ్యం దాఖలుచేశారు. డిఎస్సీ-2024కు వయసు టపరంగా అర్హులై...అప్పట్లో ధరఖాస్తు చేసుకున్న వారందరిని ప్రస్తుత డిఎస్సీకి అర్హులుగా ప్రకటించాలని కోరారు. సిబిఎస్ఇ(పదో తరగతి)లో మొదటి భాషగా ఆంగ్ల,రెండో భాషగా తెలుగును చదివామని, డిఎస్సీ-2025 నోటిఫికేషన్ ప్రకారం వివిధ పోస్టుల భర్తీకి మొదటి భాషగా తెలుగు చదివి ఉండాలనే కారణంతో తమ ధరఖాస్తులను తిరస్కరించారంటూ ఎమ్మిగనూరుకు చెందిన వెలికంటి సాంబశివ వ్యాజ్యం వేశారు. మరి కొందరు వ్యాజ్యం దాఖలు చేస్తూ బిఇడి చివరి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న వారిని డీఎస్సీ నుండి మినహాయించడం చట్ట విరుద్ధమన్నారు. మెగా డిఎస్సీ పరీక్షల నిర్వహణకు కేవలం 45 రోజుల షెడ్యూలు ప్రకటించడం సహేతుకం కాదన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-06-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
నవమి రా.11.56
ఉత్తరఫల్గుణి రా.3.36
వర్జ్యం ఉ.11.02-2.50
దు.ఉ.11.41-మ.12.33
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయంసాధిస్తారు. ఆర్థిక లావాదేవీలు అనుకూలంగా ఉంటుంది.

**మిథునం:** వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో ఆర్థిక లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** సన్నిహితుల నుండి వచ్చిన వార్తవల్ల కొంత ఆనందం కలుగుతుంది. వస్తువులు కొనుగోలు.

**సింహం:** ముఖ్యమైన వ్యవహారాలలో తొందరపాటు వద్దు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**కన్య :** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వ హిస్తారు. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**తుల :** దూర ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రుణాలు తీరి ఊరటచెందుతారు. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** ఆకస్మికంగా ప్రయాణాలలో నూతన పరిచయాలు. సంతానం నుండి ధనలాభం పొందుతారు.

**మకరం:** గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. బంధువుల నుండి కీలక సమాచారం అందుతుంది.

**కుంభం:** దీర్ఘకాలిక సమస్యలనుండి బయటపడతారు. వాహనాల విషయాలలో జాగ్రత్త అవసరం.

**మీనం :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురై చికాకులుపెడతాయి. కోపతాపాలకు దూరంగావుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం సిఎం చంద్రబాబును హీరో నాగార్జున మర్యాదపూర్వకంగా కలిసిన దృశ్యం

# సిఎం చంద్రబాబుతో నాగార్జున భేటీ

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబును సినీ హీరో అక్కినేని నాగార్జున మర్యాదపూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని సిఎం చంద్రబాబు క్యాంప్ కార్యాలయానికి వెళ్లిన నాగార్జున.. ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తన చిన్నకుమారుడు అక్కినేని అఖిల్ వివాహ ఆహ్వాన పత్రికను సిఎం చంద్రబాబుకు అందజేసిన నాగార్జున.. తన కుమారుడి పెళ్లి రావాలంటూ ఆహ్వానించారు. గతేడాది అక్కినేని నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య, శోభితా వివాహ బంధంలోకి అడుగుపెట్టగా.. ఇప్పుడు ఆయన చిన్న కుమారుడు అఖిల్ కూడా పెళ్లి చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే ప్రముఖ బిజినెస్ మెన్ జుల్ఫీ రవ్డ్జీ కుమార్తె జైనబ్‌తో గతేడాది నవంబర్ 26వ తేదీన అక్కినేని అఖిల్ నిశ్చితార్థం జరిగింది. ఈ నెల 6వ తేదీన అక్కినేని అఖిల్, జైనబ్‌లకు వివాహం జరగనుంది. జైనబ్ హైదరాబాద్‌కు చెందిన అమ్మాయి.. కొన్ని ఏళ్లుగా అఖిల్‌తో ప్రేమలో ఉన్నారు.. ఇప్పటికే తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులను కలిసిన అక్కినేని నాగార్జున వారందరినీ ఆహ్వానించిన విషయం విదితమే. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో అఖిల్ జైనబ్ వివాహం జరగనున్నట్టుగా తెలుస్తుంది. ఆ తర్వాత రాజస్థాన్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ ప్లాన్ చేశారని సమాచారం.

# మసులా ఉత్సవాలు

>> ప్రమాదం సంభవించకుండా మెరైన్, పోలీసు, మత్స్యశాఖల సంయుక్త ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన సురక్షితమైన ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలతో ఈ ప్రాంతంలో (జిడిపి) స్థూల ఆదాయ ఉత్పత్తి పెంచుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ మసుల ఉత్సవాలను ఎంతో ఘనంగా వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రతిరోజు సాయంత్రం అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. జిల్లా ఎస్పీ గంగాధర్ రావు మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొత్తం 1000 మంది పోలీసులు బందోబస్తు విధుల్లో నియమిస్తున్నామన్నారు. మొత్తం 4 చోట్ల పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజల అవగాహన కోసం వాహనాల రూట్ మ్యాప్ ముందుగా పత్రికలకు విడుదల చేస్తామన్నారు. అమరావతి ముఖద్వారం ఐకానిక్ నిర్మాణం, 100 అడుగుల జాతీయ పతాకము ఏర్పాటు బీచ్ ఉత్సవాలతో ప్రతి వారాంతపు సెలవు రోజుల్లో రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా వెలుగొందుతుందన్నారు. ఈ బీచ్ ఉత్సవాలు అందరి మదిలో జీవితాంతం గుర్తుండిపోయే విధంగా అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు.

# మరో 4 పోర్టులు, 4 హార్బర్లు

>> రాష్ట్రంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు మొత్తం కలిపి 20కి తగ్గకుండా, అలాగే 14 ఎయిర్ పోర్టులు ఉండేలా చూడాలని చెప్పారు. ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రాష్ట్ర రహదారుల విస్తరణ చేపట్టాలని, వాటిని జాతీయ రహదారులతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి సూచించారు. పిపిపి విధానంలో వీటిని అభివృద్ధి చేయాలన్నారు. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల అభివృద్ధే లక్ష్యంగా త్వరలో ఎపి లాజిస్టిక్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధి చెందేలా హెలీ పోర్టుల ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. శరవేగంగా పోర్టులు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం మచిలీపట్నం పోర్టు మొదటి దశ పనులు 43.25 శాతం పూర్తి కాగా వచ్చే ఏడాది నవంబర్ నాటికి మొత్తం పనులు పూర్తికానున్నాయని అధికారులు సిఎంకు వివరించారు. రామయపట్నం పోర్టు మొదటి దశ పనులు 63.89 శాతం, మూలపేట పోర్టు మొదటి దశ పనులు 46.59 శాతం, కాకినాడ గేట్ వే పోర్టు పనులు 29.92 శాతం పూర్తయ్యాయని తెలిపారు. అలాగే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మొదటి దశ నిర్మాణం పనులు 97.72 శాతం, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 81.17 శాతం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 69.20 శాతం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ మొదటి దశ పనులు 78.94 శాతం పూర్తయ్యాయని అధికారులకు సిఎంకు తెలియజేశారు. సమీక్షలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ అధికారులు పాల్గొన్నారు.

# భారీగా 5 అడ్మినిస్ట్రేటివ్ టవర్లు

>> టికే దాదాపు 36 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇచ్చేందుకు పలువురు రైతులు ముందుకు రావడం జరిగిందన్నారు. ప్రభుత్వానికి కావలసిన 10 వేల ఎకరాలకుగాను రైతుల నుండి దాదాపు 40 వేల ఎకరాలను ల్యాండ్ పూలింగ్ ద్వారా సేకరించాల్సి ఉందని మంత్రి తెలిపారు. ఇప్పటికే అమల్లో ఉన్న ల్యాండ్ పూలింగ్ చట్టంలోని నియమ నిబంధనల మేరకు 217 చ.కి.మి. కే అనుమతి ఉందని, ఈ పరిధిని మరింత పెంచేందుకు నేడు జరిగిన అథారిటీ సమావేశంలో ఆమోదం పొందడం జరిగరిదని ఆయన తెలిపారు. అదే విధంగా ఎడ్యుకేషన్ మరియు హెల్త్ ఇన్స్టిట్యూట్ల రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు పై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో అమరావతి కోర్ క్యాపిటల్ ప్రాంతంలోని అన్ని నిర్మాణాలను పూర్తి చేయడం జరుగుతుందని, రెండో దశ ల్యాండ్ పూలింగ్ ను కూడా పూర్తిచేసి అభివృద్ధి పర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# కాకాణిపై తీర్పు 5వ తేదీకి వాయిదా

**నెల్లూరు క్రైమ్, జూన్ 3, ప్రభాతవార్త :** క్వార్జ్ కుంభకోణం కేసులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీస్ కస్టడీ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు ముగిశాయి. కస్టడీ పిటిషన్, అలాగే బెయిల్ పిటిషన్‌పై ఈనెల 5న న్యాయస్థానం తీర్పు వెలువరించనుంది. కాకాణిని కస్టడీలోకి తీసుకుంటే కేసులో పూర్తి వివరాలు తెలుస్తాయని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాస్ తెలిపారు. కేసులో ముద్దాయిలు ఇచ్చిన సమాచారం మేరకు కాకాణినికస్టడీకి తీసుకుంటే లోతైన సమాచారం సేకరించవచ్చున్నారు. కోర్టులో ఇరుపక్షాల వాదనలు న్యాయమూర్తివిన్నారని, పోలీస్ కస్టడీకిఇస్తారన్న నమ్మకంఉందని డీఎస్పీ శ్రీనివాస్ చెప్పారు.

# లక్ష మంది టెక్ అప్రెంటీస్‌ల శిక్షణా కార్యక్రమం

## నాస్కామ్ ప్రతినిధులతో భేటీలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదన

**విజయవాడ,జూన్3.ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా ఐటీ పరిశ్రమ స్థితిగతులు, ఏపీలో టెక్ అవకాశాలపై నాస్కామ్ ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించారు. సచివాలయంలో నాస్కామ్ అధ్యక్షుడు రాజేష్ నంబియార్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ శ్రీనివాసన్ , నాస్కామ్ ఆర్ అండ్ డీ హెడ్ శివప్రసాద్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఐటీ రంగంలో ఏపీని ముందుకు తీసుకువెళ్లేందుకు స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని ప్రోత్సహించాల్సిన అంశాలపై సీఎం నాస్కామ్ ప్రతినిధులతో చర్చించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ, ప్రభుత్వ పాలనా వ్యవహారాల్లో సాంకేతికత జోడింపు వంటి అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. ఐటీ పరిశ్రమకు అవసరమైన టెక్ నిపుణుల్ని తయారు చేసేందుకు టెక్ అప్రెంటీస్ శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టాల్సిందిగా నాస్కామ్‌ను సీఎం కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో లక్ష మంది టెక్ అప్రెంటిస్లకుశిక్షణా కార్యక్రమం నిర్వహించటంద్వారా ఐటీ కంపెనీ లకు అవసరమైన మానవ వనరులను అందించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. విశాఖ, తిరుపతిలలో ఏఐ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్స్ విశాఖ, తిరుపతిలో జిల్లాస్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిస్ట్రిక్ట్ టెస్ట్ బెడ్ ఏర్పాటుకు నాస్కామ్ ప్రతిపాదన చేసింది. భూ సంబంధిత అంశాలు, వైద్యారోగ్యం, విద్యారంగాల్లో ఓపెన్ ఏఐ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి పౌరసేవల్ని అందించొచ్చని వెల్లడించింది. బిల్డ్ ఇండియా ఇన్నోవేషన్ పైప్ లైన్ కార్యక్రమాన్ని బలోపేతంచేసేలా గ్రామీణ టెక్‌సొల్యూషన్స్‌కు అవకాశంఉందని నాస్కామ్ వివరించింది.

# విశాఖలో వేడుకలకు నోడల్ అధికారుల నియామకం

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న విశాఖలో నిర్వహించనున్నా భారీ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వర్తల్ రికార్డ్సులో చోటు దక్కించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు గిన్నిస్ సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసేందుకు ఎపిఐఐసీ ఎండి అభిషిక్త్ కిశోర్, ఎపిటిఎస్ ఎండి సూర్యతేజలను నోడల్ అధికారులుగా నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. సూరత్‌లో 2023లో 1.53 లక్షల మందితో గిన్నిస్ రికార్డు సాధించిన యోగా కార్యక్రమాన్ని అధిగమించేలా విశాఖలోఏర్పాట్లు చేస్తున్నట్లు సీఎస్ పేర్కొన్నారు.




## అన్నపూర్ణ థియేటర్ పాక్షికంగా ధ్వంసం

**విజయవాడ క్రైం,జూన్ 3,ప్రభాతవార్త:** బెజవాడలో రద్దీగా ఉండే ప్రాంతంలో ఉన్న అన్నపూర్ణ థియేటర్ పాక్షికంగా జెసిబితో ధ్వంసం కావడం నగరంలో సంచలనం సృష్టించింది. సేకరించిన వివరాల ప్రకారం అన్నపూర్ణ థియేటర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు జెసిబితో దాడి చేశారు. గేటు పగులగొట్టి లోపలకు జెసిబితో వచ్చి పలు నిర్మాణాలను ధ్వంసం చేసినట్లు సమాచారం. అయితే ఈ ఘటనపై సంబంధిత యజమాని పోలీసులకు సమాచారం అందించారని తెలిసింది. దీనిపై వివరణ కోరగా తమకేమీ ఇంత వరకు ఫిర్యాదు దీనిపై రాలేదని,దాయాదుల మధ్య ఘర్షణ వాతావరణం నేపథ్యంలో ఇది జరిగినట్లు సమాచారం ఉందని సంబంధిత సిఐ తెలిపారు.

# తెల్లకార్డులతో పనిలేని ఎన్టీఆర్ వైద్యసేవకార్డులు!

### పరిశీలిస్తున్నామన్న డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా ఫిర్యాదుల కమిటీ చైర్మన్ రఘురామకృష్ణరాజు

**సచివాలయం,జూన్ 3,ప్రభాతవార్త :** తెల్ల రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులను జారీచేస్తే రేషన్ బియ్యం స్మగ్లింగ్ పూర్తిస్థాయిలో అరికట్టే అవకాశం ఉంటుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభ పిటీషన్ల కమిటీ అభిప్రాయ పడుతున్నట్లు ఆ కమిటీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ కె.రఘు రామకృష్ణ రాజు తెలిపారు.మంగళవారం రాష్ట్ర శాసనసభ ప్రాంగణంలోని తమ చాంబర్‌లో కమిటీ సభ్యులు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,విశాఖపట్నం ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజుతో కలసి ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.ప్రభుత్వ ఉద్యోగులు మినహా తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ఏడాదికి రూ.25లక్షల వరకు ఆరోగ్యభీమాని ప్రభుత్వ కల్పిస్తున్న నేపధ్యంలో ఎన్టీఆర్ వైద్య సేవ కార్డుల పొందేందుకు ప్రజలు పెద్దఎత్తున మక్కువ చూపుతున్నారన్నారు.ఇందుకై వారికి తెల్లరేషన్ కార్డు అవసరం లేకపోయాని పొందుతున్నారన్నారు.ప్రతి ప్రభుత్వ పథకాన్ని తెల్లరేషన్ కార్డు ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల తెల్లరేషన్ కార్డు అవసరం లేని వారు కూడా ఈ కార్డును తీసుకోవడం వల్ల రేషన్ బియ్యం దుర్వినియోగం అవ్వడమే కాకుండా భారీ ఎత్తున రేషన్ బియ్యం స్మగ్లింగ్ కు దారితీస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదే విషయాన్ని ఆయా శాఖల ఉన్నతాధికారులు కూడా ఒప్పుకుంటూ హెల్త్‌కార్డు జారీ విషయంలో తెల్లరేషన్ కార్డుల డిలింక్ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని అభిప్రాయాన్ని వారు కూడా వ్యక్తం చేశారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 1.70కోట్ల ఫ్యామీలీలు ఉన్నాయని,వాటిలో దాదాపు 1.48కోట్ల కుటుంబాలకు తెల్లరేషన్ కార్డులు ఉన్నట్లు ఆయన తెలిపారు.ఎటువంటి సహకారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం పంపిణీకై ప్రతి ఏడాది రూ.5,100కోట్లను వెచ్చిస్తుందని,దీనిలో దాదాపు రూ.2వేల కోట్లు ఆదా చేసే అవకాశం ఉంటుందన్నారు.ఆ డబ్బులను విద్య,వైద్యంపై ఖర్చుపెట్టేందుకు అవకాశం ఏర్పడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు.ఒక్క ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులే కాకుండా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మరియు ఇతర ప్రభుత్వ పథకాల మంజూరి విషయంలో రేషన్ కార్డులను డిలింక్ చేస్తే మంచి ఫలితాలు ఉంటా యనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

# స్మార్ట్‌స్టిక్స్ శబ్దాలతో చిరుతల పరార్! అలిపిరి టిటిడి ప్రయోగాత్మకం

**తిరుమల,జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** గోవిందనామస్మరణలతో నిత్యం భక్తులతో రద్దీగా ఉండే అలిపిరి కాలినడక మార్గంలో ఇటీవల చిరుతలు సంచారంతో భక్తులు భయపడుతున్నారు. భక్తుల రక్షణకు టిటిడి అధికారులు సాంకేతిక చర్యలు తీసు కుంటున్నారు. భక్తుల రక్షణకు స్మార్ట్‌స్టిక్స్ అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇవి శబ్దం చేయడం, కాంతులతో విరజిమ్మడం చేస్తుంది. ఈ కాంతి,శబ్ధానికి చిరుతలు, ఏనుగులు దూరంగా పరుగుల ఎతీస్తాయి. అత్యవ సరానికి విద్యుత్ షాక్ వ్యవస్థ ఏర్పాట ుకు ఆలోచన చేస్తు న్నారు. ప్రస్తుతం కాలి నడక దారిలో 20 స్టిక్స్ ఉండగా మరో 30 వరకు రాను న్నాయి. కాలి నడక మార్గంలో ఏడో మైలు వద్ద చిరుతల సంచారం.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు 4 వేలుపైగా పదోన్నతులు

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల్లో భాగంగా పాఠశాల విద్యాశాఖ వివిధ స్థాయిల్లో 4755 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించింది. బదిలీల కోసం 42248 మంది ఎస్జీటీలు దరఖాస్తు చేసుకున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 9607 ఆదర్శ ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో మిగులుగా తేలిన స్కూల్ అసిస్టెంట్లలో 4693 మందిని ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో ప్రధాన ఉపాధ్యాయులుగా సర్దుబాటు చేయనున్నారు .ఈ ప్రధానోపాధ్యాయ పోస్టులకు 10500 మంది ఎస్ఏలు దరఖాస్తు చేసుకున్నారు. మిగులుగా తేలిన వారిని సర్దుబాటు చేస్తారు. ఇంకా హెచ్ఎం పోస్టులు మిగిలితే మగా డీఎస్సీలో వచ్చే ఎస్ఏలను నియమిస్తారు. ఆయా జిల్లాల్లో ఏయే సబ్జెక్టుల్లో ఎంతమంది మిగులు టీచర్లు ఉన్నారో ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ లెక్క తేల్చింది. దీని ప్రకారం ఆయా సబ్జెక్టుల వారకే ఆదర్శ ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలుగా అవకాశం ఇస్తారు. సబ్జెక్టు టీచర్లు ఐచ్ఛికం ఇవ్వకపోతే ఆ జిల్లాల్లో జూనియర్‌ను ఆదర్శ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలుగా నియమించాలని మొదట భావించిన క్షేత్రస్థాయిలో ఇబ్బందుల దృష్ట్యా పాఠశాల విద్యాశాఖ ఈ నిర్ణయాన్ని విరమించుకుంది. ఇప్పటికే 10వేలకుపైగా ఎస్ఏలు ఐచ్ఛికాలు ఇచ్చినందున 4693 పోస్టులకు సరిపోతారని భావిస్తున్నారు. ఒకవేళ పోస్టులు మిగిలితే మెగా డీఎస్సీ వారితో భర్తీ చేస్తారు. ఎస్ఏల బదిలీలకు 43033 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో తప్పనిసరిగా బదిలీ కావాల్సిన వారు 23113 మంది ఉన్నారు. మిగతా వారు అభ్యర్థన బదిలీల కింద దరఖాస్తు చేసుకున్నారు. మిగులుగా తేలిన 4693 స్కూల్ అసిస్టెంట్లను ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా సర్దుబాటు చేసింది. బదిలీల్లో ఇప్పటి వరకు ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల బదిలీలు పూర్తయ్యాయి. స్కూల్ అసిస్టెంట్ల బదిలీలకు తుది జాబితా సిద్ధమైంది. పాఠశాలల ఎంపికకు రెండు రోజులపాటు ఐచ్ఛికాలు ఇచ్చి, బదిలీలు పూర్తి చేయనున్నారు.

గత పభుత్వంలో తీసుకొచ్చిన విధ్వంసక జీఓ-117 రద్దు చేసిన కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన బదిలీల చట్టం ప్రకారం మొదటిసారి బదిలీల ప్రక్రియ జరుగుతోంది. పదోన్నతులు, బదిలీలను ఈ నెల 10 నాటికి పూర్తి చేయనున్నారు. ఈ ఉపాధ్యాయులు పాఠశాలలు పునఃప్రారంభమయ్యే 12వ తేదీ నాటికి కొత్త బడుల్లో చేరిపోయేలా ప్రణాళిక రూపొందించారు.




## నేటి నుంచి అనంతపురం బెంగళూరు రైలు ప్రారంభం

**గుంతకల్లు రైల్వే,జూన్ 3,ప్రభాతవార్త** ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల సౌకర్యార్థం రైల్వే శాఖ అనంతపురం-బెంగళూరుల మధ్య నేటి నుంచి మరో మెమో పాసింజర్ రైలు సర్వీసులను ప్రవేశపెడుతున్నట్లు రైల్వే అధికారవర్గాలు తెలిపాయి. ప్రస్తుతం బెంగళూరు-సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి)-బెంగళూరు మధ్య తిరిగే మెమో పాసింజర్ రైలు సర్వీసులను అనంతపురం వరకు పొడిగిస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో ఈ రైలు సర్వీసులను బుధవారం మధ్యాహ్నం అనంతపురం రైల్వే స్టేషన్‌లో జరిగే కార్యక్రమంలో ఎంపి అంబికా లక్ష్మినారాయణ ఈ రైలు సర్వీసులను పచ్చజెండా ఊపి ప్రారంభిస్తున్నారు. ఈ నెల 4న బుధవారం అనంతపురం నుండి బెంగళూరు వెళ్లే నెంబర్ 66560మెమో పాసింజర్ అనంతపురం నుంచి మధ్యాహ్నం 2.10గంటలకు బయలుదేరి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)కు 3.28/30గంటలకు, బెంగళూరుకు రాత్రి 7.50గంటలకు చేరుకుంటుంది. బెంగళూరు నుండి అనంతపురం వెళ్లే నెంబర్ 66559 మెమో పాసింజర్ ఈ నెల 5నుంచి ప్రారంభమవుతుంది. ఈ రైలు సర్వీసులు ప్రతిరోజు 8.35గంటలకు బెంగళూరులో బయలుదేరి సత్యసాయి ప్రశాంతి నిలయం(పుట్టపర్తి) 11.41/42గంటలకు, అనంతపురంకు మధ్యాహ్నం 1.55గంటలకు చేరుకుంటుంది.

## తాతయ్యగుంటగంగమ్మకు రూ.6.50లక్షల వెండితొడుగులు

**తిరుపతి,జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగర గ్రామదేవత తాతయ్యగుంట గంగమ్మకు దాత అమ్మవారి పాదాలకు వెండితొడుగులు విరాళమిచ్చారు. ఆలయంలో బలిపీఠం వద్ద ఉన్న అమ్మవారి పాదాలకు భక్తులు అప్పిరెడ్డి మునిశేఖర్‌రెడ్డి, పద్మావతి సుమారు 6.50లక్షలు రూపాయలు విలువైన వెండి పాదాలను తయారుచేయించారు. ఈ పాదాలను మంగళవారం ఉదయం గంగమ్మ మూడవవారం జాతరలో భాగంగా ఆలయంలో ఇఒ జయకుమార్‌కు అందజేశారు. భక్తులచేత స్వయంగా వెండి పాదాలు అలంకరింపజేశారు.



# రాయలసీమ పారిశ్రామికాభివృద్ధికి విమాన సర్వీస్ ఎంతో కీలకం :మంత్రి టి.జి.భరత్




విమాన సర్వీసుల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి టిజి భరత్

**సచివాలయం,జూన్ 3,ప్రభాతవార్త :** రాయలసీమను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఎంతో కృషిచేస్తుందని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపిఐఐసీ కార్యాలయంలో మంత్రి టిజి భరత్ విజయవాడ-కర్నూలు విమాన సర్వీసుల షెడ్యూల్ పోస్టర్‌ను విడుదల చేశారు.జూలై 2వ తేది నుండి విజయవాడ నుండి కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయానికి విమాన సర్వీసులు నడిపేందుకు ఇటివలె కేంద్ర విమానయాన శాఖ అంగీకరించింది.వారంలో మూడు రోజులపాటు ఈ విమాన సర్వీసు నడుస్తుందని ఇండిగో ప్రతినిధులు తెలిపారు.విజయవాడలో మధ్యాహ్నం 03.45కు బయలుదేరి ఓర్వకల్లుకు 04.50గంటలకు చేరుకు ంటుందని, 05.10కు ఓర్వకల్లులో బయలుదేరి విజయవాడకు 06.15గంటలకు చేరకుం టుందని తెలిపారు.విమాన టిక్కెట్ ధర రూ.2533/- నుండి మొదలవుతాయన్నారు.ఈ సందర్భంగా మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ రాయలసీమలో భారీగా పరిశ్రమలు రానున్నాయని తెలిపారు.లేపాక్షి నుంచి కొప్పర్తి,ఓర్వకల్లు వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఎంతో అభివృద్ధి చెందనుందని చెప్పారు.ఈ ప్రాంతంలో డిఫెన్స్,డ్రోన్,ఎలక్ట్రిక్,గ్రీన్ ఎనర్జీకి సంబంధించి పరిశ్రమలు వస్తాయన్నారు.ఇప్పటికే వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చినట్లు తెలిపారు.ఓర్వకల్లులో సెమీకండక్టర్ల పరిశ్రమ రాబోతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం 2.0పాలసీ విడుదల చేసిన వెంటనే ఈ పరిశ్రమకు సంబంధించిన పనులు ప్రారంభమవుతాయన్నారు. ఓర్వకల్లుకు విమాన సర్వీసు ఉండడం వల్ల పారిశ్రామికవేత్తలు,సీనియర్ ఐఏఎస్ అధికారుల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.త్వరలోనే హైకోర్టు బెంచ్ కర్నూలులో ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి టి.జి.భరత్ తెలిపారు.హైకోర్టు బెంచ్ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందన్నారు.మొదటగా ప్రతి సోమ,బుధ,శుక్రవారాల్లో ఇండిగో విమాన సర్వీసు నడుస్తుందన్నారు.రానున్న రోజుల్లో ప్రతి రోజూ విమాన సర్వీసు అందుబాటులో ఉండేలా తమ ప్రభుత్వం కృషిచేస్తుందని మంత్రి టిజి భరత్ చెప్పారు.కార్యక్రమంలో ఇండిగో విజయవాడ సేల్స్ మేనేజర్ మోహిత్‌కృష్ణ,కర్నూలు సేల్స్ మేనేజర్ రవిబాబు,విమానాశ్రయ అసిస్టెంట్ మేనేజర్ సుభాని,సుజన్ లు పాల్గొన్నారు.

# నకిలీ ధ్రువపత్రాలు జారీ చేస్తే కఠిన చర్యలు: శాప్ చైర్మన్‌రవినాయుడు

విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి: మెగా డీఎస్సీలో క్రీడా కోటా కింద భర్తీ చేయనున్న 421 ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి నకిలీ ధృవపత్రాలు జత చేసే అభ్యర్థులు,వాటిని జారీ చేసే క్రీడా సంఘాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు తప్పవని రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ(శాప్)చైర్మన్ రవినాయుడు హెచ్చరించారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన స్క్రీనింగ్ కమిటీని ఆదేశించారు. ఉపాధ్యాయ పోస్టులకు ధరఖాస్తు చేసిన అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలనకు సంబంధించిన ఏర్పాట్లను రవినాయుడు సోమవారం సమీక్షించారు. ఉద్యోగానికి అర్హత కల్గిన ఏ ఒక్క క్రీడాకారుడూ నష్టపోకుండా నిష్పక్షపాతంగా అవినీతికి తావులేకుండా ఎంపిక ప్రక్రియ చేపట్టాలి. మెగా డీఎస్సీని అడ్డు పెట్టుకుని,ఇప్పటికే కొన్ని క్రీడా సంఘాలు,సమాఖ్యలు నకిలీ ధృవపత్రాలు ఎరవేసి సొమ్ము చేసుకుకుంటున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఇలాంటి వాటిని ఉపేక్షించేదది లేదు.డీఎస్పీ స్థాయి అధికారితో క్రీడాకారుల ధృవపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించేలా ఏర్పాటు చేస్తున్నాం. ఫోర్జరీ సంతకాలు,నకిలీ ధృవపత్రాలను జారీ చేసే క్రీడా సంఘాల అధ్యక్ష,కార్యదర్శులను జీవిత కాలం నిషేధిస్తాం.భవిష్యత్తులో నకిలీ ధృవపత్రాల సమర్పణకు తావు లేకుండా డిజిలాకర్ విధానం అమలు చేస్తాం అని చైర్మన్ రవినాయుడు చెప్పారు.

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1). ఋణగ్రహీత మరియు తనఖాదారు: శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు, తండ్రి: వెంకట నారాయణ, డి.నెం. 8-2-293/82/NL, ఫ్లాట్ నెం.238, రోడ్డు నెం:10C, న్యూ ఎమ్ఎల్ఏ అండ్ ఎపి కాలనీ, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ.
(2). ఋణగ్రహీత మరియు తనఖాదారు: శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల, భర్త: శ్రీ కృష్ణారావు, డి.నెం. 8-2-293/82/NL, ఫ్లాట్ నెం.238, రోడ్డు నెం:10C, న్యూ ఎమ్ఎల్ఏ అండ్ ఎపి కాలనీ, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ.
(3). హామీదారు: శ్రీ జొన్నాదుల శ్రీనివాసరావు, తండ్రి: కనకయ్య, డి.నెం. 20-3/2-1C, రామాలయం వీది, అయోధ్యనగర్, విజయవాడ-520003.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.
కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.
ఋణగ్రహీత/సంస్థ శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు, తండ్రి: వెంకట నారాయణ మరియు శ్రీమతి ముత్తంశెట్టి విజయ నిర్మల, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 3,84,68,350 (అక్షరాల మూడు కోట్ల ఎనభై నాలుగు లక్షల అరవై ఎనిమిది వేల మూడు వందల యాభై రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 29.02.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 18.05.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసు తేది 19.05.2024న రెండు ప్రముఖ దినపత్రికలలో ప్రచురించడమైనది.
ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 30.04.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 4,76,65,569/- (అక్షరాల నాలుగు కోట్ల డెబ్బై ఆరు లక్షల అరవై ఐదు వేల ఐదు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజల నుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.
తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు
కృష్ణా జిల్లా, గుణదల సబ్-రిజిస్ట్రీ, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, గుణదల, ఆర్.ఎస్. నెం. 453/4B, డోర్ నెం. 54-15-14, పాత అసెస్‌మెంట్ నెం. 41205/2, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 279763, ఎల్‌పి నెం. 43/77 లోని 550.0 చ॥గ॥ లేదా 459.85 చ॥మీ॥ ఖాళీ స్థలం మరియు అందులోని పార్కింగ్ కొరకు సెల్లార్ ఫ్లోర్, గ్రౌండ్, 1వ అంతస్తు, 2వ అంతస్తు, మూడవ అంతస్తులు కలిగిన ఆర్‌సిసి రూఫ్ కమర్షియల్ కాంప్లెక్స్, డోర్లు, ఫిక్చర్లు మరియు అన్ని సౌకర్యాలతో సహా యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం.
తేది: 27.05.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. జొన్నలగడ్డ నాగలక్ష్మి, భర్త: జె. ప్రసాద్, R/o డి.నెం. 2-40, హాస్పిటల్ వీధి, మణికొండ గ్రామం, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా-521260.
2. జొన్నలగడ్డ నాగలక్ష్మి, భర్త: జె. ప్రసాద్, డి.నెం. 74-24-35/A, ఆర్‌యస్ నెం: 225/4, ఫ్లాట్ నెం. 402, యాపిల్ గ్రాండ్, 3వ అంతస్తు, ధనేకులవారివీధి, అయ్యప్పనగర్, విజయవాడ - 520007.
3. జొన్నలగడ్డ ప్రసాద్, తండ్రి: సత్యనారాయణ, R/o డి.నెం. 2-40, హాస్పిటల్ వీధి, మణికొండ గ్రామం, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా-521260.
4. జొన్నలగడ్డ ప్రసాద్, తండ్రి: సత్యనారాయణ, డి.నెం. 74-24-35/A, ఆర్‌యస్ నెం: 225/4, ఫ్లాట్ నెం. 402, యాపిల్ గ్రాండ్, 3వ అంతస్తు, ధనేకులవారివీధి, అయ్యప్పనగర్, విజయవాడ - 520007.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.
కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.
ఋణగ్రహీత/సంస్థ శ్రీమతి జొన్నలగడ్డ నాగలక్ష్మి, భర్త: ప్రసాద్ మరియు శ్రీ జొన్నలగడ్డ ప్రసాద్, తండ్రి: సత్యనారాయణ, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 80,62,923.00 (అక్షరాల ఎనభై లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 02.05.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 11.07.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసు ప్రజాశక్తి (తెలుగు) & ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.14.07.2024న ప్రచురించడమైనది.
ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 27.05.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 90,53,886.02 (అక్షరాల తొంభై లక్షలు యాభై మూడు వేల ఎనిమిది వందల ఎనభై ఆరు రూపాయలు మరియు రెండు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.
తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు
షెడ్యూలు-ఎ: విజయవాడ, సేల్ డీడ్ నెం.7694/2023, తేదీ.03.06.2023. విజయవాడ, పటమట ఎస్ఆర్ఓ, విఎమ్‌సి ఏరియా, పటమట, రెవిన్యూ వార్డు నెం.10, పాత అసెస్‌మెంట్ నెం. 1073152225, సమీప డి.నెం. 74-24-35/1A, ఆర్.ఎస్. నెం. 225/4 నందు 710.22 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 60 చ॥గ॥ వాటాతో "యాపిల్ గ్రాండ్" ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, మూడవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1455 చ॥అ॥, ఉమ్మడి ఏరియా 350 చ॥అ॥, పార్కింగ్ ఏరియా 200 చ॥అ॥ గల ఫ్లాట్ నెం. 402. హద్దులు డీడ్ ప్రకారం.
షెడ్యూలు-బి: పైన తెలిపిన మొత్తం స్థలంలో నిర్మించిన "యాపిల్ గ్రాండ్" నందు మూడవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1455 చ॥అ॥, ఉమ్మడి ఏరియాలు 350 చ॥అ॥ మరియు 200 చ॥అ॥ పార్కింగ్ ఏరియాతో ఫ్లాట్ నెం.402 అన్ని సౌకర్యాలతో. హద్దులు డీడ్ ప్రకారం.
తేది: 27.05.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) శ్రీ మహ్మద్ మక్బుల్, తండ్రి: అక్బర్ మహ్మద్, డి.నెం.10-60/1, పెండ్యాల కాలనీ, పెండ్యాల గ్రామం, కంచికచర్ల మండలం, ఆంధ్రప్రదేశ్-521185.
(2) శ్రీ మహ్మద్ మక్బుల్, తండ్రి: అక్బర్ మహ్మద్, డోర్ నెం.6-154, ఈశ్వర్ టవర్స్, చోడవరం గ్రామం, ఆంధ్రప్రదేశ్-521139.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.
కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.
ఋణగ్రహీత/సంస్థ శ్రీ మహ్మద్ మక్బుల్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ. 25,37,339.00 (అక్షరాల ఇరవై ఐదు లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 20.08.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 15.11.2024 న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసు ప్రజాశక్తి (తెలుగు) & న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.19.11.2024న ప్రచురించడమైనది.
ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 27.05.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 27,74,258.46 (అక్షరాల ఇరవై ఏడు లక్షల డెబ్బై నాలుగు వేల రెండు వందల యాభై ఎనిమిది రూపాయలు మరియు నలభై ఆరు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.
తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు
షెడ్యూలు-ఎ: కృష్ణా జిల్లా, విజయవాడ తూర్పు రిజిస్ట్రారు ఆఫీసు జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు, కంకిపాడు మండలం, చోడవరం గ్రామం, ఆర్.ఎస్.నెం. 259/5 లో విస్తీర్ణం 1132.66 చ॥గ॥ లేదా 947.02 చ॥మీ॥ స్థలము. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 650/2021 తేది. 01.02.2021. హద్దులు డీడ్ ప్రకారం.
షెడ్యూలు-బి : పైన తెలిపిన షెడ్యూలు-ఎ మొత్తం స్థలములోని ఈశ్వర్ టవర్స్ అపార్టుమెంటులో మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.102, ఫ్లింత్ ఏరియా 750 చ॥అ॥, ఉమ్మడి ఏరియా 110 చ॥అ॥, పార్కింగ్ ఏరియా 84 చ॥అ॥, అసెస్‌మెంట్. 927, డోర్ నెం.6-154. హద్దులు డీడ్ ప్రకారం.
తేది: 27.05.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) M/s మెక్వెల్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్: శ్రీ పరుచూరి ప్రసాద్ రావు, ఫ్లాట్ నెం: 510, సర్వీస్ రోడ్, శ్రీ రామ నిలయం, SN బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008. (2). శ్రీమతి ఏపూరి విజయలక్ష్మి, భర్త: ఎ.వి.వి. నారాయణ, హెచ్ నెం. 7-1-99, సహకార్ నగర్, ఖానాపురం హవేలీ, ఖమ్మం, తెలంగాణ-507002, (3). శ్రీ ఎ.వి.వి. నారాయణ, తండ్రి: ఏపూరి గోపయ్య, హెచ్ నెం.7-1-99, సహకార్ నగర్, ఖానాపురం హవేలీ, ఖమ్మం, తెలంగాణ-507002, (4). శ్రీమతి పి విజయ రత్నం (డైరెక్టర్), భర్త: పి. ప్రసాదరావు, ఫ్లాట్. 510, శ్రీ రామ నిలయం, సర్వీస్ రోడ్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008. (5). శ్రీ పి శివ రామ్, తండ్రి: పి.ప్రసాద్ రావు, ఫ్లాట్. 510, శ్రీ రామ నిలయం, సర్వీస్ రోడ్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008, (6). శ్రీ పి. ప్రసాద రావు, తండ్రి: పరుచూరి రామయ్య, ఫ్లాట్ నెం. 510, శ్రీ రామ నిలయం, సర్వీస్ రోడ్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008. (7). శ్రీ మాసినేని శిల్పా శ్రీహర్ష, తండ్రి: పరుచూరి ప్రసాద రావు, సర్వీస్ రోడ్, శ్రీరామ నిలయం, SN బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008, (8). శ్రీ కట్టా శ్రీనివాసరావు, తండ్రి: కె. కృష్ణ మూర్తి, ఫ్లాట్ 510, శ్రీరామ నిలయం, సర్వీస్ రోడ్, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-520008, (9). M/s గాయత్రి ఇంజనీర్స్, ప్రొప్రయిటర్: కట్టా శ్రీనివాస రావు, సర్వే నెం. 42 & 43, ఫ్లాట్ నెం. 13, ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ ఏరియా, కొండపల్లి ఇబ్రహీంపట్నం, కృష్ణా జిల్లా-521228, (10). శ్రీ వెంకట్ గ్రానైట్స్, ప్రొప్రయిటర్: ఎ. విజయ లక్ష్మి, భర్త: ఎ.వి.వి. నారాయణ, సర్వే నెం. 284/E, కైకొండాయిగూడెం, మల్లెమడుగు మండలం, ఖమ్మం రూరల్, ఖమ్మం జిల్లా-507002.
డియర్ సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.
కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.
ఋణగ్రహీత/సంస్థ M/s మెక్వెల్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి రూ.29,46,54,323.82 (అక్షరాల ఇరవై తొమ్మిది కోట్ల నలభై ఆరు లక్షల యాభై నాలుగు వేల మూడు వందల ఇరవై మూడు రూపాయలు మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే) మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 02.04.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.
పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది. 04.07.2024న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసు తేది 08.07.2024న రెండు ప్రముఖ దినపత్రికలలో ప్రచురించడమైనది.
ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. 30.04.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 27,17,11,527.67 (అక్షరాల ఇరవై ఏడు కోట్ల పదిహేడు లక్షలు పదకొండు వేల ఐదు వందల ఇరవై ఏడు రూపాయలు మరియు అరవై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటి. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.
చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.
తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు
ఆస్తి-1: ఖమ్మం జిల్లా మరియు తాలుకా, బల్లేపల్లి, సర్వే నెం.239/E & 241/A, మొత్తం 790.35 చ॥గ॥ విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.2 మరియు నెం.3. హద్దులు డీడ్ ప్రకారం.
ఆస్తి-2: ఖమ్మం జిల్లా, ఖానాపురం హవేలీ రెవెన్యూ గ్రామం, కవిరాజనగర్ (ప్రస్తుతం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్), సర్వే నెం. 233/AA, ఫ్లాట్ నెం.45 కలిగిన 283.33 చ॥గ॥లు ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
ఆస్తి-3: ఖమ్మం జిల్లా, ఖానాపురం హవేలీ రెవెన్యూ గ్రామం (ప్రస్తుతం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్), సర్వే నెం. 233/AA, ఫ్లాట్ నెం. 44 లోని 300 చ॥గ॥ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
ఆస్తి-4: ఖమ్మం జిల్లా, ఖమ్మం, సహకార నగర్, హెచ్ నెం.15-15-99 (పాత నెం.7-1-50/4), ఫ్లాట్ నెం.13 భాగం మరియు 14, మొత్తం 459 చ॥గ॥ (249 చ॥గ॥ + 210 చ॥గ॥) విస్తీర్ణంలో నిర్మించిన రెసిడెన్షియల్ బిల్డింగ్. హద్దులు డీడ్ ప్రకారం.
ఆస్తి-5: ఖమ్మం జిల్లా, ఖమ్మం నగరం, ఖానాపురం హవేలీ, మమత మెడికల్ కళాశాల దగ్గర, సర్వే నెం.102, మొత్తం 258 చ॥గ॥ విస్తీర్ణంతో రెసిడెన్షియల్ ఖాళీ ఫ్లాట్ నెం.5. హద్దులు డీడ్ ప్రకారం.
ఆస్తి-6: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ, ఇబ్రహీంపట్నం మండలం, ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ ఏరియా, కొండపల్లి, ఎస్.నెం. 42P, 43P, మొత్తం 1444.76 చ॥గ॥ లేదా 1208 చ॥మీ॥ స్థలంలో ఉన్న షెడ్ నెం. 11. హద్దులు డీడ్ ప్రకారం.
ఆస్తి-7: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం ఎస్ఆర్ఓ, ఇబ్రహీంపట్నం మండలం, ఇండస్ట్రియల్ డవలప్‌మెంట్ ఏరియా, కొండపల్లి, ఎస్.నెం. 108, ఫ్లాట్ నెం. 11 నందు 1081.44 చ॥గ॥ లేదా 904.22 చ॥మీ॥ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
ఆస్తి-8: ఖమ్మం జిల్లా, ఖమ్మం అర్బన్ మండలం, ధంసలాపురం, సర్వే నెం. 66/A భాగం, ఫ్లాట్ నెం. 05 నందు 236.65 చ॥గ॥ లేదా 197.87 చ॥మీ॥ రెసిడెన్షియల్ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
ఆస్తి-9: ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం సిటీ, ఖమ్మం అర్బన్ మండలం, మున్సిపల్ కార్పొరేషన్, ఖానాపురం హవేలీ, భురహాన్‌పురం, ద్వారకానగర్ ఏరియా, హెచ్.నెం.7-2-35 కి ఉత్తరం వైపు, సర్వే నెం. 99, మొత్తం 184.65 చ॥గ॥ లేదా 112.60 చ॥మీ॥ ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
ఆస్తి-10: ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, మల్లెమడుగు రెవిన్యూ గ్రామం, కైకొండాయిగూడెం గ్రామపంచాయతీ, సర్వే నెం. 284/E భాగం, మొత్తం 3025 చ॥గ॥ విస్తీర్ణంలో ఖాళీ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.
ఆస్తి-11: ఖమ్మం జిల్లా మరియు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, ఖమ్మం అర్బన్ మండలం, ధంసలాపురం రెవిన్యూ గ్రామం, హెచ్.నెం.20-7-125, ఫ్లాట్ నెం. 8 లో గల మొత్తం 400-00 చ॥గ॥ లేదా 334-44 చ॥మీ॥ స్థలంలో నిర్మాణపు ఏరియా 47-71 చ॥గ॥ లేదా 167-22.60 చ॥మీ॥లో ఉన్న గ్రానైట్ యూనిట్ "వెంకట్ గ్రానైట్స్" AC షీట్ షెడ్ . హద్దులు డీడ్ ప్రకారం.
తేది: 27.05.2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వార్త

చదువు డబ్బు లాంటిది. ఎంత సంపాదించినా అంతకంటే ఎక్కువ సంపాదించడానికి మనస్సు ఉబలాటపడాలి.

-జోసఫ్ బిల్లింగ్స్

# చేటు తెచ్చిన పొల్లు మాట!

కాలుజారితే తీసుకోవచ్చు. నోరుజారితే తీసుకోవడం చాలా కష్టం. అది ఇతరుల మనోభావాలను ఏ మేరకు గాయపరుస్తుంది. పర్యవసానాలేమిటి అన్న విషయాలను ఆలోచించకుండా ఏదేదో మాట్లాడేస్తే ఎలాంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందో నిన్నమొన్నటి కమల్‌హసన్ వ్యాఖ్యలే చెబుతున్నాయి. కన్నడిగుల మనోభావాలను తక్కువగా అంచనా వేసారని కర్ణాటక హైకోర్టు మండిపడింది కూడా. అందరూ అనుకున్నట్లుగానే హైకోర్టు ధర్మాసనం కూడా 'సినిమా విడుదల సాఫీగా సాగాలంటే కన్నడిగులకు క్షమాపణ చెబితే సరిపోతుంది కదా! అని ఒక్క ముక్కతో తేల్చేశారు. 75యేళ్ల క్రితం ఇలాంటి చర్చ చేయడానికి కమల్ చరిత్రకారులు కానీ భాషావేత్త కూడా కాదని నేరుగానే చెప్పింది. అంతస్పష్టంగా క్షమాపణ మించింది లేదని చెప్పినా కమల్ అందుకు ససేమిరా అంటున్నారు. శ్రీ రాజగోపాలచారి అంతటివారే ఇలాంటి సందర్భమే వస్తే ఇతరుల మనోభావాల గురించి అర్థం చేసుకుని క్షమాపణ చెప్పారని కమలహాసన్‌కు హితవు చెప్పారు. పార్లమెంట్‌లో తమిళవాణి వినిపించేందుకు సిద్ధమవుతున్న హీరో కమల్‌హాసన్‌కు పొరుగు భాషాభిమానులతో పెద్ద చిక్కొచ్చిపడింది. ద్రవిడ భాషలన్నీ ప్రాచీన భాషలన్న విషయం అందరికీ తెలిసింది. భాష, పుట్టుక, లిపి, దాని పరిమాణ క్రమం గురించి పెద్దపెద్ద పరిశోధనల ఉద్గ్రంథాలే అందుబాటులో ఉన్నా, శాసనాల పరిభాషలో వాటి పుట్టుపుర్వోత్తరాలు లిఖించినా, కూడా ఎప్పుడూ కొత్త కొత్త విషయాలు జోడవుతూనే ఉంటాయి. కానీ చరిత్ర గతులను మార్చలేరు. ప్రాచీన భాషల విషయమై తమది గొప్పంటే తమదని చెప్పుకునే క్రమంలో దొర్లుతున్న అతి సామాన్య విషయాలు ఒక్కొక్కప్పుడు అపార్థాలకు దారి తీస్తాయి. మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత తమిళనటుడు కమల్‌హాసన్ 'తమిళం నుంచి కన్నడం పుట్టిందనే' ధోరణిలో ప్రసంగించారు. కానీ అదే వివాదాస్పదమయ్యాయి. ఆయన నటించిన 'థగ్‌లైఫ్' చిత్రాన్ని నిషేధించాలని కర్ణాటక ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ (కెఎఫ్‌సిసి) సంచలన నిర్ణయం తీసుకొంది. అదే అమలైతే కర్ణాటకలో ఆ సినిమా విడుదల ఆగిపోతుంది. సాధారణంగా అగ్రనటులు తమ సినిమాలు విడుదలైన సందర్భంలో అటు ముందు కాని, తర్వాత కానీ ఎలాంటి వివాదాలకుపోరు. అటువంటి మాట్లాడరు. కానీ కమల్‌హాసన్ తమిళనాడు నుంచి రాజ్యసభకు వెళ్లేక్రమంలో డిఎంకెతో కలిసి నడిచేందుకు అంగీకారం కుదిరింది. ఆ నేపథ్యంలో తాను పార్లమెంట్‌లో తమిళవాణిని వినిపించనున్నట్లు చెప్పారు. అయితే కమలహాసన్ యథాలాపంగా మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గతవారం చెన్నైలో జరిగిన 'థగ్‌లైఫ్' ఆడియో ఫంక్షన్‌లో కమల్ చేసిన సదరు వ్యాఖ్యానాలపై కన్నడ సంస్థలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కమల్ క్షమాపణలు చెప్పి తీరాల్సిందేనని డిమాండ్ చేశారు. కాగా తన వ్యాఖ్యల్లో తప్పేమీ లేదని, తప్పుంటే తానే క్షమాపణ చెప్పేవాడినని మాత్రమే వివరిస్తూ క్షమాపణకు నిరాకరించారు. కమల్ తన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పేంతవరకూ ఆయన నటించిన తాజా చిత్రానికి విడుదల మోక్షం కనిపించేటట్లు లేదు. కమల్ క్షమాపణ కోరుతున్న కర్ణాటక రక్షణవేదిక, ఇతర కన్నడసంస్థలు గట్టి పట్టుతోఉన్నాయి. తమ మనోభావాలు దెబ్బతిన్న సందర్భాలలో ఏ ప్రాంత ప్రజలైనా ఇలాగే స్పందిస్తారని గత చరిత్రలు చెబుతూనే ఉన్నాయి. కమల్ ఏ సమాచారంతో అలా మాట్లాడినా ప్రస్తుత అంశంలో సమయం,సందర్భం లేకుండా ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యల పట్ల కన్నడీగులు తీవ్రంగా స్పందించారు. నిజానికి కమల్‌హాసన్‌కు దేశమంతటా సినీ అభిమానులున్నారు. ఆయన సినిమాలు యువత ఒకటికి రెండుసార్లు వీక్షించిన సందర్భాలున్నాయి. జనంలో ఆయనకు అంత ఆదరణఉంది. కానీ తాజా వ్యాఖ్యలు వికటించాయి. తప్పితే ' తన వ్యాఖ్యలు ఎవరినైనా బాధిస్తే ఉపసంహరించుకుంటున్నా'ను అనే చిన్నపాటి క్షమాపణ చెప్పేందుకు కూడా ఆయన ముందుకు రాలేదు. దాంతో విషయంపై గలాభా చిలికిచిలికి గాలివానలా మారింది. అదెంతవరకు వెళ్లిందంటే కమల్‌హాసన్ చెల్లని నాణెం వంటి వాడని కర్ణాటకకు చెందిన కేంద్ర మంత్రి, శోభా కరంద్లాజె విమర్శించేస్థాయికి తన సినిమాను ప్రోత్సహించుకోవడం కోసం కన్నడ భాషను అవమానించడం సరికాదన్నారు. ప్రస్తుతకాలంలో ఇలాంటివి సాధారణమైపోయాయి. మొన్నటికి మొన్న మధ్యప్రదేశ్ మంత్రిఒకరు ప్రధాని నరేంద్ర మోడీని కీర్తించే ఉత్సాహంలో సైన్యం వీరోచిత పోరాటాన్ని వివరిస్తున్న అధికారుల మీద నోరు పారేసుకుకుని సుప్రీంకోర్టు చేత చీవాట్లు తిన్న విషయమూ మనకు తెలుసు. ఆయన సరసన ఇప్పుడు కన్నడ హీరో శివరాజ్‌కుమార్ కూడా ఇప్పుడు ఇరకాటంలో పడ్డారు. అంతా మన వాళ్లే కనుక కమల్‌హాసన్ పెద్ద మనసుతో వారి మనోభావాల గురించి ఆలోచించడం సర్వత్రేయోదాయకం. కమల్‌హాసన్ తన సొంత చిత్ర 'థగ్‌లైఫ్' విడుదల కోరుతూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. ఎంతో సున్నితమైన విషయాన్ని గోటితో పోయే దానికి గొడ్డలితో పరిష్కరించుకోవాలని చూడడం దుస్సాహసమే. కమల్‌హాసన్‌కు ఉద్దేశ్యాలు ఆపాదించడం కూడా సరికాదు. ఎంతో ఎత్తుకు ఎదిగిన హీరో చాలా ముందు అభిమానులున్నందున ఈ అంశానికి తెరదించుకోవడమన్నది 'నాయగన్' చేతుల్లోనే ఉంది. ఆ దిశగా కృషి చేయడమే మేలు. కోర్టు స్పష్టంగా జరిగినదానికి కేవలం క్షమాపణ మాత్రమే పరిష్కారమని దానివల్ల ఆ చిత్రానికి కొత్తది రూపాయి ఆదాయంకూడా ఉండదు కదా! అని అనునయంగా చెప్పినా కమల్‌హాసన్ మరో ప్రయత్నానికి దిగారు. నేల విడిచి సాము చేయడమంటే ఇదే.

మీ ఆలోచనలు సదాచారమార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.



తిరుక్కురళ్

ఏమైనా సాధించడానికి మీ వద్ద సమయం లేదు అంటూ ఉండదు. అందుకే సమయాన్ని కల్పించుకోవాల్సి ఉంటుంది.



చార్లెస్ బర్క్సన్

# వన్యప్రాణులకు కవ్వాల్ స్వర్గధామమేనా?

**అభయారణ్యంలో వన్యప్రాణుల కదలికలను అటవీశాఖకు అందించే వెసులుబాటును కలిగించేట్రాప్ కెమెరాల పరిస్థితి అంతంత మాత్రంగానే వుండడం, వాటి నిర్వహణ తడిసి మోపెడౌతున్నా ఉన్నతాధికారులు నిధులను సమకూర్చడం లేదనే క్రిందిస్థాయి ఉద్యోగుల ఆవేదనను అర్థంచేసుకునేవారే లేకపోవడం బాధాకరం. వన్యప్రాణుల సంరక్షణకోసం ఏర్పాటు చేసిన అభయారణ్యాల నుండి ప్రజలను అనివార్యంగా ఖాళీ చేయించాల్సిందే. అయితే వారికి చట్ట నియమాలను అనుసరించి సరైన పునరావాసాన్ని కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. పరిస్థితులు డిమాండ్ చేసినప్పుడు అట వీశాఖ అధికారులకు అవసరమైన ఆయుధాలను సమకూర్చడంతో పాటు పోలీసు శాఖ సహకారంతో, యాంటీ పొచింగ్ స్క్వాడ్ సహకారంతో అటవీశాఖ సిబ్బంది క్షేత్రస్థాయి నుండి ఉన్నతస్థాయి అధికారుల వరకు అందరు పరిపూర్ణ సమన్వయంతో పనిచేస్తూ నిరంతర నిఘాతో వాటి రక్షణ బాధ్యతను అంగీకరించినప్పుడే పులులతో పాటు ఇతర వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమోతుంది.**



డాక్టర్ నీలం సంపత్

తెలంగాణ రాష్ట్రంలో అధిక శాతం అటవీ విస్తీర్ణత కలిగిన అదిలాబాద్ జిల్లాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా వున్నప్పుడే 2012వ సంవత్సరంలోనే దేశంలో 42వ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌గా జన్నారం అటవీ డివిజన్లో పులుల సంరక్షణ కోసం కవ్వాల్ పులుల అభయారణ్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఓ వైపు జీవనది గోదావరి మరో వైపు మహారాష్ట్ర మధ్యలో 2015.45 చ.కిలోమీటర్ల విస్తీర్ణతలో ఏర్పాటైంది. కాగా దాని కోర్ జోన్ 893 చ.కిలోమీటర్ల పరిధిగా గుర్తించడమైనది. కాగా మిగతా 1122 చ.కిలోమీటర్ల అటవీ ప్రాంతం బఫర్ జోన్‌గా ప్రకటించబడి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కొమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో విస్తరించివుండడం గమనార్హం. మండు వేసవిలో గరిష్ఠంగా 47 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో, చలికాలంలో 6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో సగటున 100 మిల్లీ మీటర్ల వర్ష పాతంతో మధ్య భారతంలోని ఆకురాలే స్వభావం కలిగిన అడవి 673 రకాల వృక్షజాతులు, 10 రకాల ఉభయ చరాలు, 34 రకాల సరీ సృపాలు, 310 రకాల పక్షిజాతులు, 68రకాల క్షీరదాలతో అలరారుతూ పులుల శాశ్వత ఆవాసానికి అవసరమైన వెదురతో కూడిన దట్టమైన అడవిగా గుర్తించబడినది. పులుల జీవనానికి అవసరమైన జింకలు, దుప్పులు, మెకాలు, అడవి దున్నలు, నీలుగాయిలు, సాంబారులు, అడవి పందుల లాంటి శాఖాహార జంతువుల లభ్యత పుష్కలంగా వుంటుంది. ఈ నేపథ్యంలో పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలోని తాడోబా, తిప్పేశ్వర్ టైగర్‌రిజర్వ్ ఫారెస్టుల నుండి కాగజ్ నగర్ టైగర్ కారిడార్ ద్వారా కవ్వాల్ పులుల అభయారణ్యానికి పులులను ఆకర్షించాలనేది అటవీశాఖ అధికారుల, వన్యప్రాణుల సంరక్షణ నిపుణుల లక్ష్యం. ఐతే వారి అంచనాలను కొంతమేర నిజం చేస్తూ తాడోబా, తిప్పేశ్వర్ పులుల అభయారణ్యాల నుంచి పులులు వలసబాట పట్టి కాగజ్ నగర్ టైగర్ కారిడార్‌లోకి ప్రవేశించడంతో పాటు ఆ ప్రాంతంలోనే స్థిర నివాసం ఏర్పరచుకోవడం జరిగింది. ఆ పులులలో ఒకటైన ఫాల్గుణ మరో మగపులి ద్వారా రెండు దఫాలుగా గర్భం దాల్చి ఎనిమిది పిల్లలకు జన్మనిచ్చి సూపర్ మామ్‌గా పేరు తెచ్చుకున్న వైనం గమనార్హం. ఈ సంఘటనతో పులుల సంరక్షణలో దేశ చరిత్రలో కాగజ్ నగర్ కారిడార్ గొప్పస్థానాన్ని సంపాదించుకుంది. ఈ ప్రాంత రాజకీయ నాయకులు, అధికారులు సైతం దానిని తమ విజయంగా క్లెయిమ్ చేసుకోవడం జరిగింది. ఐతే స్వల్పకాలంలోనే వారి సంతోషాన్ని ఆవిరి చేస్తూ ఆ టైగర్ కారిడార్‌లో నివసిస్తున్న ప్రజలకు, పులులకు మధ్య ఘర్షణ ప్రారంభమైంది. ఆ వైరుధ్యంలోనే గతంలో దరిగాంలో రెండు రోజుల వ్యవధిలో రెండు పులులు విష ప్రయోగం తో హత్యకు గురైనవి. తదనంతరం చెన్నూర్‌లో మరోపులి కొద్దికాలం తర్వాత ములుగులో మరోపులి ఆ తర్వాత నిన్నటికి నిన్న పెంచికల్ పేట్ రేంజ్‌లో స్థిర నివాసమేర్పరచుకుని జీవిస్తున్నమరోపులికె 8 వేటగాళ్ల చేతిలో విద్యుద్ఘాతంతో ప్రాణాలను కోల్పోయిన వైనం దిగ్భ్రాంతిని గొలిపేదే. ఈ తరహా సంఘటనలతో కవ్వాల్ బఫర్ జోన్, కారిడార్‌లోనే ఐదు పులుల కథ కంచికి చేరడంతో పాటు మిగతావి మిస్సింగ్ పులుల కోటాలో చేరుతున్న ఫలితంగా కవ్వాల్ పులుల అభయారణ్యం నిర్వహణపై పలు సందేహాలు తలెత్తుతున్న వైనం బాధాకరం. ఈ దురదృష్ట కర పరిణామాలతో 2012 నుండి



2022 వరకు కవ్వాల్ కోర్ ఏరియాలోకి ఒక్క పులి కూడా ప్రవేశించలేదు. ఎట్టకేలకు 2022లో కడంలోని పెద్దూర్ రేంజ్‌లో చాలా తక్కువ కాలంపాటు ఓ మైగ్రంట్ పులి బసచేసిందని అటవీశాఖాధికారులు చెబుతున్నారు. ఆ తర్వాత కవ్వాల్ టైగర్ సాంక్చువరీ అధికారుల ఎదురు చూపులకు తెరదీస్తూ గత సంవత్సరం కె.12 గా పిలవబడుతున్న మరోపులి కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్‌లోని కోర్ జోన్‌లోకి ప్రవేశించిందని అధికారులు ధృవీకరించడం జరిగింది. వివిధ రకాలైన విలువైన ఖనిజాల తవ్వకాలకోసం చేసే బ్లాస్టింగ్, కలప స్మగ్లింగ్, పశువులను మేపడం, అడవుల కాల్చివేత, బొగ్గుల తయారీకి చెట్లనరికి వేత, జింకలు, మెకాలు, సాంబారు, కుందేళ్ల వేట, రిజర్వ్‌అడవులలో పోడు నెపంతో గిరిజనేతరుల ప్రవేశం ద్వారా మానవాళి కదలికలు, అడవిలో మంటలు లాంటి కార్యకలాపాల మూలాన పులుల ఆవాసాలకు నష్టం కలుగుతుంది. తద్వార సదరు వన్యమృగాలు నూతన ఆవాసాల వేటలో జనావాసాల వైపు చొచ్చుకువచ్చే ప్రమాదాలు పెచ్చుమీరుతున్నాయి. ఈ నేపథ్యంలో టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కేంద్రంగా కొనసాగుతున్న జన్నారం ఫారెస్ట్ డివిజన్‌లో వన్యప్రాణుల సంరక్షణ కోసం యఫ్.డి.ఓ పర్యవేక్షణ అత్యంత కీలకమైనపాత్రను పోషించేదేననే దాంట్లో ఏ సందేహం అక్కరలేదు. ఐతే దురదృష్ట వశాత్తూ రెండేళ్లుగా జన్నారం ఫారెస్ట్ డివి జన్ ఇన్‌ఛార్జ్ యఫ్.డి.ఓ ల పాలనలో కునారిల్లుతోంది. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే మెరికల్లాంటి ఐ.యఫ్. యస్ ఆఫీసర్లు అటవీశాఖలో అందుబాటులో వున్నప్పటికీ, వారిని సమర్థత, వృత్తిపరమైన సామర్థ్యాలతో సంబంధం లేని గురుకులాల నిర్వహణకో, హైదరాబాద్ అందాలకు మెరుగులు దిద్దే ఉద్యానవన శాఖలోనో నియమిస్తూ వారి సేవలను వినియోగిస్తున్నారు. మరోవైపు క్షేత్ర స్థాయిలో అటవీరక్షణ కోసం పనిచేసే యఫ్.యస్.ఓ ల, యఫ్.బి.ఓ ల కొరత మూలాన ఒక్కొక్కరు రెండు, మూడు సెక్షన్లు, బీట్లకు ఇన్ ఛార్జీలుగా పనిచేయాల్సి వస్తుండడంతో వారి పై ఒత్తిళ్లు పెరిగి తమ విధులకు న్యాయం చేయలేకపోతు న్నారు. నిన్నటికి నిన్న పెంచికల్ పేట రేంజ్‌లో విద్యుద్ఘాతంతో పులి హత్య చేయబడిన సందర్భంగా ఆపెంచికల్ పేట్ రేంజ్ ఆఫీసర్ గత కొన్ని నెలలుగా కాగజ్‌నగర్ రేంజ్ కి సైతం ఇన్ఛార్జి రేంజ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నందున పని ఒత్తిళ్ల తో తన రేంజ్‌లో పులి కదలికలపై ఫోకస్ చేయలేక పోయాడేమోననే భావన కలుగుతోంది. అందుకేనేమో తన క్షేత్ర స్థాయి సిబ్బందికి తగు సూచనలను, ఇస్తూ దాని పగ్ మార్క్కులను ట్రాక్ చేస్తూ, ట్రాప్ కెమెరాల ద్వారా దాని ప్రతి కదలికను గమనిస్తూ ఆ పులి ఏ వైపుకు పయనిస్తుందో, నిజానికది రిజర్వ్ ఫారెస్ట్‌లో వుందో లేదా ఆ సరిహద్దులను దాటి రెవెన్యూ భూములలోకి ప్రవేశించిందో లేదో తెలుసుకోవడంలో కాసింత ఆలస్యమైనందున ఆ పులి సజీవంగా కాకుండా మరణించిన స్థితిలోదొరికింది. ఈదుస్థితికి కారణంప్రభుత్వం అటవీశాఖ లో సముచిత సంఖ్యలో అధికారులను నియామకం చేయకపోవడం, ఆర్థిక వనరుల కొరత దృష్ట్యా ఒక అధికారికే రెండు మూడు బాధ్యతలను అప్పగించడమేనా ? లేదా రాజకీయ ఒత్తిళ్లతోనే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయా? అనేది మిలియన్ డాలర్లప్రశ్నగా మిగిలిపోతుంది. ఎందుకంటే గతంలో కాగజ్‌నగర్ ప్రాంతంలో ఎంతోఅంకిత భావం తో అటవీరక్షణ కోసం పనిచేసిన డి.యఫ్.ఓ లను తమ మాట వినడం లేదనే నెపంతో అధికార పార్టీకిచెందిన ప్రజాప్రతినిధులు చెప్పి మరీ బదలీ చేయించిన వైనం బహిరంగ రహస్యమే. అభయారణ్యంలో వన్యప్రాణుల కదలికలను అటవీశాఖకు అందించే వెసులుబాటును కలిగించేట్రాప్ కెమెరాల పరిస్థితి అంతంత మాత్రంగానే వుండడం, వాటి నిర్వహణ తడిసి మోపెడౌతున్నా ఉన్నతాధికారులు నిధులను సమకూర్చడం లేదనే క్రిందిస్థాయి ఉద్యోగుల ఆవేదనను అర్థంచేసుకునేవారే లేకపోవడం బాధాకరం. వన్యప్రాణుల సంరక్షణకోసం ఏర్పాటు చేసిన అభయారణ్యాల నుండి ప్రజలను అనివార్యంగా ఖాళీ చేయించాల్సిందే. అయితే వారికి చట్ట నియమాలను అనుసరించి సరైన పునరావాసాన్ని కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. పరిస్థితులు డిమాండ్ చేసినప్పుడు అటవీశాఖ అధికారులకు అవసరమైన ఆయుధాలను సమకూర్చడంతో పాటు పోలీసు శాఖ సహకారంతో, యాంటీ పొచింగ్ స్క్వాడ్ సహకారంతో అటవీశాఖ సిబ్బంది క్షేత్రస్థాయి నుండి ఉన్నతస్థాయి అధికారుల వరకు అందరు పరిపూర్ణ సమన్వయంతో పనిచేస్తూ నిరంతర నిఘాతో వాటి రక్షణ బాధ్యతను అంగీకరించినప్పుడే పులులతో పాటు ఇతర వన్యప్రాణుల సంరక్షణ సాధ్యమోతుంది. ●

# ప్రజల అభివృద్ధికి, సంస్కృతికి భాషే ఆధారం

డా.యండి.మహబూబ్ పాషా

మానవుడు ఇతర జంతువులతో పోలిస్తే అత్యున్నత స్థాయికి ఎదగడానికి కారణాల్లో భాష ప్రధానమైనది. అనాగరికత నుండి మానవుడికి నాగరికతవైపు నడిపించేది భాష. భాష మానవుని అస్తిత్వ స్వరూపం. ఇది వ్యక్తికి ఆలోచనలు, భావ వ్యక్తీకరణకు, అనుభూతులు జ్ఞానాన్ని ఇతరులతో పంచుకునే అవకాశాన్ని కలిగిస్తుంది. మనజ్ఞానం తరం నుంచి తరం ప్రయాణించడానికి భాషే అత్యంత ప్రధానం. వేదాలు, ఇతిహాసాలు పవిత్ర గ్రంథాలు పాఠ్య గ్రంథాలు అన్నీ భాషకు ప్రతిరూపాలే. అధ్యయనాలు, శాస్త్ర విజ్ఞానం ఇవన్నీ భాష ఆధారితమే. అటువంటి భాష బోధనల మనుగడకు ఇప్పుడు ప్రమాదం పొంచిఉంది. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు బోధన, పుస్తకాల రచన, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, చరిత్ర ఇవన్నీ భాష ద్వారానే సాధ్యమవుతున్నాయి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన భాషా శాస్త్రాలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి విస్మరించే ప్రయత్నం చేస్తుంది. మాతృభూమి నుండి మానవ సంబంధాలను దూరం చేస్తున్నట్టు భాషా శాస్త్రాలను విద్యార్థులకు దూరం చేస్తున్న ప్రయత్నం జరుగుతుంది. డిగ్రీ విద్యా వ్యవస్థలో భాషా బోధనలపై తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల పై పలు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నత విద్యా మండలి డిగ్రీ విద్యావ్యవస్థలో క్రెడిట్‌ల క్రీడ మొదలుపెట్టింది. యుజిసి ఆదేశాలంటూ లాంగ్వేజ్ మనుగడని ప్రశ్నార్థకం చేసే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం డిగ్రీవ్యవస్థలో భాషా శాస్త్రాల బోధనకు 20 క్రెడిట్లతో భాషా బోధనలు జరుగుతున్నాయి. అవి ఫస్ట్ఇయర్లో 4+4 క్రెడిట్‌లు సెకండ్ ఇయర్‌లో 3+3 క్రెడిట్‌లు థర్డ్ ఇయర్లో 3+3 క్రెడిట్‌లుగా మొత్తం 20 క్రెడిట్లో భాషాబోధన జరుగుతున్నాయి. అలాంటిది భాషా బోధనల క్రెడిట్లను కుదించే కుట్ర జరుగుతుంది. ఇదే జరిగితే తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, సంస్కృతం భాషా బోధనలు చేసే అధ్యాపకుల జీవితాలు ఛిద్రమైపోతాయి. ప్రభుత్వ, ఎడెడ్, ప్రైవేటు ఇలా ప్రతి కళాశాలలో సగానికి సగం భాషా పండితులు రోడ్డున పడతారు. అంతే కాకుండా డిగ్రీ తర్వాత పీజీ చేయాలనే విద్యార్థుల ఆకాంక్షకు క్రెడిట్‌ల కోత అడ్డుకట్ట వెయ్యనుంది. దీనిని యావత్తు భాష ప్రేమికులు ముక్తకంఠంతో క్రెడిట్‌ల కోతను వ్యతిరేకిస్తున్నారు. డిగ్రీలో భాషా బోధనకు 20 క్రెడిట్ లేకుంటే విద్యార్థి భావోద్వేగం, మానవీయ విలువలు, విజ్ఞాన వికాసంకుంటుపడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విజ్ఞాన రంగ పోకడలు పెరిగిపోతున్న తరుణంలో కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న భాషా బోధనలను క్రెడిట్‌ల పేరుతో కోత పెడితే భాషా శాస్త్రాలు అధోఃపాతాలానికి తొక్కబడతాయని, మానవుని చరిత్ర, సంస్కృతి సాంప్రదాయాల ఆయువుపట్టు భాషా శాస్త్రాలు. ఇంతటి ప్రాశస్త్యం కలిగిన భాషా శాస్త్రాలను విస్మరిస్తే మానవ జీవన గమనంలో వచ్చేమార్పులు అత్యంత భయానకంగా ఉంటాయి. టెక్కు హైటెక్ విద్యాభ్యాసం చేస్తున్న ప్రస్తుత విద్యార్థికి, మానవ విలువలు జోడించి టెక్నాలజీని సహితం మానవాళి వికాసానికి వినియోగించేలా చేసే బోధనలు భాషా బోధనా శాస్త్రాలు. ఇటువంటి భాష శాస్త్రాలను విస్మరిస్తే మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం పొంచి ఉంది. దేశభాషలందు తెలుగు లెస్స అని గర్వంగా చెప్పుకునే తెలుగోడి తెలుగు భాషను అభివృద్ధిపరిచి భావితరానికి అందించాలనే ఆలోచన లేనిపాలకవర్గాలు ఒక్కసారి ఆలోచించాలి. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి భాషా బోధనలను పూర్తిస్థాయిలో కొనసాగిస్తూ, తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, సంస్కృతం భాషా బోధనల క్రెడిట్లను యధాతధంగా ఉంచి మానవ సంబంధాలను, డిగ్రీలో భాషా బోధనలను బలోపేతానికి కృషి చేయాలి. ●

# ప్రజావాక్కు



## నైతిక విద్యను బోధించాలి

ఈరోజుల్లో విద్యార్థులు విజ్ఞానంలో, సాంకేతికతలో అభివృద్ధి చెందుతున్నా, నైతికవిలువల విషయంలో వెనుకబడిపోతున్నారు. ఇది మన సమాజానికి ప్రమాదకరమైన పరిణామం. విద్యకేవలం ఉత్తీర్ణతలకు పరిమితం కాకుండా, మంచివ్యక్తిత్వాన్ని రూపుదిద్దే దిశగాసాగాలి. అందుకే నైతికవిద్యను ప్రతిపాఠశాలలో తప్పనిసరిగా బోధించాలి. ఈసందర్భంలో మన తెలుగు సాహిత్యంలో అమూల్యమైన సుమతీ శతకంగురించి చెప్పుకోవాలి. బద్దెన కవి రచించిన ఈ శతకం చిన్న పద్యాలలో గొప్ప జీవన సత్యాలను బోధిస్తుంది. "తన కోపమే తన శత్రువు' "అప్పిచ్చువాడు వైద్యుడు' వంటి పద్యాలు చిన్న పిల్లలకే కాదు, పెద్దలకు కూడా మార్గదర్శకాలు. ఈశతకం సహజమైనభాషలో నైతికతను బోధిస్తూ మంచి జీవన పాఠాలను అందిస్తుంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సొమ్మొకరిది సోకొకరిది

ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద స్థావరాలపైదాడి చేసి వాటిని ధ్వంసం చేయటమేకాక అక్కడ తలదాచుకుంటున్న ఉగ్రవాదులను హతమార్చారు. త్రివిధ దళాలు. ఆ తరువాత జరిగిన యుద్ధంలో తమ విశ్వరూపాన్ని చూపించి పాకిస్థాన్ సైనికులకు చెమటలు పట్టించారు. ఇక చేసేదేమీలేక పాకిస్థాన్ కాల్పుల విరమణకు సిద్ధపడింది. ఈసందర్భంగా మనదేశ సైనికుల శక్తి సామర్థ్యాలను, ధైర్య సాహసాలను ప్రతిఒక్క భారతీయుడు ప్రశంసించాలి. వారికి సెల్యూట్ చేయాలి. అయితే గతంలో ఇలాంటిసందర్భాలను ప్రభుత్వాధినేతలు తమ రాజకీయ లబ్ధికోసం ఉపయోగించుకున్నారు. సైనికులు సాధించిన విజయాన్ని తమ విజయంగా చెప్పుకున్నారు.

- మిథునం, హైదరాబాద్

## మాదకద్రవ్యాలపై నియంత్రణ అవసరం

మద్యం, మాదకద్రవ్యాలు ఊరూరా విచ్చలవిడిగా లభిస్తూ నవతరాన్ని దారితప్పిస్తున్నాయి. వీటిని అణచివేసేందుకు ఉక్కుపాదం మోపాలి. నవతరాన్ని కాపాడాలి. మద్యం, మాదకద్రవ్యాలు యువతకు అందకుండా ప్రభుత్వం నిఘా ఏర్పాటు చేయాలి. ఎవరైనా వీటిని అమ్మినట్లు తెలిసినా, చూసినా వారిని వెంటనే అదుపులోకి తీసుకొని కఠిన శిక్షలు విధించాలి.

- ఎం.రాజేష్, నల్గొండజిల్లా

## ప్రధానులపై విమర్శలెందుకు?

కాంగ్రెస్ పార్టీ మంచి కార్యక్రమాలతో సంక్షేమ పథకాలతోప్రజలకు దగ్గర అవుతుంది. ఆ పార్టీ నాయకులు ప్రజలను కలుస్తూ వారి సమస్యలు తెలుసుకుంటున్నారు. దేశవ్యాప్తంగా బలపడి తన పూర్వ వైభవాన్ని సాధించాలని ప్రయత్నిస్తున్నారు. దీంతో దడుసుకున్న బిజెపి తన అంబుల పొదిలో ఉన్న ఇ.డి అనే అస్త్రాన్ని ప్రయోగించి ఆపార్టీని నేలకూల్చాలని చూస్తోంది. మళ్లీ లేవకుండా చేయాలనే ఉద్దేశ్యంతో కుట్రలు, కుతంత్రాలు పన్నుతోంది. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టి ఆ తరువాత శత్రుదేశాలతో పోరాడి విజయం సాధించి దశాబ్దాల పాట దేశానికి సేవ చేసి చివరికి దేశ సేవ చేస్తూనే తమ ప్రాణాలను విడిచిన దివంగత ప్రధానులను విమర్శల పాలు చేస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## వికలాంగుల నైపుణ్యాలు మెరుగుపరచాలి

వైకల్యం అనేది శరీరాలకి కానీ మనసుకు, నైపుణ్యాలకు, చైతన్యానికి అడ్డు కాదని వికలాంగులు వివిధ రంగాలలో నిరూపిస్తున్నారు. వికలాంగులలో ఉన్నతవిద్యావంతులు, రచయితలు, గాయకులు, ఆర్టిస్ట్, క్రీడలు, నటన, చిత్రకారులు, వివిధ సంస్కృతికరంగాలలో అద్భుతమైన ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయా రంగాలలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో ఉన్న పేరు ప్రతిష్టలు పొందిన వారి చేత వికలాంగులకు ఉన్న వివిధ రకాల ఆసక్తి అభిరుచి కలిగిన రంగాలలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి. నైపుణ్య మెలకువలు నేర్పించాలి. వారి వెన్ను తట్టి ప్రోత్సహించాలి. ప్రభుత్వం ప్రోత్సహిస్తే అనేక రంగాలలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తారు.

- డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## ఆరోగ్యమే మహాభాగ్యం


ప్రపంచంలో ఊబకాయంతో బాధపడుతున్న వాళ్లు కోకొల్లలు. మనదేశంలో కూడా తక్కువేమీకాదు. ఈ ఒబెసిటికి ప్రధాన కారణం వ్యాయామలేమి. జంక్‌ఫుడ్ ఎక్కువ తీసుకోవడం అని నిపుణులు చెబుతుంటారు. మంచి ఆరోగ్యం పొందాలంటే చిరుతిళ్లు నిద్ర ముఖ్యంగా మానసిక ప్రశాంతత ఎంతో అవసరం. రోజుకు కనీసం పది నిమిషాలపాటు ధ్యానం చేయాలి. కష్టాలు కలకాలం ఉండవని గ్రహించాలి. నీరు ఎక్కువగా తాగాలి. శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి. పొగతాగడం, మందు వగైరాలకు వెంటనే స్వస్తి పలకాలి.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనతోనే బాల్యానికి స్వేచ్ఛ

రామ కిష్టయ్య సంగన భట్ల

ఇష్టం లేని పనిని వివిధ కారణాల వల్ల బలవంతంగా చేయిస్తూ శ్రమ దోపిడీకి గురి చేయడమే బానిసత్వం. పిల్లలతో బలవంతంగా పని చేయించుకోవడం, బలవంతపు పెళ్ళిళ్లు, ఇళ్ళల్లో వెట్టి చాకిరి, వ్యవసాయ కూలీలు, పిల్లలను అమ్మడం, ఇటుక బట్టీలు, బలవంతపు పడుపువృత్తి, పిల్లల అక్రమ రవాణా లాంటి వివిధ రూపాలలో బానిసత్వం కనిపిస్తున్నది. భయ పెట్టీ, హింసించి, మోసగించి, బెదిరించి, వివిధ రకాలుగా శ్రమదోపిడీ జరగడం అనునిత్యం జరుగుతున్నదే. బాల కార్మికవ్యవస్థ నిర్మూలనకు కృషి జరిగితే తప్ప పరిష్కారం లేదని విజ్ఞుల భావన. ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాలకార్మికులుగానే ఉండిపోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవిఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్తోమతలేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేనిస్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధరంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలుచేయాల్సిన పనులను సైతం వీరేచేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మిక శాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలనిభారత రాజ్యాంగంలోని 24వ నిబంధన స్పష్టంచేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసిపిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల





చేత పనిచేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసేచోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరాధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపుపిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికిమించిన పనులలో నియమించరాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. 1959 నవంబర్ 20న బాలల హక్కుల ప్రకటనను ఐరాస సర్వసభ్య సభ రూపొందించిన సందర్భంగా బాలలదినోత్సవాన్ని ప్రపంచ మంతటా జరుపుకోవాలని నిర్ణయించారు. 1989లో పిల్లల హక్కులపై నవంబర్ 14న ఓ బిల్లును ఐరాస ఆమోదించింది. ఈ బిల్లును ఆమోదిస్తూ 191 దేశాలు సంతకాలు పెట్టాయికూడా. బాలల హక్కుల సంబంధిత కఠిన చట్టాలు ఎన్నిఉన్నా చాలామంది పిల్లలు బాలకార్మికులుగానే మిగిలిపోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్ననిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతుమందిమన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5నుండి 15 సంవత్సరాల లోపు వయసుగల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదుకాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకుకార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్నిఅమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి, నిర్బంధ ప్రాథమిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన కలిగించాలి. బాల కార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటుచేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ●

మన వివి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# విజయవాడ వార్త

# మార్కెట్ తరలింపుకు సహకరించండి

## సిపి సంజయ్ రత్నకుమార్

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 3,ప్రభాతవార్త:** మహంతి మార్కెట్,మ్యాంగో మార్కెట్,రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ల వ్యాపారులు కార్పొరేషన్‌కు సహకరించాలని చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ పేర్కొన్నారు. కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ఆయనతో పాటు ఇంఛార్జి ఎస్టేట్ ఆఫీసర్ డాక్టర్ కెబివిఎస్ లత,ప్రధాన కార్యాలయంలోని నూతన భవనంలో మహంతి మార్కెట్,మాంగో మార్కెట్, రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ సభ్యులతో మార్కెట్ తరలింపుపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా మహంతి మార్కెట్,తదుపరి మాంగో మార్కెట్,అనంతరం రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ సభ్యులను విడివిడిగా పిల్చి వారి మార్కెట్ తరలింపుకు వారికి ఉన్న సమస్యలు తెలుసుకొని వారికి ఎటువంటి సమస్య లేకుండా వారికి ఎటువంటి నష్టం చేకూరకుండా మార్కెట్ తరలింపుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి వంటి విషయాలపై చర్చించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సిటీ ప్లానర్ సుభాష్‌చంద్రబోస్,అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్‌బాబు,టౌన్ ప్లానింగ్,ఎస్టేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# వడదెబ్బకు వ్యవసాయ కూలీ మృతి

**రెంటచింతల, జూన్ 3 (ప్రభాతవార్త):** వడదెబ్బకు గురై వ్యవసాయ కూలీ మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. మండలంలోని తుమ్మకోట గ్రామ శివారు కొత్త గంగరాజుపల్లెకు చెందిన గుడిపల్లి చిన ఎల్లయ్య (61) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తూ పొలం పనులకు వెళ్తుంటాడు. మండలంలో గత రెండు రోజులుగా ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల మేర నమోదవుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం పొలం పనులకు వెళ్లిన ఎల్లయ్య వడదెబ్బకు గురై వాంతులు, విరేచనాలతో బాధపడుతూ అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతునికి భార్య మరియమ్మ నలుగురు సంతానం. మండలంలోని పేరుగాంచిన రెంటచింతల మండలంలో ఈ ఏడాది వడదెబ్బకు గురై మృతి చెందిన ఘటన ఇదే ప్రథమం కావడం గమనార్హం.



ఎల్లయ్య (పాతచిత్రం)

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలి : కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 3,ప్రభాతవార్త:** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే దిశంగా ప్లాస్టిక్ అవుట్-ఫ్యాబ్రిక్ ఇన్ అనే అంశంపై ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే దిశగా మార్కెట్లలో,పబ్లిక్ ప్లేస్‌లలో ప్రజలకు అవగాహన కల్పించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు.మంగళవారం ఉదయం శాఖాధిపతులతో,సచివాలయం సిబ్బందితో ఆయన టెలికాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సిఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పర్యావరణాని సంరక్షించుకునే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వాడకుండా గుడ్డ సంచులు,జూట్ బ్యాగులు వాడే విధంగా ప్రజలకు, వ్యాపారస్థులకు తెలియపర్చాలన్నారు. కార్పొరేషన్ పరిధిలో గల రెడ్యూస్,రీ యూజ్,రీ సైకిల్ సెంటర్లలో ప్రజల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. రెడ్యూజ్,రీ యూస్,రీ సైకిల్ సెంటర్లు ప్రజలకు తెలిసే విధంగా వారికి డోర్ టు డోర్ అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛభారత్ హరిత భారత్‌లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మూడు నియోజక వర్గాల్లోనూ మొక్కలు నాటే కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, సచివాలయం స్థాయిలో ప్రజలు,ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.



# కొత్తగా ఏర్పడుతున్న పాట్ హోల్స్‌ను గుర్తించి పూడ్చాలి : కమిషనర్ ధ్యానచంద్ర


**విజయవాడ కార్పొరేషన్,జూన్ 3,ప్రభాతవార్త:** గుంతలను ఎప్పటికప్పుడు పూడుస్తున్నప్పటికీ కొత్తగా ఏర్పడుతన్న పాట్ హోల్స్‌ను




ఎప్పటికప్పుడు గుర్తించి గుంతలు లేని నగరంగా నగరాన్ని తీర్చిదిద్దాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన మంగళవారం ఉదయం మహాత్మాగాంధీ రోడ్,లయోలా కళాశాల రోడ్,బెంజిసర్కిల్,వారధి పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ,డీ సిల్టింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధుల్లో ఉన్న డెబ్రిస్‌ను,నిర్మాణ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుద్ధ నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలన్నారు. వర్షాకాలం దృష్ట్యా డీ సిల్టింగ్ పనులను శరవేగంగా చేస్తూ వర్షపునీరు రోడ్డుపైన నిల్వ ఉండకుండబా చూసేందుకు చర్యలు తీసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి దీనిపై శ్రద్ధ వహించాలని, నగరం లోని డీ సిల్టింగ్ పనులను పూర్తి స్థాయిలో చేసి వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, ఇంఛార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్,పర్యవేక్షక ఇంజనీర్ పి.సత్యకుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్‌బాబు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇన్‌ఛార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(పార్క్స్)చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన నూతన సభ్యులు

**విజయవాడ, జూన్ 3, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు గిరిజన సలహా మండలిలో వివిధ గిరిజన తెగలకోసం నిరంతరం పనిస్తున్న వారిని నియమిత సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకం ద్వారా గిరిజనాభివృద్ధికి టిడిపి చిత్తశుద్ధిని తెలియచేస్తుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహర ప్రసాద్ అభినందించారు. రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం విజయవాడలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారాలోకేష్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనులకోసం కృషిచేస్తున్న శబావత్ సోమ్లానాయక్, పొన్నర్లు వెంకటపతి, సవర మాలయ్య, రావుల కొండలు వంటివారిని నియమించడం టిడిపి కి గిరిజనాభివృద్ధికి గల చిత్తశుద్ధిని తెలియచేస్తుందన్నారు. కార్యక్రమంలో నూతనంగా నియమించిచన వారికి సత్కారం చేశారు.

# నగరంలో 'భైరవం'చిత్ర యూనిట్ సందడి

**విజయవాడ సిటీ, జూన్ 3, ప్రభాతవార్త :** విజయాలవాడ బెజవాడ అంటూ ఎన్నో ఏళ్ల తర్వాత మళ్లీ మీముందుకొచ్చా ! అందరూ బాగున్నారా ! అనే డైలాగుతో భైరవం నటుడు హీరో మంచు మనోజ్ తన సినిమా డైలాగులతో సందడి చేసి అభిమానులను ఉత్సాహపరిచారు. శ్రీ సత్యసాయి ఆర్ట్ బ్యానర్‌పై నిర్మించిన 'భైరవం' చిత్రం విజయోత్సవ వేడుకల్లో భాగంగా విజయవాడలో సినిమా ప్రదర్శించబడుతున్న అలంకార్ థియేటర్‌లో మంగళవారం చిత్ర యూనిట్ సందడి చేశారు. ఈ సందర్భంగా మంచుమనోజ్ మట్లాడుతూ ఇక ఆగేది లేదు. మన సినిమాలు వస్తూనే ఉంటాయని, మన హీరో రోహిత్ సుందరాకాండ సినిమా త్వరలో విడుదల కానున్నదన్నారు. మన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు చిత్రం రెండువారాల్లో విడుదల కానున్నదని అప్పటివరకు హౌస్‌ఫుల్ కలెక్షన్స్‌తో భైరవం చిత్రం ఆడుతూనే ఉండాలని ఆకాంక్షించారు. మరో నటుడు నారా రోహిత్ జులైలో సుందరాకాండ రిలీజ్ కానున్నదని ఇలాగే



విజయవంతం చేయాలని కోరారు. చిత్ర దర్శకుడు కనకమేడల విజయ్ మట్లాడుతూ ఈ చిత్రం కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమని తెలిపారు. అనంతరం చిత్ర నిర్మాత కెకె రాధామోహన్ మాట్లాడారు. ఈ చిత్రం ఎన్‌టిఆర్ జిల్లాలో అన్నపూర్ణా స్టూడియోస్ విడుదల చేశారు. కార్యక్రమంలో అన్నపూర్ణ స్టూడియోస్ మేనేజర్ కుమార్ పాల్గొన్నారు.

# డిజిపి హరీష్ కుమార్ గుప్తాను కలిసిన జనసేన నాయకులు

**మంగళగిరి, జూన్3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు తిరుమల




శెట్టి కొండలరావు ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూరు పరిధి సర్వీస్ రోడ్డు వెంబడి గల కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ను కలిశారు. పూల బొకే అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మొహమాటం అనిల్ బాబు, సోమరాజు సాంబశివరావు, మక్కే మస్తాన్ రావు, రామాంజనేయులు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

## మాజీ ముఖ్యమంత్రి,వైకాపా అధినేత జగన్మోహనరెడ్డి

**తెనాలి, జూన్ 3 (ప్రభాతవార్త) :** రాష్ట్రంలో యద్దేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ఎవరైనా ప్రశ్నిస్తే నేరంగా కూటమి ప్రభుత్వం



పరిగణిస్తోందని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి పోలీసుల తీరును దుయ్యబట్టారు. పోలీసుల చేతిలో దారుణంగా దెబ్బతిన్న బాధిత కుటుంబాలను జగన్మోహనరెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అదుపు తప్పిపోతే పోలీసు వ్యవస్థ ఎంతగా దిగజారిపోతుందని చెప్పడానికి నిదర్శనం తెనాలిలో కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అనేక సంఘటనలు గమనిస్తే ప్రతి సంఘటనలో ఏరకంగా చంద్రబాబు, ఆయన పార్టీ రెడ్‌బుక్ రాజ్యాంగం తీసుకొచ్చి పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తుందన్నారు. తనకు వ్యతిరేకంగా గొంతు వినిపిస్తే ఆ గొంతు నొక్కేందుకు చంద్రబాబు వైఎస్ఆర్‌సీపీకి చెందిన మాజీ మంత్రులు, నాయకులు, కార్యకర్తలతో పాటు సోషల్ మీడియా యాక్టివిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేయిస్తున్నారన్నారు. వారిని జైళ్ళకు పంపడంతో పాటు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం ఒక పరిపాటిగా మారిందన్నారు. ఆ యువకులపై ఉన్న పాత కేసులకు పోలీసుల దాడికి ఏం సంబంధమని, నేను ఆ యువకులను వెనకేసుకు రావడం లేదని, వారిని అలా బహిరంగంగా హింసించడం సరికాదని, కేసుల వ్యవహారాన్ని కోర్టులు చూసుకుంటాయన్నారు. పోలీసులు వారిని రోడ్డు మీదకు తీసుకొచ్చి ఎలా కొడతారని పోలీసులు చట్టాన్ని అలా ఎలా ఉల్లంఘిస్తారని ప్రశ్నించారు. ఈ మధ్య కాలంలో హరికృష్ణ అనే వ్యక్తి మీద దాచేపల్లిలో తప్పుడు కేసు పెట్టి సీఐ దారుణంగా కొట్టి క్వార్టర్‌లో పడేస్తే వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు వచ్చి ఆందోళన చేసి అతడిని కాపాడుకున్నారన్నారు. ఈ కేసులో కూడా హరికృష్ణ మీద ఎలాంటి గాయాలు లేవని డాక్టర్లతో దొంగ సర్టిఫికెట్ ఇపించారన్నారు. బాధితుడు హరికృష్ణ ఇప్పటికి గాయాలతో బాధపడుతూనే ఉన్నారన్నారు. రాజమండ్రిలో పులిసాగర్ అనే సోషల్ మీడియా యాక్టివిస్ట్ దళిత యువకుడిని పోలీస్ స్టేషన్లో రాత్రంతా అర్ధనగ్నంగా నిలబెట్టారని గుర్తు చేశారు. కూటమి పాలనలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరిపోయాయన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కూటమి ప్రభుత్వం నిధులిచ్చింది

## -ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూన్ 3, ప్రభాతవార్త:** పట్టణంలోని ఏరియా వైద్యశాల (100 పడకల ఆసుపత్రి) అభివృద్ధికి సంబంధించిన నిధులు మంజూరు ఉత్తర్వులు వెలువడటం సంతోషంగా ఉందని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సంతోషం వ్యక్తం చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ సమావేశాలలో రైతుల సమస్యలతో పాటు ఆసుపత్రి అభివృద్ధి ఆవశ్యకతను, రోగుల ఇబ్బందులను ప్రభుత్వానికి తెలియచేయడం జరిగిందన్నారు. ఆనాడే శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తాను అడిగిన ప్రశ్నలకు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ స్పందించారని తెలిపారు. ప్రాధాన్యతల ప్రకారం వీలైనంత త్వరగా నిధులు విడుదలయ్యేలా చూస్తామని మంత్రి తెలిపారని ప్రత్తిపాటి అన్నారు. ఆ క్రమంలో భాగంగా తాజాగా ప్రభుత్వం నుంచి రూ 9.45 కోట్లు విడుదలైనట్లు ఉత్తర్వులు వెలువడ్డాయని తెలిపారు. ఏరియా ఆసుపత్రిలోని సమస్యలు, రోగుల ఇబ్బందులపై గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహించిందన్నారు. ప్రజలు, వైద్య సిబ్బంది ఎన్నిసార్లు సమస్యల గురించి చెప్పినా గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే సంబందిత అధికారులకు తెలియచేశామని ప్రత్తి పాటి తెలిపారు.

# కవల పిల్లలకు సీఎంఆర్ఎఫ్ సాయం

## బాధితుల ఇంటికి వెళ్లి చెక్కు అందజేసిన తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరుతూర్పు,జూన్3,ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ సాయం అందుకున్నవల చిన్నారుల చిరునవ్వులే కూటమి ప్రభుత్వానికి ఆశీర్వాదం అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్



నసీర్ అహ్మద్ అన్నారు. గుంటూరులోని సుద్దపల్లి డొంక ఆల్లీనగర్ కు చెందిన ఫఠాన్ సలీం, కరిష్మా దంపతులకు కవలలు జన్మించారు. వీరు ఏడో నెలలోనే జన్మించడంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నారు. దీంతో సలీం కుటుంబానికి రూ.7 లక్షల వరకు ఖర్చు అయింది. ఈ నేపథ్యంలో తమను ఆదుకోవాలని ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించారు. ఎమ్మెల్యే నసీర్ వెంటనే స్పందించి వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా దరఖాస్తు చేయించారు. ఆ నిధులు వచ్చే వరకు తమ కార్యాలయం ద్వారా పర్యవేక్షించారు. దీంతో వారికి రూ.2.57 లక్షలు సీమ్ రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో మంగళవారం సలీం ఇంటి వద్దకు ఎమ్మెల్యే నసీర్ స్వయంగా వెళ్లి సీమ్ రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.2 కోట్లకుపైగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు మంజూరు చేయించామని తెలిపారు. అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకునే ఏ ఒక్కరూ ఆర్థిక సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ద్వారా ఆదుకుంటున్నారని అన్నారు. కరిష్మా, సలీం దంపతులు మాట్లాడుతూ తమ బిడ్డల చిరునవ్వులకు సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కారణమని, వారికి రుణపడి ఉంటామని కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని బి బసవ శంకర్రావు కుటుంబానికి రూ.31వేలు, టీ సోమ సుందర రావు కుటుంబానికి రూ.26 వేలు చొప్పున ఎమ్మెల్యే నసీర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎల్లావుల అశోక్, మీరావలి, రియాజ్, జమీర్, కందుకూరి వెంకట్, ప్రభాకర్, ఫరూక్, వంగర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# వెన్నుపోటుకు జగన్ బ్రాండ్ అంబాసిడర్

## -రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్

**తాడేపల్లి,జూన్ 3,ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీలో ఉంటూ లక్షల కోట్లు గడించి పార్టీకి వెన్ను పోటు పొడిచిన ఘనుడు వైస్ జగన్మోహనరెడ్డి అని స్కామ్‌లు బయటకు వస్తున్న తరుణంలో తప్పించుకునేందుకు వెన్నుపోటు దినంగా ప్రకటించడం హాస్యాస్పదమని రాష్ట్ర కార్మిక శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శించారు.మంగళవారం తాడేపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలు,నాయకులకు,ఆ పార్టీ మొదటి వర్థంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని,వైసిపీ పార్టీకి కొన ఊపిరి కూడా లేకుండా చేసిన రాష్ట్ర ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.జగన్ చేసిన లక్షల కోట్ల అవినీతి కారణంగా ఏడాదిన్నర పాటు జైల్లో ఉన్న విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిందేనని, వెన్ను పోటు దారుడిగా జగన్ దేశంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సొంతం చేసుకున్నాడని విమర్శించారు.



వైఎస్ అవినాష్‌రెడ్డికి ఎంపి సీటు ఇవ్వడం కోసం సొంత బాబాయిని గొడ్డలితో అంతమొందించిన చరిత్ర జగన్‌రెడ్డి ది కాదా? ని ప్రశ్నించారు. తల్లిని,చెల్లిని ఎన్నికల్లో వాడుకొని అధికారంలోనికి రాగానే వారికి వెన్నుపోటు పొడిచాడని,చెల్లెలి ఆస్తుల్ని సైతం లాక్కొని బయటకు గెంటివేయడం వెన్నుపోటు కాదా? అని ప్రశ్నించారు.కనీసం ఇంగిత జ్ఞానం లేకుండా డైవర్స్ పాలిటిక్స్‌కు తెరలేపుతూ బ్యానర్లు ఏర్పాటు చేయడం సరికాదని,ఇందుకు 504,505 సెక్షన్లు వర్తిస్తాయని గుర్తు చేశారు.26ప్రభుత్వ పథకాలు తీసివేసి బడుగు,బలహీన వర్గాల పాలిట వెన్నుపోటు దారుడిగా చరిత్రలోనికి ఎక్కింది జగన్‌రెడ్డి కాదా? అని ప్రశ్నించారు.రాష్ట్రంలో కులాల మధ్య,పార్టీల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి జగన్ చలిమంట కాచుకుంటున్నాడని విమర్శించారు.గడిచిన 11నెలల కాలంలో రూ.8లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చామని,రానున్న రెండేళ్ళలో ఐదు లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.రూ.1200కోట్లతో రాష్ట్రంలో రహదారుల మరమ్మత్తులు చేపట్టడంతో పాటు డిఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 16,347ఉపాధ్యా పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు మంత్రి సుభాష్ తెలిపారు.ఈ సమావేశంలో అనంతపురం జిల్లాపార్టీ అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ పాల్గొన్నారు.

# ఏపి తెలంగాణల్లో విగార్డ్ నవదర్శన్ ప్రాజెక్టులు

**విజయవాడ, జూన్ 3, ప్రభాతవార్త :** ఏపి తెలంగాణల్లో పలు ప్రాజెక్టులను నవదర్శన్ పేరిట తాము చేపట్టినట్లు విగార్ సంస్థ ప్రతినిథులు డా రీనా మిథున్ చిట్టిలిప్పిలి తెలిపారు. 2024-25లో రు.1.23కోట్లతో విజయవాడ ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రిలో వున్న ప్రోస్థోడాంటిక్స్ విభాగానికి ప్రత్యేకమైన పరికరాలు అందించామన్నారు. తెలంగాణలో 958 మంది పిల్లలకు విద్య, వృత్తి శిక్షణ అందించి వారు స్వయం శక్తితో జీవితంలో ఎదిగేలా చేస్తున్నామన్నారు.

# పబ్లిక్‌హెల్త్ ఇంజనీర్ ఇన్‌ఛీఫ్ తో వినుకొండ భేటీ

**విజయవాడ, జూన్ 3, ప్రభాతవార్త :** సమర్ధ అధికారిగా పేర్గాంచిన పబ్లిక్‌హెల్త్ ఇంజనీర్ ఇన్‌ఛీఫ్ ఎం ప్రభాకరరావును తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో గెజెటెడ్ అధికారుల సంఘం రాష్ట్రాధ్యక్షుడు వినుకొండ రాజారావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా గెజెటెడ్ అధికారులకు సంబంధించిన పలు సమస్యలను చర్చించారు. ప్రభుత్వ నిర్ణయాలను కచ్చితంగా అమలు చేస్తున్న ప్రభాకరరావును వినుకొండ రాజారావు అభినందించారు.



# వెన్నుపోటు, గొడ్డలివేటు పేటెంట్ జగన్‌మోహన్‌రెడ్డిదే : గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

**పిడుగురాళ్ల, జూన్3, ప్రభాతవార్త:** వెన్నుపోటు, గొడ్డలివేటు పేటెంట్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కుంభకోనాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి జగన్ ముఠా ధర్నాల డ్రామా ఆడుతున్నారన్నారు. తొలి యేడాదిలో జగన్ ప్రభుత్వం 10 శాతం హామీలను కూడా అమలు చేయలేదన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి యేడాదిలోనే కూటమి ప్రభుత్వం 70 శాతం హామీలు అమలు చేసిందన్నారు. ఐదేళ్లలో జగన్ సర్కారు 85 శాతం హామీలను తుంగలో తొక్కారన్నారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన జింకా వెంకటనరసయ్య తన బెరైటీస్ మైన్లో జగన్ తాత రాజారెడ్డికి కొంత భాగస్వామ్యం కల్పిస్తే కృతజ్ఞత లేకుండా మైన్ ఓనర్‌ను హత్య చేసి ఆ మైన్‌ను రాజారెడ్డి కబ్జా చేశారని ఆరోపించారు. బీసీలకు వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యజమాని అయ్యారన్నారు. కాంగ్రెస్‌ను అడ్డం పెట్టుకొని లక్షల కోట్లు దోచుకొని ఆ పార్టీకి వైసీపీ వెన్నుపోటు పొడిచి స్థాపించారన్నారు. శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి శివకుమార్‌కు వెన్నుపోటు పొడిచార న్నారు. ఎత్తుకొని పెంచిన బాబాయిని గొడ్డలి వేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి జగన్ వెన్నుపోటు పొడిచారన్నారు. జగన్ ఆస్థి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకే వెన్నుపోడిచారన్నారు. మద్యపాన నిషేదంపై మాట తప్పి, మడమ తిప్పి విషపు రంగు నీళ్లను మద్యం పోసి జగన్ ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి వెన్నుపోటు పొడిచారన్నారు. మెగా డీఎస్సీ హామీపై మాటతప్పి యువతకు జగన్ వెన్నుపోటు పొడిచారన్నారు. అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదలకు, కార్మికులకు వెన్నుపోటు పొడిచారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్లించి జగన్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచారన్నారు. మొదటి నెలలోనే కూటమి ప్రభుత్వం రూ. 4 వేలు పించన్ పెంచి అమలు చేసిందన్నారు. నెలకు రూ. 2720 కోట్లు, యేడాదిలో రూ. 34 వేల కోట్లు పింఛన్‌కు ఖర్చు చేస్తున్నామన్నారు.మత్స్యకారుల ఉపాధిని దెబ్బతీసే 217 జీవో రద్దు చేశామన్నారు. మత్స్యకారుల సేవలో పథకం కింద రూ. 259 కోట్లు ఇప్పటికే అందజేశామన్నారు. నాయీ బ్రాహ్మణుల వేతనాలు రూ. 25 వేలకు పెంచామన్నారు. చేనేతలకు జీఎస్టీ ఎత్తివేశామన్నారు. పవర్‌లూమ్స్ 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. గీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులు కేటాయించా మన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమపాలలో చేస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అసలైన వెన్నుపోటు దారుడు జగన్‌మోహన్‌రెడ్డి అని, వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. జగన్ ముఠా చేసే దుష్పచరాలను తిప్పికొట్టి అభివృద్ధి సంక్షేమాన్ని నిలబెట్టాలని కోరుతున్నట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారంకు నరకాసుర వద జరిగి, సైకో ప్రభుత్వం పదవుల నుంచి దిగి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఎన్డీఏ ఏర్పడి సంవత్సరం అయిందన్నారు. ఆర్థిక వ్యవస్థ పతనానికి కారణమైన జగన్‌మోహన్‌రెడ్డి గద్దె దిగిన రోజు అన్నారు. అటువంటి రోజు పండుగ రోజు అన్నారు. వైసీపీ హయాంలో గంజాయి ముఠాను తయారు చేసి విద్యార్థులకు నేర్పించారన్నారు. తెనాలిలో గంజాయి తాగి కానిస్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తులను జగన్ పరామర్శించడం సిగ్గు చేటన్నారు. ఎన్డీయే శ్రేణులు బుధవారం నరకాసుర వధ పేరుతో ప్రెస్‌మీట్‌లు పెట్టడం, బాణాసంచా కాల్చడం, సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన నగరపాలక సంస్థ స్థాయి సంఘం

గుంటూరు కార్పొరేషన్,జూన్3,ప్రభాతవార్త : గుంటూరు నగరంలో వీధి కుక్కల జనన నియంత్రణకు ప్రత్యేకంగా ముగ్గురు వైద్యులను, నలుగురు సహాయకులను, డాగ్ క్యాచర్లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకోడానికి, నగరంలో సుమారు 51 కోట్ల రూపాయలతో పలు



డివిజన్లలో అభివృద్ధి పనులను నిర్వహించుటకు స్థాయిసంఘం ఆమోదం తెలిపిందని అధ్యక్షులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తెలిపారు. మంగళవారం స్థాయి సంఘం అధ్యక్షుల వారి ఛాంబర్ (మేయర్ ఛాంబర్) లో నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నగర పాలక సంస్థ స్థాయి సంఘ సమావేశం నిర్వహించి పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. సమావేశంలో నగరంలోని ఆయా డివిజన్లకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు మరియు నగర పాలక సంస్థ అధికారులు ప్రతిపాదించిన 143 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయి సంఘ సభ్యులు, నగర పాలక సంస్థ వివిధ విభాగాధిపతులతో విపులంగా చర్చించి ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా స్థాయి సంఘ అధ్యక్షులు,మేయర్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులను నగరంలోని శివారు ప్రాంతాలలో నగర పాలక సంస్థలో విలీనమైన గ్రామాలలో స్థానిక ప్రజాప్రతినిధుల ప్రతిపాదనలతో రోడ్లు,డ్రైన్లు,వీధి దీపాలు,త్రాగు నీటి పైపులైన్లు ఏర్పాటు వంటి పలు అభివృద్ధి పనులు చేయుటకు ఆమోదం తెలిపామన్నారు. గుంటూరు నగరంలో పార్టీలకతీతంగా ప్రజలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. నాజ్ సెంటర్ లోని షాపింగ్ కాంప్లెక్స్, స్వామి థియేటర్ వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్ మరియు ఆదివిత్యకాంప్లెక్స్ లోని షాపింగ్ కాంప్లెక్స్ లలో లీజు గడువు పూర్తైన షాపులకు నిబంధనల ప్రకారం రెన్యువల్ ను ఆమోదించడమైనది. ముఖ్యంగా గుంటూరు నగరంలో వీధి కుక్కల బెడద అధికంగా ఉండుట వలన వాటి జననాలను నియంత్రించుటకు, యాంటీ ర్యాబీస్ వ్యాక్సిన్ వేయుటకు అదనంగా ముగ్గురు పశువుల డాక్టర్లు, ఆపరేషన్ థియేటర్ సహాయకులను తీసుకొనుటకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలుపుట జరిగిందన్నారు. నగరంలోని కొన్ని శివారు ప్రాంతాలలో వీధి దీపాలు లేని చోట వాటిని ఏర్పాటు చేయుటకు ఆమోదం తెలిపామన్నారు. గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు నిర్వహించుటకు మరియు మౌలిక సదుపాయాలు మెరుగు పరచుటకు ఆమోదం తెలిపామని,ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నతాధికారుల పరిశీలనలో గుర్తించిన ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ల వారీగా ప్రాధాన్యత క్రమంలో సి.సి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణాలకు ఆమోదం తెలిపామన్నారు. ఈ సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, దాసరి లక్ష్మి దుర్గ, ముప్పవరపు భారతి, నగర పాలక సంస్థ యస్.ఈ నాగమల్లేశ్వర రావు, సి.యం.ఓ.హెచ్ డాక్టర్ అమృతం పాల్గొన్నారు.

## కందుల ప్రభాకరరావు భౌతిక కాయానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట,జూన్3,ప్రభాతవార్త: మండలం లోని కావూరు గ్రామానికి చెందిన మాజీ నీటి సంఘాల అధ్యక్షుడు కందుల పేరయ్య సోదరుని కుమారుడు కందుల ప్రభాకరరావు మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్థానిక



శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మంగళ వారం గ్రామానికి వెళ్లి ప్రభాకరరావు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామ ర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్‌మోహన్, మద్దూరి వీరారెడ్డి, కామినేని సాయిబాబు,కోడి హనుమంతరావు,మద్దాలి వెంకట ప్రసాద్, హరిగోపాలరావు, రాధాకృష్ణమూర్తి, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# కొండవీడు తెలుగువారి గొప్ప వారసత్వ సంపద : తులసి రెడ్డి

యడ్లపాడు, జూన్ 3, ప్రభాతవార్త : కొండవీడు కోటను తన జీవితంలో మొట్టమొదటి సారి సందర్శించానని, ఇది తెలుగు వారి గొప్ప



వారసత్వ సంపదని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అక్కడ ఉన్న చారిత్రక సంపదను ముఖ్యంగా కట్టడాలను భాషా సంస్కృతులను పరిరక్షించి భవిష్యత్ తరాలకు అందించవలసిన బాధ్యత మన అందరి మీద ఉందని మాజీ రాజ్యసభ సభ్యుడు తులసి రెడ్డి పేర్కొన్నారు. ఆయన కొండవీడు కోటను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొండవీడు కోట అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి కొండవీడు విశిష్టత వివరించారు. గతంలో ఎన్నడూ ఈ ప్రాంతాన్ని చూడలేదని, పుస్తకాలలో మాత్రమే చదివి, విన్నది తప్పితే ఇక్కడకు వచ్చిన తరువాత తన అభిప్రాయం పూర్తిగా మారిపోయిందన్నారు. నేను ఊహించిన దానికి ఇక్కడ ఉన్నది కొన్ని రెట్లు అధికంగా దీని ప్రభావం, వైభవము ఉన్నదని తెలిపారు. ఈ ప్రాంతం ఒకనాడు రాజకీయ కేంద్రంగా వెలసిల్లిందని, రెడ్డి రాజులు అద్దంకి నుండి రాజధాని కొండవీడుకు మార్చి సుమారు ఇప్పటి అవశేష ఆంధ్రప్రదేశ్‌ని వంద సంవత్సరాలు పరిపాలించారని తెలిపారు. ఇక్కడ ఎంతో మంది కవులు గ్రంథాలు రచించారని, వాటిలో సంస్కృత మరియు తెలుగు గ్రంథాలు ఉన్నాయన్నారు. కొండవీడు కోట గ్రామంలోని గోపీనాథ ఆలయాన్ని సందర్శించారు. రాష్ట్రం నుండే కాకుండా పక్క రాష్ట్రాల నుండి పర్యాటకులు వచ్చేవిధంగా ప్రభుత్వం అభివృద్ధిచేయాలన్నారు.

# జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

బాపట్ల,జూన్03,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన 5 నుంచి 18 ఏళ్లలోపు వయస్సు కలిగిన బాలల నుంచి జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ బాపట్ల, బాపట్ల జిల్లా వారు తెలిపారు. సామాజిక సేవ,సాంకేతిక పరిజ్ఞానం ,పర్యావరణం, విద్య, ధైర్య సాహసాలు, క్రీడలు, కళలు సాహిత్యం, సంస్కృతం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు వంటి అంశాల్లో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన బాలలు జులై 31 వ తేదీ లోపు అవార్డ్స్.జీవోవి.ఇన్ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తూ చేసుకోవాలని పేర్కొన్నారు. కేంద్ర కమిటీ ద్వారా ఎంపికైన బాలలకు రాష్ట్రపతి చేతుల మీదుగా ఆగస్టు 2025లో బహుమతితో పాటు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేస్తారని జె. వెంకట మురళి తెలిపారు

# ఐఐటీ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన ఎస్ఆర్ విద్యార్థులు

గుంటూరు విద్య,జూన్ 3,ప్రభాతవార్త : విద్యార్థుల ప్రతిభ,అధ్యాపకుల నైపుణ్యం మరియు కాలేజ్ యాజమాన్యం రూపొందించిన ప్రోగ్రామ్ల సమిష్టికలయికే జేఈఈలో తమ విద్యార్థులు అసాధారణ ర్యాంకులకు కారణమని ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ వరదారెడ్డి అన్నారు.ఐఐటీ జేఈఈ అడ్వాన్స్ 2025ఫలితాల్లో ఎస్ఆర్ జేఈఈ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.

ఆలిండియా స్థాయిలో వివిధ కేటగిరిల్లో ఎం.రవిచంద్రారెడ్డి (8వ ర్యాంకు), వి. నాగసిద్దార్థ (13వ ర్యాంకు), పి.సాత్విక్ (40వ ర్యాంకు), ఎ.అనుశ్రీ (47వ ర్యాంకు),బాణావత్ సాయి (68వ ర్యాంక్) వై.భరణిశంకర్ (90వ ర్యాంకు)



విద్యాసంస్థల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పత్రికా విలేకరుల సమావేశంలో డీజీఎం రమణ మరియు కోస్ ఇంచార్జ్ మాట్లాడుతూ అత్యంత నాణ్యత,విలువలతో కూడిన విద్యను సామాన్య విద్యార్థులకు అందే విధంగా చూడడం ద్వారానే ఎస్.ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు.ఆంధ్రా,తెలంగాణ మరియు కర్నాటక రాష్ట్రాల్లో ఉన్న ఎస్ఆర్ విద్యాసంస్థల్లోని విద్యార్థులలో గుంటూరు బ్రాంచి విద్యార్థులు ఉత్తమ ఫలితం సాధించారని చెప్పారు.ఫోకస్ ఫ్లస్ మరియు ఫోకస్ ప్రోగ్రామ్ల ద్వారా 10వ తరగతి వరకు సాధారణంగా ఉన్న విద్యార్థులను కూడా సాధించారని చెప్పారు.టి.తేజన్ ఉదవరెడ్డి గుంటూరు బ్రాంచ్ నుండి ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 662ర్యాంకు సాధించాడని చెప్పారు. ఇవే కాకుండా సుమారు 40మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ఐఐటీల్లో సీటు సంపాదించే ర్యాంకులు పొందా రన్నారు.మంచి ఫలితాలు సాధించిన ఎస్.ఆర్. విద్యాసంస్థల ప్రతిష్టను పెంచిన విద్యార్థులను మరియు అధ్యాపకులను డైరెక్టర్ సంతోష్‌రెడ్డి ,సీఈఓ సురేంద్రరెడ్డి, జి.ఎం. రాజేంద్రప్రసాద్ మరియు డీజీఎం గోవర్ధన్‌రెడ్డి అభినందించారు. విలేఖరుల సమావేశంలో జోనల్ ఇన్‌చార్జ్ పూర్ణచంద్రరావు, డీన్లు అప్పిరెడ్డి, అశోక్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ సురేష్, ఉదయ్ పాల్గొని విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

# వెన్నుపోటు దినోత్సవ ర్యాలీని జయప్రదం చేయండి

-వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, జూన్ 3,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కృతనిశ్చయంతో పనిచేస్తోందని, అందులో భాగంగా బుధ వారం ఉదయం జరిగే వెన్ను పోటు దినోత్సవ కార్యక్రమ ర్యాలీని జయప్రదం చేయా లని వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ కోరారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ఉదయం 10గంటలకు



ప్రారంభమయ్యే ర్యాలీలో నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నంలో భాగంగా కేసులను నమోదు చేయడం, పోలీసులతో బెదిరింపులకు పాల్పడడం వంటి కార్యక్రమాలు చేస్తోందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వానికి ప్రజలందరూ ఐక్యమత్యంతో ముందుకు వచ్చి నిరసన తెలియజేయాలన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త వెన్నుపోటు ర్యాలీలో పాల్గొని తమ నిరసనను తెలియజేయాలన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైకాపా పోరాటం చేస్తుందన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడి నుంచైన రేషన్ తీసుకునే వెసులుబాటు

కర్లపాలెం,జూన్03,ప్రభాతవార్త: రేషన్ కార్డు లబ్దిదారులు రాష్ట్ర పరిధిలో ఏ షాప్ నుంచి అయినా రేషన్ తీసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని ఆర్డిఓ గ్లోరియా తెలిపారు. మంగళవారం కర్లపాలెం గ్రామంలోని పాల కేంద్రం వద్ద ఉన్న రేషన్ షాపును ఆమె తనిఖీ చేశారు. అనంతరం లబ్దిదారులకు అందజేస్తున్న రేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి



నెల 15వ తేదీ వరకు రేషన్ అందజేయడం జరుగుతుందని లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం సాయంత్రం నిత్యవసర సరుకులు అందజేస్తారని ఆమె తెలిపారు. ఆమె వెంట తహసీల్దార్ సుందరమ్మ ఎంపీడీవో శ్రీనివాసరావు ఉన్నారు

# కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే ధర్నాల డ్రామా

మంగళగిరి, జూన్ 3, ప్రభాతవార్త : కుంభకోణాల నుంచి ప్రజా దృష్టి మళ్లించడానికే వైసిపి నాయకులు ధర్నాల డ్రామా మొదలుపెట్టారని గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు విమర్శించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ వెన్నుపోటు దినం కార్యక్రమం చేసే అర్హత జగన్ కు లేదన్నారు. శివకుమార్ స్థాపించిన వైసీపీ పార్టీని కబ్జా చేసి శివకుమార్‌కు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. ఆస్తికోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు అమలు చేసిన ప్రభుత్వం మరొకటి లేదన్నారు. సంక్షేమంఅభివృద్ధి సమపాలలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబునాయుడని, అసలైన వెన్నుపోటు దారుడు జగన్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. వెన్నుపోటు అంటూ ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందన్నారు. వైసీపీ పాలనలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను సీఎం చంద్రబాబు నాయుడు సరిచేస్తుంటే జగన్ వెన్నుపోటు దినం అనే కార్యక్రమాలకు పిలుపునివ్వడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ ముఠా దుష్ప్రచారాలు ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలన్నారు.



# రైతులకు విత్తనాలను ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయించాలి

వినుకొండ, జూన్3,ప్రభాతవార్త: రైతులకు విత్తనాలను ఎమ్మార్పీ ధరలకు మించి విక్రయిస్తే



షాపు యజమానులపై చర్యలు తీసుకుంటామని ఏడిఏ బి. రవిబాబు హెచ్చరించారు. మండల వ్యవసాయాధికారి జి. వరలక్ష్మితో కలిసి వినుకొండ పట్టణంలోని ట్రాన్స్‌పోర్ట్, విత్తన షాపులను మంగళవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాలకు అనధికారికంగా విత్తన ప్యాకింగ్‌లు వస్తే సమాచారం అందించాలన్నారు. విత్తన షాపుల్లో ఇన్వాయిస్లు, స్టాక్ రిజిస్టర్, బిల్ పుస్తకాలు తనిఖీలు చేశారు. గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవో నరేంద్ర, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ

నూజెండ్ల, జూన్3,ప్రభాతవార్త: మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల నందు పని చేస్తున్న మధ్యాహ్న భోజన నిర్వాహకులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం మండల కేంద్రమైన నూజెండ్ల జెడ్పీ స్కూల్ నందు మంగళవారం జరిగింది. మండల విద్యాశాఖాధికారి నల్లబోలు రవీంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వంటల పోటీలు నిర్వహించారు. ఎంఈవో



మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం శుచి, రుచికరమైన భోజనం తయారు చేసి పెట్టాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని చెప్పారు. వంట వండేటప్పుడు పొయ్యిలు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తగు సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పద్మావతి, సిఆర్ఎంటీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ 20. వేల రూపాయలు ప్రతి కౌలు రైతులకు ఇవ్వాలి

పెదనందిపాడు జూన్ 3, (ప్రభాతవార్త): అన్నదాత సుఖీభవ 20 వేల రూపాయలు ప్రతి కౌలు రైతుకు ఇవ్వాలని కోరుతూ మంగళవారం కాకుమాను తాహిశీల్దార్ కార్యాలయం లో ఆర్.ఐ. ప్రియదర్శిని కి ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం



నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్రం లో నూటికి 70 శాతం మంది కౌలు రైతులు పొలాలుసాగు చేస్తున్నారన్నారు.గత ప్రభుత్వం భూ యజమాని సంతకం ఉంటేనే కౌలు రైతు లు కార్డు ఇవ్వాలనే నిబంధన విధించడం తో అతి కొద్దిమందికి మాత్రమే కౌలు రైతులకు కార్డు లు అందాయని అన్నారు.దాంతో ప్రభుత్వ పథకాలు, బ్యాంకు లో పంట రుణాలు అందక కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు.ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న నేటి ప్రభుత్వ నాయకులు కూడా పాత చట్టాన్నే అమలు చేస్తున్నదన్నారు. కేంద్రంలో ఉన్న బి.జె.పి.ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించని ఖరాఖండిగా చెప్పింది న్నారు. దీంతో కేంద్రం ఇచ్చే ఆరు వేల రూపాయ లు కూడా కౌలు రైతులకు అందడం లేదన్నారు. నేటి ప్రభుత్వం కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ ఇస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టు కోవాలని అన్నారు.ఒసీ కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ ఇవ్వాలని కోరారు.భూ యజమాని సంతకం తొలగించి గ్రామ సభల ద్వారా కౌలు రైతులను గుర్తించి కార్డు లు ఇవ్వాల న్నారు.వాప్తవ సాగుదారుల పేరుతోనే ఈ క్రాప్ నమోదు చేయాలని కోరారు. ప్రతి పంటను ఈ క్రాప్ చేయాలన్నారు.కౌలు రైతులు, సాగుదార్లకు పంట రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాయకులు నల్లమోతు రాజేంద్ర, దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు పాల్గొన్నారు.

# కార్డు దొంగలున్నారు బాబోయ్


తాడేపల్లి,జూన్ 3,ప్రభాతవార్త : ఆదమరిస్తే డబ్బులు పోతాయి బాబోయ్..ఖాతాదారులు పిన్ నెంబర్లు జాగ్రత్త..కార్డుల మాయంలో కేటుగాడు..పిన్ చూస్తే కార్డు మాయం...తాజాగా బయటపడ్డ ఏటిఎం కార్డు దొంగతనంలో ఎన్ని చేసి ఉంటాడో..ఉండవల్లి సెంటర్ ఏటిఎంలో ఒక వృద్ధురాలి వద్దకార్డు మారుస్తున్న సమయంలో దొంగను పట్టుకున్న బ్యాంక్ సిబ్బంది. చాకచక్యంగా ఏటిఎంలో డబ్బులు తీయడం రాని వారే టార్గెట్..వృద్ధులు పిల్లలు కనబడితే ఆ దొంగకు పండగే వందల నకిలీ కార్డు దొంగతనంతో జరిగేవని..ఏటిఎం సెంటర్ల వద్ద సెక్యూరిటీ గార్డు లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి.ఇప్పటికైనా పోలీసులు బ్యాంక్ అధికారులు స్పందించాలని సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని ఆయా బ్యాంక్ ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు.ఏటిఎం కార్డు దొంగను బ్యాంక్ సిబ్బంది తాడేపల్లి పోలీసులకు అప్పగించారు.



# మధ్యాహ్న... 

# కాకుమాను మండల గ్రామాల్లో పొగాకు మండలను పరిశీలించిన రైతు సంఘం నాయకులు

పెదనందిపాడు జూన్ 3 (ప్రభాతవార్త ) : జూన్ 5 న గుంటూరు లోని జి.పి.ఎ.కార్యాలయం వద్ద జరిగే పొగాకు రైతుల ధర్నా ని జయప్రదం చేయమని కాకుమాను మండలం లోని పలు



గ్రామాలలో రైతు సంఘం నాయకులు కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. పొగాకు కంపెనీల యాజమాన్యాలను నిలదీసేందుకు జూన్ 5 న గుంటూరు లోని జి.పి.ఎ. కార్యాలయం ముందు జరిగే ధర్నాలో రైతులు పాల్గొనాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామారావు కోరారు.మంగళవారం కాకుమాను మండలం లోని పెద్దివారిపాలెం, కొమ్మూరు గ్రామాలలో రైతు సంఘం నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు, నల్లమోతు రాజేంద్ర, కన్నెగంటి చంద్రరావు లతో కలసి రామారావు ప్రచారం నిర్వహించారు. నల్ల బర్లీ పొగాకు వేయమని రైతులను ప్రోత్సహించిన జి.పి.ఎ.కంపెనీతో పాటు ఇతర కంపెనీలు మోహం చాటేశాయని , ఇది దారు ణమని అన్నారు.మే 24 న ఆరుగురు మంత్రుల కమిటీ చర్చలలో మొదటి రకం 12 వేలు ,రెండవ రకం 5 వేలు తగ్గకుండా కొంటామని ఒప్పుకుని నేడుమాటమారుస్తున్నారన్నారు.ఇప్పటికే ముగ్గురు రైతులు ఆత్మహత్య లకు పాల్పడగా ఇద్దరు రైతులు చనిపోయారని అన్నారు.అప్పుల వాళ్ళు నిలదీస్తున్నారని వారికి సమాధానం చెప్పలేక రైతు విలవిలలాడుతున్నారన్నారు. ఈ పరిస్థి తులలో కంపెనీల యాజమాన్యాలను నిలదీసేందు కు జూన్5 వ తేదీ న గుంటూరు రింగ్ రోడ్డు లో విద్యానగర్ 3 వ లైన్ లో ఉన్న జి.పి.ఎ. కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ ధర్నాలో రైతులు, కౌలు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# కిరణ్ మృతి పార్టీకి తీరనిలోటు

-వైకాపా మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఆదిశేషు

పొన్నూరు, జూన్ 3,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మోపర్తి కిరణ్ మృతి పార్టీకి తీరని లోటని వైకాపా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు రుద్రపాటి ఆదిశేషు అన్నారు. మోపర్తి కిరణ్ క్రమశిక్షణ గల కార్యకర్తగా, పార్టీకి వీర విధేయుడిగా పనిచేశారన్నారు. కిరణ్ మృతి వాలా బాధకరమన్నారు. కిరణ్ కుటుంబానికి పార్టీ అన్ని



విధాలుగా అండగా ఉంటుందని ఆదిశేషు చెప్పారు. ఈ సందర్భంగా మట్టి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు కిరణ్ కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వైకాపా ఎస్సీసెల్ నాయకుడు దేవరకొండ గోపి, గ్రామస్తులున్నారు.

# ఆధునిక తెలుగు కవిత్వంలో మహాప్రస్థానం స్థానం చారిత్రాత్మకమైంది

గుంటూరు కల్చరల్, జూన్ 3,ప్రభాతవార్త : ఆధునిక తెలుగు కవిత్వంలో మహాప్రస్థానం స్థానం చారిత్రాత్మకమైందేకాదు, చారిత్రాత్మకమైంది కూడా అని మహాప్రస్థానం కవితలు,తెలుగు సమాజంలో ప్రకంపనలు సృష్టించాయని అభ్యుదయ కవిత్వానికి బలమైన పునాది వేశాయని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కవులు, సాహితీ వేత్తలు,వివిధ రంగాల ప్రముఖులు అభిప్రాయ పడ్డారు.మహా ప్రస్థానం పుస్తకం ప్రచురించి 75ఏళ్ళు పూర్తయిన సందర్భంగా అవగాహన సంస్థ సభ్యులు శ్రీశ్రీకి నివాళులర్పించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో



మహాకవి శ్రీశ్రీ తో సన్నిహితంగా మెలిగిన విశాలాంధ్ర మాజీ జనరల్ మేనేజర్ గూడవల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ 1933-47 సంవత్సరాల మధ్యకాలం నాటి సామాజిక పరిస్థితులే మహాప్రస్థాన గేయాలు గా శ్రీశ్రీ కలం నుండి పుట్టుకొచ్చాయన్నారు. శ్రీశ్రీ అభిమాని విశ్రాంత ఇంజనీర్ ఎస్.సదాశివమ్ మాట్లాడుతూ మహాప్రస్థానం కావ్యస్థానం వెన్ను దెబ్బలేదని నిశ్చంకోచంగా చెప్పవచ్చన్నారు.కార్యక్రమంలో కవులు భాగ్యలక్ష్మీ,జముద్గ్ని,గాయకులు రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు.

# వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్

పొన్నూరు, జూన్ 3,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చింది. అందులో భాగంగా గత ప్రభుత్వం ఎండియు ఆపరేటర్ల ద్వారా ఇంటింటికి రేషన్ అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. ఎండియు వాహనాల ద్వారా రేషన్ పంపిణీలో అవకతవకలు జరుగుతున్నాయని, ఇంకా ఇతర సమస్యలతో ఎండియు వ్యవస్థను రద్దు చేసింది. దీంతో ఈ నెల ఒకటో తేదీ నుంచి రేషన్ షాపుల వద్దే డీలర్ల సహాయంతో రేషన్‌ను పంపిణీ చేస్తుంది. కూటమి ప్రభుత్వం వికలాంగులకు, వయసు మీరిన కార్డుదారులకు ఇంటి వద్దకే రేషన్ తీసుకెళ్లి ఇవ్వాలని ఆదేశాలు ఇవ్వడంతో డీలర్లు వారి పరిధిలో వికలాంగులకు, వయసు మీరిన వారికి ఇంటికే రేషన్ తీసుకెళ్లి



ఇస్తున్నారు. అందులో భాగంగా పాత పొన్నూరు కొమ్మినేని రాంబాబు రేషన్ షాపుల పరిధిలోని వికలాంగులకు, వయసుమీరిన వారికి రాంబాబు స్వయంగా వారి ఇంటికే రేషన్ తీసుకెళ్లి అందజేస్తున్నారు. ఈ సందర్భంగా రాంబాబు సేవలను వికలాంగులు, వయసుమీరిన వృద్ధులు కొనియాడుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలను పక్కాగా పాటిస్తున్నామని డీలర్ రాంబాబు చెప్పారు

# 8న జీవ ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమం

పొన్నూరు, జూన్ 3,ప్రభాతవార్త: శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 8వ తేదీ ఉదయం 7.58గంటలకు జీవధ్వజ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ మంగళవారం తెలిపారు. ప్రతిష్ఠామహోత్సవ సందర్భంగా 7వ తేదీన ఉదయం 8గంటలకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచన, వాస్తుహోమం, వాస్తుబలి, అఖండ దీపస్థాపన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సాయంత్రం 4గంటలకు అంకురారోపణ, ప్రధానమండ పారాధన, ప్రధానహోమములు ధ్వాన్యాదివాసం, పుష్పశయ్యాదివాసము కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 8వ తేదీ ఉదయం 6గంటలకు నిత్యవిధి కార్యక్రమాలు 7.58గంటలకు జీవధ్వజ ప్రతిష్ఠాకార్యక్రమం జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 12గంటల నుంచి అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సర్వస్థల పట్టణ పురప్రజలు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కారుమూరి ప్రకాష్ కోరారు.

# జనజీవితంలో అభివృద్ధిని కబళిస్తున్న అవినీతిని అంతమొందించాలి

గుంటూరు కల్చరల్,జూన్ 3,ప్రభాతవార్త : ఆనందకరమైన,ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమైన వనరులు,అవకాశాలు,న్యాయం వంటి వాటిని సామాన్య జనానికి అందులేకుండా చేస్తున్న అభివృద్ధిని కబళిస్తున్న అవినీతి రక్కసిని అంతమొందించాలని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయపడ్డారు. చర్చలో సీనియర్ అధ్యాపకులు సిహెచ్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ అవినీతి నిరోధక చట్టాల దారుణ వైఫల్యానికి ప్రతీకలుగా లంచావతారులు ప్రతిచోటా విజృంభిస్తూనే ఉన్నారని,సామాజిక న్యాయ సాధనలో ప్రధాన అవరోధమవుతున్న అవినీతిని అరికట్టడంలో కఠినంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు పదేపదే చెబుతున్నా ఆ దిశగా ప్రభుత్వాలు చేస్తుంది దాదాపు శూన్యమన్నారు...జీవన సంధ్య అధ్యక్షుడు కృష్ణారావు మాట్లాడుతూ రాజకీయ నాయకులు ప్రైవేటు వ్యక్తులు కలిసి చేసే దోపిడీలనే నాడు నీకెడి పద్దతిలో ప్రభుత్వ యంత్రాంగం చేతులు కలుపుతుందన్నారు.చర్చలో సీనియర్ సిటిజన్స్ ఫోరం



# వైకాపా నాయకులు తీరు మార్చుకోవాలి : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ హితవు

**నరసరావుపేట, జూన్ 3 ప్రభాతవార్త :** వైఎస్సార్‌సీపీ తన తీరు మార్చుకోవాలని ప్రజలు ఛీకొట్టినా ఆ పార్టీ నాయకులలో మార్పు రావడం లేదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన



మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రితో పాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఇష్టానుసారంగా వ్యవహరించడం మానుకోలేదన్నారు. అమరావతికి, పోలవరానికి, మూడు రాజధానులకు వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇదే విధంగా కొనసాగిస్తే వారికి వచ్చే ఎన్నికల్లో ఆ 11 సీట్లు కూడా ఇవ్వరన్నారు. వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహించడం సిగ్గుచేటన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును ఎగతాళి చేస్తారా అని ప్రశ్నించారు. వైకాపా పాలనలో కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా ఇవ్వలేదన్నారు. గతంలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే దాడులు చేశారన్నారు. ప్రస్తుత పాలనలో ప్రజలు ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం నామినేషన్ సైతం వేయనివ్వలేదని గుర్తు చేశారు. అక్రమంగా భూములు కాజేశారని, అన్ని ప్రభుత్వశాఖలలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకే ఇటువంటి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. వెన్నుపోట్లకు పేటెంట్ హక్కు వైకాపాదేనని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విమర్శించారు. విలేకర్ల సమావేశంలో పార్టీ నాయకులు కపలవాయి విజయ్‌కుమార్, బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, జనసేన నాయకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# కొత్తగొల్లపాలెం, చిన్నగంజాం మండలం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : బాపట్లజిల్లా కలెక్టర్

**బాపట్ల, జూన్3, ప్రభాతవార్త:** కొత్తగొల్లపాలెం, చిన్నగంజాం మండలం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీక్షణ సమావేశ మందిరంలో అభివృద్ధి పనులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటవ తేదీన నిర్వహించిన పి4 కార్యక్రమంలో భాగంగా ఎంపిక కాబడిన చిన్నగంజాం మండలంలోని కొత్తగొల్లపాలెం గ్రామం నకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఆ గ్రామంలో ప్రజలు కోరిన సదుపాయాల గురించి వాటి పురోగతిపై ఆయన అధికారులను ఆరా తీశారు. గృహ నిర్మాణాల కొరకు 42 మంది, ఇళ్ల స్థలాల కొరకు 13 మంది దరఖాస్తు చేసుకున్నారని వారికి పొజిషన్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అందజేయడమైనదని చిన్నగంజాం తహసిల్దార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేశామని గృహ నిర్మాణ సంస్థ అధికారి



జిల్లా కలెక్టర్ కు వివరించారు. గ్రామంలో 17 మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు అందాయని వాటిలో 2 పూర్తి చేయడమైనదని, మిగిలిన పనులు జరుగుచున్నాయని, 304 ట్యాప్ కనెక్షన్లను జలజీవన్ మిషన్ పథకం ద్వారా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడమైనదని, గ్రామంలో 131 సోక్ పిట్స్ మంజూరైనాయని, ఆ పనులన్నీ జరుగుతున్నాయని ఆర్ డబ్ల్యు ఎస్. ఈ కలెక్టర్ కు వివరించారు. గ్రామంలో 4.48 కిలోమీటర్ల అంతర్గత సిమెంట్ రోడ్లు, బీటీ రోడ్లు కొరకు నిధులు మంజూరైనాయని, ఈ పనులను త్వరలో ప్రారంభిస్తామని పంచాయతీరాజ్ ఎస్. ఈ జిల్లా కలెక్టర్ కు వివరించారు. పర్చూరు నియోజకవర్గంలో ఆరు విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలకి 25 కోట్లు ఖర్చు అవుతుందని వీటికి సంబంధించి ప్రతిపాదనలు సమర్పించడమైనదని ఏపీ ఎస్పీడీసీఎల్ ఈఈ కలెక్టర్ కు వివరించారు. 5 కుటుంబాలు రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్నారని వాటికి సంబంధించి మంజూరుకు చర్యలు తీసుకోవడమైనదని పౌర సరఫరా శాఖ అధికారి కలెక్టర్ కు వివరించారు. బాపట్ల పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవన పనులు ఈ నెలాఖరు నాటికి పూర్తి అవుతాయని సర్వ శిక్ష అభియాన్ అధికారి కలెక్టర్ కు వివరించారు. కొత్త గొల్లపాలెం అభివృద్ధి పనులను అధికారులందరూ చిత్తశుద్ధితో పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, గృహ నిర్మాణ సంస్థ అధికారి వెంకటేశ్వరరావు, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్. ఈ అనంతరాజు, పిడి డ్వామా విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, ఏపీ సీపీడీసీఎల్ ఈఈ మల్లిఖార్జున రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దెబోరా, చిన్నగంజాం తహసిల్దార్ ప్రభాకర్, వీక్షణ సమావేశం ద్వారా సర్వ శిక్ష అభియాన్ అధికారి నాగిరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ జూనియర్ కాలేజి బ్రాంచిని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, జూన్3, ప్రభాతవార్త:** పట్టణంలోని గాంధిపేట నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ఆర్ఐ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి జూనియర్



కాలేజీ బ్రాంచ్‌ను మంగళవారం మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని వారిని అభినందించారు. ప్రత్తిపాటితో పాటు టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, నెల్లూరి సదాశివరావు, తుపాకుల అప్పారావు, పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, ముల్లా కరిముల్లా, ఎన్ఆర్ఐ ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## 21వ వార్డు తెదేపా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి


**చిలకలూరిపేట, జూన్3, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో బాగంగా పట్టణంలోని 21వ వార్డు టిడిపి నూతన కార్యవర్గ



సభ్యుల ఎన్నిక జరిగింది. అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులుగా కొత్తూరి హరికృష్ణ (సిల్వర్‌హరి), కట్టాబట్టుల శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. మంగళవారం నూతన కార్యవర్గ సభ్యులు మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులను ప్రత్తిపాటి అభినందించి పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, ప్రజల సమస్యలపై ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేసి పార్టీకి మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 21వ వార్డు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాత గవర్నమెంట్ ఆసుపత్రి స్థలంలో ప్రభుత్వ చిన్నపిల్లల ఆసుపత్రిని నిర్మించాలి


**చిలకలూరిపేట, జూన్3, ప్రభాతవార్త:** పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రక్కనే ఉన్న పాత గవర్నమెంట్ ఆసుపత్రి స్థలంలో ప్రభుత్వ చిన్నపిల్లల ఆసుపత్రిని నిర్మించాలని చిన్నపిల్లల హస్పిటల్ కమిటి సభ్యులు



కోరారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటిని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందించారు. ఆ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలో చిన్నపిల్లల ఆసుపత్రి అవసరం ఉందని, ఇది నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ విషయంపై శాసనసభ్యులు ప్రత్తిపాటి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. వినతిపత్రం అందించినవారిలో కమిటి గౌరవాధ్యక్షులు షేక్ జమాల్‌భాషా, అధ్యక్షులు చేవూరి కృష్ణమూర్తి, కార్యదర్శి నాయుడు శివకుమార్, కమిటి నాయకులు పేలూరి రామారావు, నాగభైరు రామసుబ్బాయమ్మ, న్యాయవాది, లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర నాయకుడు మాదాసు భానుప్రసాద్, రిటైర్ట్ ఎక్సైజ్ సిఐ గోరంట్ల నారాయణ యాదవ్, ఆర్యవైశ్య సంఘం పల్నాడు జిల్లా నాయకుడు కొప్పురావూరి నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్ట్ దారా బుచ్చిబాబు, ఏ వీరాంజనేయులు, సిపిఐ నాయకుడు బొంతా భగత్‌సింగ్ తదితరులు పాల్గొని వినతిపత్రం అందించారు.

## దేశంలోనే పార్టీ కార్యకర్తల బాగోగులు గురించి ఆలోచించే పార్టీ జనసేన పార్టీ : తోట రాజారమేష్

**చిలకలూరిపేట, జూన్3, ప్రభాతవార్త:** నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రీయాశీలక సభ్యుడు గజ్జ శ్రీకాంత్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాగా శ్రీకాంత్ జనసేన పార్టీ క్రీయాశీలక సభ్యుడిగా నమోదు అయి ఉండటం వల్ల పార్టీ నుండి రూ 5 లక్షల చెక్కును సోమవారం మంగళగిరి ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హల్‌లో జరిగిన



కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె నాగబాబు శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు అందచేశారు. మంగళవారం శ్రీకాంత్ కుటుంబసభ్యులు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా రాజారమేష్ మాట్లాడుతూ దేశంలోనే రాజకీయ పార్టీల కార్యకర్తల బాగోగులు గురించి ఆలోచించే పార్టీ జనసేన పార్టీ అని అన్నారు. కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండలనేని చరణ్‌తేజ, జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, పఠాన్ ఖాదర్‌భాషా, పి హనుమంతురావు, శరత్‌సాయి పాల్గొన్నారు.

## మలేరియా నివారణ మాసోత్సవ అవగాహన ర్యాలీ

**రాజుపాలెం, జూన్ 3 ప్రభాతవార్త :** రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మంగళవారం రాజుపాలెం గ్రామంలో మలేరియా నివారణ మాసోత్సవ అవగాహన ర్యాలీని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ గీతాంజలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గీతాంజలి మాట్లాడుతూ వర్షాలు పడుతున్న తరుణంలో ఇంటి పరిసరాలను ప్రజలు



పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలను వాడాలన్నారు. నీటి నిల్వలపై మూతలు పెట్టుకోవాలని, ఇంటి చుట్టుపక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమో చూసి వాటిని తొలగించడం, నీటి నిల్వ ఉండే తొట్టెలు, డబ్బాలు వంటి వాటిపై మూతలు ఉంచండి అనే సమాచారాన్ని ప్రజలకు ఆరోగ్య సిబ్బందిచే అవగాహన కల్పిస్తే మలేరియా రాకుండా నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పాల్ రవి, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఆశా నోడల్ అధికారి సురేష్, ఆరోగ్య పర్యవేక్షకులు, ప్రత్తి జీవన్‌రావు, స్టాఫ్ నర్సు సౌజన్య, చందన, ల్యాబ్ టెక్నీషియన్ రమాదేవి, ఫార్మసిస్ట్ శివ, ఏఎన్ఎంలు కమల, రాజ్యలక్ష్మి, లక్ష్మి తిరుపతమ్మ, నాగమణి, శారదా, ఆశా కార్యకర్తలు సుజాత, పద్మ, రాధా, ప్రసన్న, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణలో ఉన్న డ్రైవర్లకు మెళకువలు

**నరసరావుపేట, జూన్ 3 ప్రభాతవార్త :** ఏపిఎస్ ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణలో ఉన్న డ్రైవర్లకు అశోక్ లైల్యాండ్ ప్రతినిధులు మురళీకృష్ణ పలు సూచనలు చేశారు. జిల్లాలోని ఆర్టీసీ డ్రైవర్లకు బిఎస్-6




వాహనాలపై అవగాహన కల్పించి కెఎంపిఎల్ ఏ విధంగా సాధించవచ్చో తెలియజేశారు. పల్నాడు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. మధు మాట్లాడుతూ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణలో ఉన్న వారికి పలు మెళకువలను తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. డిపో మేనేజర్ బి. శ్రీనివాసరావు, సూపర్‌వైజర్లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

## లూపస్ వ్యాధి వలన అనర్థాలు : డాక్టర్ మన్నే దివ్య

**నరసరావుపేట, జూన్ 3 ప్రభాతవార్త :** లూపస్ వ్యాధి వలన ఆరోగ్యపరంగా అనేక అనర్థాలు ఉన్నాయని దివ్య రూమటాలజీ సెంటర్ వైద్యులు డాక్టర్ మన్నే దివ్య తెలియజేశారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ శరీరంపై శీతాకోకచిలుక వంటి దద్దుర్లు, ముక్కు ప్రక్కన ఇరువైపులా ఎర్రటి మచ్చలు రావడం, జుట్టు రాలడం, తలనొప్పి, అధిక జ్వరం వంటివి ప్రాథమిక లక్షణాలు అని తెలియజేశారు. నోటిలో, ముక్కులో అల్సర్లు, ఊపిరితిత్తుల సమస్యలు గుండె సమస్యలు, కండరాల వాపు, పొత్తి కడుపు నొప్పి, మూత్రంలో ప్రొటీన్ పోవడం, రక్తహీనత, కండరాళ్ళు, జాయింట్‌లలో నొప్పి, జాయింట్‌ల వాపు వంటివి ప్రమాదకరమైన లక్షణాలు అన్నారు. అదే విధంగా శరీరంపై యర్రటి ర్యాషెస్ రావడం, తరచూ నోట్లో అల్సర్లు, దవడ వాపు, కళ్ళు మంటలు, నోరు పొడిబారడం వంటివి కనిపిస్తే తప్పనిసరిగా చికిత్స తీసుకోవాలని తెలిపారు. దివ్య రూమటాలజీ సెంటర్‌లో ఇటువంటి అనారోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని డాక్టర్ దివ్య తెలియజేశారు.



## ఉద్యోగాలు సాధించిన ఎన్ఇసి విద్యార్థులు

**నరసరావుపేట, జూన్ 3 ప్రభాతవార్త :** కాగ్నిజెంట్ సిటిఎస్‌లో నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 42 మంది విద్యార్థులు ఉద్యోగాలను సాధించారు. ప్రముఖ బహుళజాతి సంస్థ నిర్వహించిన



ప్రాంగణ ఎంపికల్లో భారీ సంఖ్యలో తమ విద్యార్థులు ఉద్యోగాలను సాధించడం పట్ల ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, సెక్రటరీ మిట్టపల్లి రమేష్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ సంస్థ కాగ్నిజెంట్ నిర్వహించిన ఫేజ్-1 ద్వారా 37 మంది, ఫేజ్-2 ద్వారా 42 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. మొత్తం 79 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. తమ కళాశాలలో రెండవ సంవత్సరం నుండే విద్యార్థులకు ఉద్యోగాలకు అవసరమైన ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ విజయం సాధ్యమైందని ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఉపాధికల్పన అధికారి ఉమాశంకర్ పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో విద్యుత్తు సరఫరా నిలిపివేయు ప్రాంతాలు

చిలకలూరిపేటటౌన్, జూన్3, ప్రభాతవార్త: పట్టణంలో విద్యుత్ లైన్ల మరమ్మత్తులు మరియు ట్రీ కటింగ్ కారణంగా టౌన్2 పరిధిలోని సిఆర్ కాలనీ 1,2 లైన్లు, ఓల్డ్ బ్యారన్ నగర్, ఏఎంజి డొంక, ధనలక్ష్మీ గెస్ట్‌హౌస్, కుమ్మరికాలనీ ప్రాంతములలో ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 2 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ డిఈఈ ఆర్ అశోక్‌కుమార్ తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదే

**మాచర్ల, జూన్ 3 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు మాచర్ల పట్టణంలోని శ్రీసత్యసాయి విద్యావిహార్‌లో మంగళవారం జరిగాయి. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సుజాత, గీత ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు అందజేశారు. నేటితరం విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలన్నారు. ఆధ్యాత్మికత, మానవతా విలువలు లేని విద్య ఎడారిలో ఒయాసిస్ వంటిదని సత్యసాయి బాబా అన్నట్లు తెలిపారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులపై ఉందన్నారు. కార్యక్రమంలో సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అక్కినేని అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనరు జక్కా శ్రీనివాసరావు, పాఠశాల ప్రిన్సిపల్ వై. రమాదేవి, వైస్ ప్రిన్సిపల్ మధురవాణి, పాఠశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## నేడు అనుపులో యోగాంధ్ర

**మాచర్ల, జూన్ 3 ప్రభాతవార్త:** యోగాంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా మాచర్ల మండలం అనుపులో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు, జిల్లా రెవెన్యూ అధికారి, గురజాల ఆర్డీవోలు హాజరవుతారన్నారు. బుధవారం ఉదయం 6.30 గంటలకు అనుపులో యోగా కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొంటారని తెలిపారు.



## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కారంపూడి, జూన్ 3 ప్రభాతవార్త: గురజాల సబ్ డివిజన్ పరిధిలోని కారంపూడి మండల విద్యుత్తు సబ్ స్టేషన్ మరమ్మతుల కోసం బుధవారం విద్యుత్తును నిలిపివేస్తున్నట్లు విద్యుత్తు శాఖ ఏఈఈ గొల్లపల్లి వీరాంజనేయులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. కారంపూడి మండలంలోని నరమాలపాడు, మిరియాల, ఒప్పిచర్ల, చింతపల్లి గ్రామాల్లో విద్యుత్తు వినియోగదారులు సహకరించాలన్నారు.



## మానవత్వం చాటుకుంటున్న పంచాయతీరాజ్ డీఈ

కారంపూడి, జూన్ 3 ప్రభాతవార్త: నిరుపేదల పక్షపాతిగా ఉంటూ మానవత్వాన్ని చాటు



కుంటున్న వ్యక్తి పంచాయతీరాజ్ డీఈ పిల్లి విభీషణ్ కారంపూడికి చెందిన విభీషణ్ తన తల్లిదండ్రుల పేరుతో ప్రతినెలా తన జీతం నుంచి కొంత పేదలకు బియ్యం, నగదు అందజేస్తు న్నారు. గత 15 సంవత్సరాల నుంచి ప్రభుత్వం అందిస్తున్న పింఛనుకు అదనంగా కొంత నగదు కారంపూడిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన కొందరికి, మాచరన్ల పట్టణంలోని లెప్రసీ కాలనీకి చెందిన కొందరికి బియ్యం ఆర్థిక సహాయం అందిస్తూ మానవత్వం చాటుకుంటున్నాడు. తన మానవత్వాన్ని పలువురు అభినందిస్తున్నారు.

## మోడల్‌స్కూల్‌లో మౌళిక వసతులు : ఎంఈవో సాల్మన్‌రాజు

**కొల్లిపర, జూన్ 3 ప్రభాతవార్త:** మోడల్‌స్కూల్‌లో అనేక మౌళికవసతులు కల్పించనున్నట్లు ఎంఈవో సాల్మన్‌రాజు అన్నారు. మంగళవారం స్థానిక విద్యాభవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్‌స్కూల్‌లో చేర్పించాలన్నారు. స్కూల్స్ ఈ నెల 12 వ తేదీ నుండి మరల ప్రారంభంకానున్నాయన్నారు. మండలంలో మున్నంగి, వల్లభాపురం, కొల్లిపర గ్రామాల్లో 3 ప్రాధమిక పాఠశాలలను మోడల్‌స్కూల్స్‌గా ఎంపిక చేయటం జరిగిందన్నారు. మోడల్‌స్కూల్‌లో చేరిన విద్యార్థులకు సంభందించిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగులు ఇవ్వనున్నట్లు చెప్పారు. సమావేశంలో సీఆర్పీలు పిడపర్తి రమేష్‌బాబు, వి. మురళి, అలేఖ్య, స్వరూపరాణి, సురేష్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



## రుణాలను చెల్లించండి...మరలా రుణం పొందండి : డీఆర్‌డీప ఏపిఎం రమాదేవి

**కొల్లిపర, జూన్ 3 ప్రభాతవార్త:** డ్వాక్రా మహిళలు బ్యాంకులలో తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లిస్తే



మరలా రుణాన్ని పొందటానికి అవకాశం ఉందని డీఆర్‌డీఏ ఏపిఎం రమాదేవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చివలూరు, కొల్లిపర గ్రామాల్లో పొదుపు సంఘాల సభ్యులకు అమె సమీక్షా సమావేశం నిర్వహించి బ్యాంకు రుణాలపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే సద్వినియోగం చుకుని ఆర్థిక సరిస్థితిని మెరుగుపర్చుకోవాల న్నారు. సమావేశంలో సీసీలు విజయకుమార్, మధు, పూర్ణయ్య, ఎమ్ఎస్ఏ సీతామహాలక్ష్మీ పాల్గొన్నారు.

## ఏపీజీఈఏ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ఉద్యోగులందరూ హాజరుకావాలి

- ఏపీజీఈఏ దుగ్గిరాల యూనిట్ అద్యక్షులు బాలచంద్రమౌళి

**కొల్లిపర, జూన్ 3 ప్రభాతవార్త:** ఈ నెల 5 వ తేదీన విజయవాడ బందర్‌రోడ్డులోని ఎస్ఎస్ కన్వెన్షన్ హాలు జరగనున్న ఏపీజీఈఏ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ఉద్యోగులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని ఏపీజీఈఏ దుగ్గిరాల యూనిట్ అద్యక్షులు అందె బాలచంద్రమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏపీజీఈఏ సంఘ నాయకులు గోడపత్రికను విడుదల చేసారు. ఈ సందర్భంగా బాలచంద్రమౌళి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షన్‌ల గురించి చర్చించటంతో పాటు ఉద్యోగస్తులు, కార్మిక పెన్షనర్ల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు చెప్పారు. సమావేశంలో సబ్‌రిజిస్టర్ ఆదినారాయణరెడ్డి, పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి, ఎస్ఓ మనోహర్‌రెడ్డి, ఈవోపిఆర్‌డి భార్గవ్, దుగ్గిరాల యూనిట్ ఉపాద్యక్షులు గుంటూరు పూర్ణచంద్రప్రసాద్, షేక్ మీరావలి తదితరులు పాల్గొన్నారు.



## పోలీసులు విస్తృత తనిఖీలు

**నరసరావుపేట క్రైం, జూన్ 3 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ళలో పోలీసులు విస్తృత తనిఖీలను మంగళవారం చేపట్టారు. వన్‌టౌన్ సి.ఐ. విజయ్‌చరణ్, ఎస్.ఐ. అరుణారెడ్డి, వారి సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. సి.ఐ. విజయ్‌చరణ్ మాట్లాడుతూ



విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా తనిఖీలు జరిగాయన్నారు. చట్టవిరుద్ధ చర్యలను నిరోధించడమే లక్ష్యమన్నారు. ట్రాఫిక్ నియమాలను సమర్ధవంతంగా అమలు చేస్తా మన్నారు. వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడం, నెంబర్ ప్లేట్లు, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి అంశాలపై తనిఖీలు చేయడం జరిగింద న్నారు. తనిఖీలకు సంబంధించి ప్రజలు సహకారం అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## గ్యాంగ్ రేప్, హత్య కేసులో జీవితఖైదు, జరిమానా

**నరసరావుపేట క్రైం, జూన్ 3 ప్రభాతవార్త :** గ్యాంగ్ రేప్, హత్య కేసుకు సంబంధించి నిందితులకు జీవితఖైదు, రూ.20 వేలు జరిమానాను న్యాయస్థానం విధించింది. నిందితులు శీలం అంజి, సావిటి చిన్నఅంజి, శీలం బైస్వామి అనే ముగ్గురిని పోలీసులు సాక్ష్యాలతో కోర్టులో హాజరరుపరిచారు. న్యాయమూర్తి కె.నీలిమ 20 ఏళ్ళ పాటు జైలుశిక్ష, రూ.20 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. 2022 సెప్టెంబర్ 16వతేదీ రాత్రి మృతురాలు రమావత్ నీలావతి కనిపించకుండా పోయింది. భర్త లస్కర్ నాయక్ తన భార్య కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. 17వతేదీన అనుమానంతో గ్రామస్తులు, బాధితురాలి కుటుంబసభ్యులు ముద్దాయిలను పట్టుకొని అడిగారు. దీంతో నీలావతిని పాడు చేసి చంపినట్లు తెలుసుకున్నారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి పోలీసులు సాక్ష్యాలతో కోర్టులో ప్రవేశపెట్టారు. నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అభినందించారు.

## ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థికి బంగారు పతకం


**నరసరావుపేట టౌన్, జూన్ 3 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాల స్విమ్మింగ్ ఫూల్‌లో 11వ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలలో కళాశాలకు



చెందిన ఎస్. జగదీష్‌కు రెండు బంగారు పతకాలు, ఒక రజిత పతకం, ఒక కాంస్య పతకం లభించాయి. వంద మీటర్లు, 200 మీటర్లు ఫ్రీ స్టైల్, బట్టర్ ఫ్లై ఈవెంట్స్ నందు జగదీష్ ఎంపికయ్యారు. ఆదివారం నిర్వహించిన పోటీలలో 11వ సీనియర్స్ అంతర్ జిల్లాల స్విమ్మింగ్ పోటీలలో జగదీష్ 200 మీటర్లలో బంగారు పతకాలు సాధించడం పట్ల కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుధీర్, వ్యాయామ అధ్యాపకులు వై. మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాససాయి ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## పోలేరమ్మ తల్లి ప్రభ వద్ద తెలుగు తమ్ముళ్ల సందడి

**పెదనందిపాడు జూన్ 3. (ప్రభాతవార్త)** పెదనందిపాడు పోలేరమ్మ దేవస్థానం వారు గత నెల 18 నుండి20వ తేదీ వరకు నిర్వహించిన పోలేరమ్మ తిరుణాల సందర్భంగా ఏర్పాటు చేయాల్సిన విద్యుత్ ప్రభ వర్షాల కారణంగా ఆగిపోవడంతో. ఆ విద్యుత్ ప్రభ కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి తెలుగు తమ్ముళ్లు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత చాగంటి సత్య హర్ష .కాండ్రు ప్రసాద్. పర్వత నేని కృష్ణ. కొల్లాహరిబాబు. తోకల సాంబశివరావు. శ్రీనివాసరావు. దొప్పలపూడి వీర శేఖర్ లు పాల్గొని అత్యంత వైభవంగా నిర్వహించారు.



# 'షష్టిపూర్తి' విజయోత్సవం

నటకిరీటి డా.రాజేంద్ర ప్రసాద్,అర్చన, రూపేశ్, ఆకాంక్ష ప్రధాన పాత్రల్లో మా ఆయి క్రియేషన్స్ బ్యానర్ మీద రూపేశ్ నిర్మించిన చిత్రం షష్టిపూర్తి. పవన్ ప్రభ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 30న విడుదలైంది. ప్రస్తుతం ఈ మూవీకి మంచి ఆదరణ లభిస్తోంది. థియేటర్లలో సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుండటంతో కల్చరల్ బ్లాక్ బస్టర్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, షష్టిపూర్తి అనేది కల్చరల్ బ్లాక్ బస్టర్ కాదు.. కల్ట్ బ్లాక్ బస్టర్. పెళ్లి పుస్తకం నుంచి షష్టిపూర్తి వరకు ఏ నటుడికి దక్కని సినిమా జర్నీ నాకు దక్కింది. మీడియా, ఆడియెన్స్ వల్లే మా షష్టిపూర్తి చిత్రం ఈ స్థాయి వరకు వచ్చింది. థియేటర్లో అందరూ చూసి ఏడ్చేస్తున్నారంటేనే మేం సక్సెస్ అయినట్టు. లేడీస్ టైలర్‌లో నేను చాలా అల్లరి చేశాను. ఆ నలుగురు చూసి నన్ను రఘురాం అని అన్నారు. అదే పాత్ర తాలుకా గొప్పదనం. మన కంటే మన పాత్రలే గుర్తుంటాయి అన్న ఎన్టీ రామారావు గారు చెబుతుంటారు. పవన్ ప్రభ నా మీద కథ రాసుకున్నారు. లేడీస్ టైలర్ తరువాత అర్చనను మళ్లీ ఇంత వరకు చూడలేదు. మాతో ఇలాంటి ఓ గొప్ప కథను, సినిమాను పవన్ ప్రభ చెప్పారు. కొడుకు కథ చెబుతూనే తల్లిదండ్రుల గురించి అద్భుతంగా చూపించారు. పవన్ కుమార్ అనే పేరుని అమ్మ చనిపోయాక ఆ పేరుని మార్చుకుని పవన్ ప్రభ అని పేరుగా పెట్టుకున్నారు. అమ్మ మీద అంత ప్రేమ ఉంది కాబట్టే ఇంత మంచి కథను రాసుకున్నారు.. అదే ఇప్పుడు కల్ట్ సినిమాగా మారింది. నాకు షష్టిపూర్తి చేసి తల్లిదండ్రుల్ని ఎలా చూసుకోవాలి.. ఎంతలా గౌరవించాలో, ప్రేమించాలో చూపించారు. ఇలాంటి చిత్రాలెన్నో ఇంకారావాలి. విజయ వాహినీ, ఏవీఎం స్టూడియో వంటి ఎన్నో గొప్ప ప్రొడక్షన్ కంపెనీల్లో పని చేసిన అనుభవంతో నిర్మాతగా రూపేశ్ గొప్ప స్థాయికి వెళ్తాడని చెబుతున్నాను. ఇంత పెద్ద సక్సెస్ చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు అని అన్నారు. హీరో, నిర్మాత రూపేశ్ మాట్లాడుతూ, షష్టిపూర్తిని ఇంతలా సపోర్ట్ చేస్తున్న ఆడియెన్స్, మీడియాకు థాంక్స్. ఈ మూవీని థియేటర్లో చూస్తేనే మంచి ఫీలింగ్ వస్తుంది.



# 'బద్మాషులు' ప్రిరిలీజ్ ఈవెంట్

శంకర్ చేగూరి దర్శకత్వంలో బి బాలకృష్ణ, రమా శంకర్ నిర్మించిన తాజా చిత్రం బద్మాషులు. ఈ చిత్రం జూన్ 6న రిలీజ్ అవుతున్న సందర్భంగా చిత్ర యూనిట్ తాజాగా ప్రిరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో దర్శకులు తరుణ్ భాస్కర్, మాలిక్ రామ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రిరిలీజ్ ఈవెంట్‌లో చరణ్ అర్జున్ మాట్లాడుతూ, మహేష్ చింతలకి అవకాశం వచ్చినట్లే చిత్ర పరిశ్రమంలో ప్రతి ఒక్కరికి ఒక రోజు వస్తుంది. ఒక శుక్రవారం రోజు ప్రతి ఒక్కరు స్టార్లు అయ్యే అవకాశం ఉంటుంది. కాకపోతే దానికి కాస్త టైం పడుతుంది. బద్మాషులు చిత్రంలో నటించిన ప్రతి ఒక్కరూ స్టార్లు కావాలని ఆశిస్తున్నా అని అన్నారు. ఈ చిత్ర ప్రిరిలీజ్ ఈవెంట్‌కి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ, చాలామంది కామెడీని చాలా తేలిగ్గా తీసిపారేస్తుంటారు. కానీ ఆ కామెడీ సన్నివేశాలు వెనుక ఎంత కష్టం, నిజాయితీ దాగుందనేది చూసే వాళ్లకి అర్థం కాదు. చాలా టెన్షన్ పడుతూ రాత్రి వేళల్లో ఆ సన్నివేశాలు రాసాను. మన టాలెంట్‌తో నిజాయితీగా ప్రయత్నిస్తే మన కష్టానికి వడ్డీతో సహా ప్రతిఫలం దక్కుతుంది. మానాన్నకి కోపం వచ్చినప్పుడు నన్ను కామన్‌గా తిట్టే పదం బద్మాష్. బద్మాషులు చిత్రం మంచి విజయం సాధించాలి. ఆరవ తేదీ ప్రతి ఒక్కరు ఈ చిత్రాన్ని చూడండి అని తరుణ్ భాస్కర్ అన్నారు. డైరెక్టర్ మాలిక్ రామ్ మాట్లాడుతూ, టిల్లు స్క్వేర్ రాకముందు డిజె టిల్లు అనేది చిన్న చిత్రం. ఈ నగరానికి ఏమైంది చిత్రానికి ముందు పెళ్లి చూపులు అనేది ఒక స్మాల్ బడ్జెట్ మూవీ. ఈ రోజున విజయం



సాధించే చిన్నబడ్జెట్ చిత్రాలే రేపు పెద్దబడ్జెట్ చిత్రాలకు నాంది పలుకుతాయి అన్నారు. బద్మాషులు చిత్ర డైరెక్టర్ శంకర్ చేకూరి మాట్లాడుతూ, తరుణ్ భాస్కర్ అన్న ఈ చెత్త ప్రిరిలీజ్‌కి వచ్చి బద్మాష్‌లో చిత్రాన్ని మరోస్థాయికి పెంచారు. అందుకు ఆయనకు కృతజ్ఞతలు. బద్మాషులు మూవీ రెండు గంటల పాటు ఫన్ రైడ్‌గా సాగుతుంది.

# 16న 'రాజా సాబ్' టీజర్

రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీ రాజా సాబ్ రిలీజ్ డేట్ వచ్చేసింది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ నెల 16న ఉదయం 10.52 నిమిషాలకు రాజా సాబ్ టీజర్ విడుదల చేయబోతున్నారు. ఈ మోస్ట్ అవేటెడ్ అనౌన్స్ మెంట్‌తో రెబల్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో ప్రభాస్ డబ్బులతో నిండి ఉన్న గదిలో ఫెరోషియస్‌గా కనిపించడం ఆసక్తి కలిగిస్తోంది. మరోవైపు రాజా సాబ్ రిలీజ్ డేట్, టీజర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. రాజా సాబ్ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో ఈ సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకులకు ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి. నటీనటులు- ప్రభాస్, నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, తదితరులు. టెక్నికల్ టీమ్-ఎడిటింగ్- కోటగిరి వెంకటేశ్వరరావు, సినిమాటోగ్రఫీ-కార్తీక్ పళని, మ్యూజిక్- తమన్, ఫైట్ మాస్టర్- రామ్ లక్ష్మణ్, కింగ్ సోలొమన్, ప్రొడక్షన్ డిజైనర్- రాజీవన్ క్రియేటివ్ ప్రొడ్యూసర్ - ఎస్ కేఎన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్- టీజీ కృతి ప్రసాద్, పీఆర్ఓ- జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), వంశీ కాకా, కో ప్రొడ్యూసర్ - వివేక్ కూచిభొట్ల, ప్రొడ్యూసర్ టీజీ విశ్వప్రసాద్.





మెహ్రీన్ నయా లుక్

# 'కుబేర' ఆడియో లాంచ్

ధనుష్, నాగార్జున హీరోలుగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తెలుగు తమిళ ద్విభాషా చిత్రం కుబేర ఆడియో లాంచ్ చెన్నైలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అభిమానులు, మీడియా, చిత్ర పరిశ్రమ నుండి ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హీరోలు ధనుష్, నాగార్జున, హీరోయిన్ రష్మిక మందన్న, దర్శకుడు శేఖర్ కమ్ముల, మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్, నిర్మాతలు సునీల్ నారంగ్, జాన్వి నారంగ్, భరత్ నారంగ్, సిమ్రాన్ నారంగ్, సినిమాటోగ్రాఫర్ నికేత్ బొమ్మి, ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి, లిరిక్ రైటర్స్ వివేక, చంద్రబోస్, నంద కిషోర్ పాల్గొన్నారు. వారందరూ ఈ సినిమా గురించి తమ ఉత్సాహాన్ని పంచుకున్నారు. హీరోయిన్ రష్మిక మందన్న మాట్లాడుతూ, మీ ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. ఐ లవ్ యూ టూ. తన సినిమా వరల్డ్ లోకి నన్ను తీసుకొచ్చినందుకు శేఖర్ కమ్ముల గారికి కృతజ్ఞతలు. కుబేర నా కెరీర్‌లో చాలా స్పెషల్ ఫిల్మ్. ధనుష్‌తో మళ్ళీ కలిసి పనిచేయాలని వుంది. ఈసారి పూర్తి స్థాయి రొమాంటిక్



చిత్రం చేయాలని వుంది అన్నారు. దేవి శ్రీ ప్రసాద్ మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాటలు, పోయిరా మామా, ట్రాన్స్ ఆఫ్ కుబేరా పట్ల అభిమానులకు చూపిన ప్రేమకు కృతజ్ఞతలు. కుట్టి నుండి వెంగై వరకు, ఇప్పుడు కుబేరా వరకు ధనుష్‌తో తన సంగీత ప్రయాణాన్ని కొనసాగిస్తూ, మరొక విజయవంతమైన సహకారం కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని అన్నారు. నిర్మాతలు పుష్కర్ రామ్మోహన్, సునీల్ నారంగ్ మాట్లాడుతూ, ఈ సినిమాకి అందరూ సపోర్ట్ చేశారు. ధనుష్ అద్భుతమైన వ్యక్తి. నాగార్జున ఇండియా మన్మధుడు. ఇలా అద్భుతమైన తారాగణం కలిసి చేసిన ఈ సినిమా అందరికీ నచ్చుతుంది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా మా టీం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. సినిమా జూన్ 20న చాలా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాము అన్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. ధనుష్ అద్భుతమైన వ్యక్తి, నటుడు, దర్శకుడు, నిర్మాత, గాయకుడు, గీత రచయిత, అరుదైన ఆల్‌రౌండర్. కుబేరా ఒక అద్భుతమైన చిత్రం. ధనుష్, నాగార్జున పెర్ఫార్మెన్స్ మెస్మరైజింగ్‌గా వుంటుంది. కుబేర బ్రిలియంట్ ఫిల్మ్. ఆడియన్స్‌కి చాలా న్యూ ఎక్స్‌పీరియన్స్ వుంటుంది. మూవీ టీంకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. హీరో నాగార్జున మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. అడయార్‌లో పుట్టి, గిండి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుకున్నాను. చెన్నై కుటుంబంలో వివాహం చేసుకుని, ఇక్కడే తన కెరీర్‌ను ప్రారంభించాను. చెన్నై ప్రేక్షకుల నుండి సంవత్సరాలుగా తనకు లభించిన ప్రేమకు కృతజ్ఞతలు. కుబేర ఆడియన్స్‌కి ఖచ్చితంగా నచ్చుతుంది.

# 'చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి' టైటిల్ గ్లింప్స్

ఎమ్3 మీడియా పతాకంపై మహా మూవీస్ సౌజన్యంతో బిగ్ బాస్ ఫేమ్ అమరదీప్ చౌదరి, నటి సురేఖ వాణి కూతురు సుప్రీతా నాయుడు హీరో హీరోయిన్‌గా మాల్యాద్రి రెడ్డి దర్శకత్వంలో మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రం ఇది. అయితే ఈ చిత్రం చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి అనే టైటిల్ గ్లింప్స్‌ను ప్రాత్రికేయుల సమక్షంలో విడుదల చేశారు చిత్ర యూనిట్. ఈ సందర్భంగా చిత్ర విశేషాలు తెలియజేస్తూ, నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల మాట్లాడుతూ, ఈ చిత్రాన్ని మేము లిమిటెడ్ బడ్జెట్‌తో ప్రారంభించాము. కానీ మా హీరో హీరోయిన్ కి ఉన్న పాపులారిటీ వల్ల మా చిత్రానికి క్రేజ్ పెరిగింది. అందరికి సుపరిచితం అయినా నటి నటులు రాశి గారు, వినోద్ కుమార్, సురేఖ వాణి, రాజా రవీంద్ర ఇలా చాలా మంది పాపులర్ నటీనటులతో ఈ చిత్రాన్ని నిర్మించాము. షూటింగ్ అంత పూర్తయింది, పోస్ట్ ప్రొడక్షన్ పనులు ప్రారంభం అయ్యాయి. చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి అనే మంచి టైటిల్‌తో త్వరలో మీ ముందుకు వస్తాము అని తెలిపారు. హీరోయిన్ సుప్రీతా నాయుడు మాట్లాడుతూ, సినిమా స్టార్టింగ్ టైంలో నాకు భయం వేసింది కానీ ఇప్పుడు కాన్ఫిడెంట్ వచ్చింది. మా డైరెక్టర్‌కి థాంక్స్ మా హీరో అమరదీప్ కి థాంక్స్, షూటింగ్ టైంలో చాలా సపోర్ట్ చేశారు. మా నిర్మాత నన్ను తన ఇంటి అమ్మాయిలా చూసుకున్నారు. టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేసాము. విజువల్స్ చాలా బాగున్నాయి అని తెలిపారు. నటి సురేఖ వాణి మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుంది. మంచి మంచి కామెంట్స్ వచ్చాయి. సినిమా చాలా బాగా రావాలి సూపర్ హిట్ కావాలి అని కోరుకున్నారు. హీరో అమరదీప్ చౌదరి మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుంది, నా మొదటి సినిమాకి ఇంత మంచి టైటిల్‌లో వస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. నా జర్నీలో మహేంద్ర లాంటి మంచి ప్రొడ్యూసర్‌ని నేను ఎక్కడ చూడలేదు. సినిమాని నమ్మితే ఎంత ఆయన ఖర్చు పెడతారు. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చాక సినిమా ఎందుకు లేట్ అవుతుంది అని అడుగుతున్నారు, చక్కగా ప్లాన్ చేసుకుని మంచి సినిమాతో రావాలని అనుకున్నాను, అని కుదరడానికి ఇంత సమయం పట్టింది. చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి మంచి సినిమా. మంచి ప్లానింగ్‌తో ఈ సినిమాచేసాము. ప్రేక్షకులందరికీ నచ్చుతుందన్నారు.



# జులై 11న 'ఘాటి' విడుదల

క్వీన్ అనుష్క శెట్టి, క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన మోస్ట్ అవైటెడ్ మూవీ ఘాటి గ్లింప్స్‌లో ఇంటెన్స్ వైలెంట్ క్యారెక్టర్‌లో అందరినీ ఆశ్చర్యపరిచారు. అనుష్క పుట్టినరోజున విడుదలైన గ్లింప్స్ అద్భుతమైన స్పందన వచ్చింది. దీని తర్వాత, తమిళ స్టార్ విక్రమ్ ప్రభు ఇంటెన్స్ అవతార్‌లో కనిపించిన క్యారెక్టర్ గ్లింప్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇది సినిమాపై ఉన్న బజ్‌ను మరింత పెంచింది. రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మిస్తారు. మేకర్స్ సినిమా రిలీజ్ డేట్ అప్‌డేట్ ఇచ్చారు. ఘాటి జులై 11న రిలీజ్ కానుంది. మేకర్స్ త్వరలో ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేయనున్నారు. రిలీజ్ డేట్ పోస్టర్‌లో అనుష్క, విక్రమ్ ప్రభు నది గుండా సంచులు మోసుకుంటూ వెళుతున్న విజువల్స్ ఇంటెన్స్ జర్నీని సూచిస్తున్నాయి. ఘాటి అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ సక్సెస్ ఫుల్ మూవీ వేదం తర్వాత కలిసిన చేస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ ప్రాజెక్ట్. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తున్నారు. మనోజ్ రెడ్డి కాటసాని సినిమాటోగ్రఫీని అందిస్తుండగా, నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రానికి తోట తరణి ఆర్ట్ డైరెక్టర్ కాగా, చాణక్య రెడ్డి తూరుపు, వెంకట్ ఎన్ స్వామి ఎడిటర్. సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారు. ఈ చిత్రం హై బడ్జెట్‌తో, అత్యున్నత స్థాయి సాంకేతిక ప్రమాణాలతో భారీ స్థాయిలో రూపొందుతోంది. ఘాటి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో విడుదల కానుంది.



తారాగణం: అనుష్క శెట్టి
సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: క్రిష్ జాగర్లమూడి, నిర్మాతలు: రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి, బ్యానర్: ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: మనోజ్ రెడ్డి కాటసాని
ఆర్ట్ డైరెక్టర్: తోట తరణి
సంగీతం: నాగవెల్లి విద్యా సాగర్
డైలాగ్స్: సాయి మాధవ్ బుర్రా
కథ: చింతకింది శ్రీనివాసరావు
ఎడిటర్: చాణక్య రెడ్డి తూరుపు, వెంకట్ ఎన్ స్వామి
యాక్షన్ కొరియోగ్రఫీ: రామ్ క్రిషన్, పీఆర్వో: వంశీ శేఖర్.

# 'చెన్నై లవ్ స్టోరీ' టైటిల్ రెడీ

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం, యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ జంటగా కలర్ ఫోటో, బేబి వంటి కల్ట్ క్లాసిక్ మూవీస్ ప్రేక్షకులకు అందించిన దర్శక నిర్మాత సాయి రాజేశ్, ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ మూవీకి చెన్నై లవ్ స్టోరీ టైటిల్ ఖరారు చేశారు. ఈ రోజు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా చేతుల మీదుగా ఈ సినిమా టైటిల్‌తో పాటు గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ చిత్రాన్ని అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్స్ పై సాయి రాజేశ్, ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. సాయి రాజేశ్ కథను అందిస్తున్న ఈ చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. తొలి ప్రేమేం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలువుతుందని చెబుతూ సాగిన గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఈ గ్లింప్స్‌లో హీరో కిరణ్ అబ్బవరం ఫ్రెష్ లుక్‌లో కనిపిస్తున్నారు. శ్రీ గౌరి ప్రియ స్క్రీన్ ప్రెజెన్స్ ఇంప్రెస్ చేసింది. సముద్రపు ఒడ్డున ఈ జంట ఫస్ట్ లవ్, బెస్ట్ లవ్ గురించి మాట్లాడుకున్న సంభాషణ ఆసక్తికరంగా, ఆలోచింపజేసేలా సాగింది. తొలి ప్రేమకు మరణం లేదు అనే బేబి సినిమాలోని ఫేమస్ డైలాగ్‌ను హీరోయిన్ చెబుతూ తొలిప్రేమే గొప్పదని అంటుంది. అందుకు హీరో స్పందిస్తూ తొలి ప్రేమేం తోపు కాదు, ఫస్ట్ లవ్ ఫెయిలైతే బెస్ట్ లవ్ ఎక్కడో మొదలువుతుంది.. అని సమాధానంచెబుతాడు. అంతం వరకు అనంతమై సాగే ఈ జీవితంలో తొలి ప్రేమ ఒక మజిలీ మాత్రమేనని, అదే తుది కాదనే కాన్సెప్టును ఈ గ్లింప్స్ ద్వారా మేకర్స్ అందంగా తెలియజేశారు. ఈ గ్లింప్స్‌కు తొలి ప్రేమే తోపు కాదే తోపు కాదే.. అంటూ మెలోడీ బ్రహ్మ మణిశర్మ బ్యూటిఫుల్ బీజీఎం సాంగ్ కంపోజ్ చేశారు.



నటీనటులు-కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరి ప్రియ, తదితరులు.
టెక్నికల్ టీమ్- కాస్ట్యూమ్ డిజైనర్-దేవి పర్చూరి
ఆర్ట్-భాస్కర్ ముదావత్, ఎడిటర్-సంతోష్ నాయుడు
డీవోపీ- విశ్వాస్ డేనియల్, లిరిక్స్- అనంత్ శ్రీరామ్
మ్యూజిక్ డైరెక్టర్- మణిశర్మ, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: విశాల దాట్ల, లైన్ ప్రొడ్యూసర్: శ్యామ్ ప్రసాద్ మేక, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా (సురేష్ శ్రీనివాస్), వంశీ కాకా, మార్కెటింగ్ హౌస్ ఫుల్, కో ప్రొడ్యూసర్: ధీరజ్ మొగిలినేని, ఇన్వెస్టర్స్: రమేష్ పెద్దింటి, శేఖర్ బాలబొమ్మ
స్టోరీ: సాయి రాజేశ్
నిర్మాతలు: సాయి రాజేశ్, ఎస్ కేఎన్.

# 'అపాయవీడి హెచ్చరిక' తెలుగులో 'డేంజర్ బాయ్స్'

కన్నడలో అనూహ్య విజయం సాధించి వసూళ్ల వర్షం కురిపించిన అపాయవీడి హెచ్చరిక చిత్రం డేంజర్ బాయ్స్ పేరుతో తెలుగు ప్రేక్షకులను సైతం ఉర్రూతలూగించేందుకు సన్నద్ధమవుతోంది. ప్రముఖ దర్శకనిర్మాత శ్రీరంగం సతీష్ కుమార్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రిరిలీజ్ వేడుక హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ డేంజర్ బాయ్స్ ఫస్ట్ లుక్ రిలీజ్ చేయగా, టీజర్‌ను ప్రముఖ దర్శకనిర్మాత డాక్టర్ లయన్ సాయి వెంకట్, పాటలను ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ, జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్ సత్యవర్ధన్ విడుదల చేశారు. ట్రైలర్‌ను తెలుగు దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ ఆవిష్కరించారు. ఈ వేడుక కోసం బెంగళూర్ నుంచి మొత్తం చిత్రబృందం హైదరాబాద్ రావడం విశేషం. దండుపాళ్యం, కేజీఎఫ్ కాంతారా చిత్రాల కోవలో... కన్నడలో అనూహ్య విజయం సాధించిన ఈ చిత్రం తెలుగులోనూ సంచలనం సృష్టించడం ఖాయమని అతిథులు పేర్కొన్నారు. ఈ ట్రైలర్, సాంగ్స్ చూస్తుంటే... ఈ చిత్రం మరో మంజుమల్ బాయ్స్ అవుతుందనిపిస్తోందని వారు తెలిపారు. యశస్విని క్రియేషన్స్ గీతా ఫిలిమ్స్ పతాకలపై శ్రీరంగం సతీష్ కుమార్ సమర్పణలో... వి.జి.మంజునాథ్ పూర్ణిమ ఎమ్.గౌడ్ నిర్మించిన ఈ చిత్రానికి రచన-దర్శకత్వం: అభిజిత్ తీర్థహళ్లి. వికాస్ ఉత్తయ్య, రాధా భగవతి, అశ్విన్ హసన్, రాఘవ్ కొడబాద్రి, మిథున్ తీర్థహళ్లి ముఖ్య తారాగణంగా కన్నడలో విజయ దుందుభి మ్రోగించిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్‌కి సంగీత దర్శకుడు ఛాయాగ్రాహకుడు ఒక్కరే కావడం గమనార్హం. సునాద్ గౌతమ్ మ్యూజిక్, సినిమాటోగ్రఫీ డేంజర్ బాయ్స్ చిత్ర సంచలన విజయంలో సముచిత పాత్ర పోషించాయి. ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేసే అవకాశం ఇచ్చిన నిర్మాతలకు శ్రీరంగం సతీష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. తెలుగులో కన్నడ కంటే పెద్ద విజయాన్ని అందుకోవడం ఖాయమని పేర్కొన్నారు.



4-6Pg5.qxd:4-6Pg5.qxd 01/01/01 9:08 AM Page 1



# మీరేమైనా చరిత్రకారులా? క్షమాపణ చెప్పండి




## కమల్‌హాసన్‌ను మందలించిన కర్ణాటక హైకోర్టు

### క్షమాపణ చెప్పను.. కర్ణాటకలో 'థగ్‌లైఫ్' విడుదల ఆపేస్తా: కమల్

**బెంగళూరు, జూన్ 3:** తమిళ స్టార్ కమల్ హాసన్ వివాదంలో చిక్కుకున్నారు. తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. కమల్ వ్యాఖ్యలపై కర్ణాటకహైకోర్టు తీవ్రఆగ్రహం వ్యక్తం చేసింది. వాక్ స్వాతంత్ర్య హక్కును ప్రజల మనోభావాలను దెబ్బతీసేందుకు ఉపయోగించొద్దంటూ హెచ్చరించింది. ఈవివాదం నేపథ్యంలో కమల్ హాసన్ తాజా చిత్రం 'థగ్‌లైఫ్' ప్రదర్శనను నిషేధిస్తున్నట్లు 'ది కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్' ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై కమల్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తన రాబోయే చిత్రం థగ్ లైఫ్‌ను రాష్ట్రంలో విడుదల చేసి ప్రదర్శించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఇవాళ విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కమల్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

'క్షమాపణలు చెప్పకుండా కోర్టుకు వచ్చారా..?' అంటూ తీవ్రంగా మండిపడింది. 'మీరు కమల్ హాసన్ కావొచ్చు.. ఎంత పెద్ద నటుడైనా కావొచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు మీకు లేదు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. నీరు, భూమి, భాష ఇవి ప్రజలకు ముఖ్యమైనవి. ఈ దేశ విభజన భాషా ప్రాతిపదికన జరిగింది. ఏ భాష మరొక భాష నుంచి పుట్టదు. మీ వ్యాఖ్యలతో కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీశారు. మీరేమైనా చరిత్రకారులా, లేక భాషావేత్తనా, ఏ ఆధారాతో ఆ వ్యాఖ్యలు చేశారు, కన్నడ ప్రజలు మిమ్మల్ని ఏమి అడిగారు, కేవలం క్షమాపణలే కదా. ఈ వ్యవహారంలో ఒక్క క్షమాపణ చెబితే సమస్య మొత్తం పరిష్కారం అవుతుంది అని న్యాయమూర్తి నాగప్రసన్న వ్యాఖ్యానించారు

గురువారం విడుదలకానున్న కమల్ హాసన్ సినిమా థగ్ లైఫ్‌ను ఈ సందర్భంగా న్యాయస్థానం పరోక్షంగా ప్రస్తావించింది. కన్నడ భాషను ఉద్దేశించి మీరు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోండి. కర్ణాటకలోనూ కోట్లు సంపాదించుకోవచ్చు. మీకు కన్నడ ప్రజలు అక్కర్లేదని భావిస్తే ఆదాయాన్ని వదులుకోండని కమల్‌ను హైకోర్టు కోరింది. పబ్లిక్ సెంటిమెంటును ఎవరు దెబ్బతీసినా తాము ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చింది. కన్నడ ప్రజలను బాధ పెట్టేలా మాట్లాడింది మీరు, ఇప్పుడేమో క్షమాపణ చెప్పనని వాదిస్తున్నారు. కర్ణాటక ప్రజల సెంటిమెంట్‌ను మీరు తక్కువ అంచనా వేశారు. నా మాటల వల్ల ఎవరికైనా బాధ కలిగి ఉంటే క్షమించండి అనిమీరుప్రకటించండి అని కమల్‌కు న్యాయమూర్తి నిర్దేశించారు. కన్నడ ప్రజలకు కమల్ హాసన్ క్షమాపణ చెప్పకుంటే థగ్ లైఫ్ సినిమాను తమ రాష్ట్రంలో రిలీజ్ చేయనిచ్చేది లేదని కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వార్నింగ్ ఇచ్చింది. అయితే తాను క్షమాపణ చెప్పేది లేదని ఇప్పటికే కమల్ స్పష్టం చేశారు. తాను మాట్లాడిన దాంట్లో తప్పేం లేదన్నారు. ఇది ప్రజాస్వామిక దేశమని, చట్టంపై తనకు నమ్మకం ఉందన్నారు. ఇదే విషయమై కర్ణాటక ఫిలింఛాంబర్‌కు లేఖరాసారు. తమిళ, కన్నడ ప్రజలు ఒకే కుటుంబం అన్నదే తన ఉద్దేశ్యం తప్ప కన్నడ భాషను తక్కువచేసి మాట్లాడాలన్నది నా అభిమతం కాదని అన్నారు.

**కర్ణాటకలో విడుదలచేయడంలేదు...!**

కాగా థగ్‌లైఫ్ సినిమాను కర్ణాటకలో విడుదల చేయకూడదని కమల్‌హాసన్ నిర్ణయించారు. థగ్‌లైఫ్ సినిమా ఈవెంట్‌లో కన్నడభాషపై చేసిన వ్యాఖ్యల పట్లరేగిన దుమారంపై కర్ణాటక హైకోర్టుకూడా కమల్‌కు చురకలు వేసింది. ఈక్రమంలో సిని మాను నిషేధిస్తామని ప్రకటించిన కర్ణాటక ఫిలిం ఛాంబర్‌కు ధీటుగా ఈ సినిమాను ఇప్పటికిప్పుడు కర్ణాటకలో విడుదలచేయాలని భావించడంలేదని కమల్ హసన్ స్పష్టంచేసారు.

వివాదం ఇలాగేఉంటే కర్ణాటకలో థగ్‌లైఫ్ సినిమా విడుదల చేయరని న్యాయవాది కోర్టుకు తెలిపారు. కెఫ్‌సిసితో సంప్రదింపులు జరిపేందుకు గాను వారం గడువు ఇవ్వాలని నిర్మాత న్యాయవాది కోరడంతో తదుపరి విచారణను న్యాయస్థానం ఈనెల 10కి వాయిదావేసింది.



## జి-7 సమావేశాలకు ఆహ్వానం లేదా?

### ప్రధాని హాజరుపై ఇంకా సందిగ్ధం

#### కెనడాలోని అల్బెర్టాలో 15 నుంచి శిఖరాగ్ర సదస్సు

**న్యూఢిల్లీ, జూన్ 3:** కెనడా ఆతిథ్యమిస్తున్న ప్రతిష్ఠాత్మక జీ7 కూటమి శిఖరాగ్ర సమావేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈసారి దూరంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఇది దౌత్యపరమైన వైఫల్యమని పేర్కొంది. ఆరేళ్ల కాలంలో ప్రధాని మోడీ జీ7 సమావేశానికి హాజరుకాకపోవడం ఇదే తొలిసారి. కెనడాలోని అల్బెర్టా ప్రాంతంలో ఈ నెల 15 నుంచి 17వ తేదీ వరకు జీ7 దేశాల శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితులు, రష్యా ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధం, ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న ఇతర కీలక సవాళ్లపై సభ్యదేశాల అధినేతలు చర్చించనున్నారు. అయితే, ఈ కీలక భేటీకి హాజరు కావాల్సి ఉండగా భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ఆహ్వానం అందలేదు.

ఒకవేళ చివరి నిమిషంలో ఆహ్వానం లభించినప్పటికీ, ప్రస్తుతం భారత్ కెనడా మధ్య నెల కొన్న ఉద్రిక్త సంబంధాల నేపథ్యంలో ప్రధాని మోడీ ఈ పర్యటనకు సుముఖత చూపకపోవచ్చనే వాదనలు కూడా వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే, గతఆరేళ్లలో ప్రధాని మోడీ జీ7 సదస్సుకు హాజరుకాని తొలి సందర్భం ఇదే అవుతుంది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో స్పందించింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్‌మాట్లాడుతూ, జీ7 కూటమి సభ్య దేశాలైన అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, జర్మనీ, జపాన్, ఇటలీ, కెనడా దేశాధినేతలతో పాటు బ్రెజిల్, మెక్సికో, దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్, ఆస్ట్రేలియా వంటి దేశాలకు కూడా ఆహ్వానాలు అందాయనితెలిపారు. 2014కు ముందు జీ8గా ఉన్న సమయంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు క్రమం తప్పకుండా ఆహ్వానాలు అందేవని, 2014 తర్వాత కూడా ఈ సంప్రదాయం కొనసాగిందని గుర్తుచేశారు. అయితే, ఆరేళ్లలో తొలిసారి భారత ప్రధానికి ఆహ్వానం అందకపోవడం దౌత్యపరంగా ఎదురైన భంగపాటేనని ఆయన విమర్శించారు.

భారత్ పాకిస్థాన్ మధ్య వర్తిత్వానికి అమెరికాను అనుమతించడం వంటి పరిణామాల తర్వాత ఇది మరో దౌత్యపరమైన వైఫల్యంగా ఆయన అభివర్ణించారు. జీ7 కూటమిలో భారత్ సభ్యదేశం కానప్పటికీ, ఆతిథ్య దేశాల ప్రత్యేక ఆహ్వానంమేరకు భారత ప్రధానులు గతంలో పలుమార్లు ఈ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొన్నారు. గత ఏడాది ఇటలీలో జరి గిన జీ7 సదస్సుకు భారత్‌తో పాటు ఆఫ్రికా, దక్షిణ అమెరికాకు చెందిన పలు అభివృద్ధి చెందు తున్న దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

## విద్యార్థులకు ఒకటో తరగతి నుంచే బేసిక్ మిలటరీ శిక్షణ

### మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి వెల్లడి!

**ముంబయి, జూన్3:** మహారాష్ట్రలో ఇకపై 1వ తరగతి నుంచే విద్యార్థులకు బేసిక్ మిలిటరీ శిక్షణ నివ్వాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల్లోదేశభక్తి, క్రమశిక్షణ, శారీరక వ్యాయామం వంటి సద్గుణాలు పెంపొందించడానికి బేసిక్ మిలిటరీ శిక్షణ ఇస్తామని మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే పేర్కొన్నారు. దీనిద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే విషయంపై వారికి అవగాహన ఉంటుందన్నారు. దీనికోసం విద్యార్థులకు మాజీ సైనికులతో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో మాజీ సైనికులు విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశం పట్ల ప్రేమ పెరుగుతుందని వ్యాఖ్యానించారు. ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారని విద్యాశాఖ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అమలు చేయడానికి క్రీడా ఉపాధ్యాయులు, నేషనల్ క్యాడెట్ కార్ప్స్, స్కౌట్స్, గైడ్స్‌తో పాటు 2.5 లక్షల మంది రిటైర్డ్ సైనికుల సహాయం తీసుకుంటామని దాదా భూసే పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి, అనంతరం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈ ప్రతిపాదనను తీసుకువచ్చినట్లు తెలిపారు.

## మేము మీ భాగస్వామిగా ఉంటాం

### చైనాకు యూనస్ వినతి



**ఢాకా, జూన్ 3:** చైనా అత్యధిక పెట్టుబడులు పడితే తమ దేశ ఆర్థిక వ్యవస్థ మలుపు తిరుగుతుందని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ పేర్కొన్నారు. చైనా-బంగ్లా వాణిజ్యం, పెట్టుబడులకు సంబంధించిన సదస్సును యూనస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ ఇన్వెస్ట్‌మెంట్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. దీనికి చైనా వాణిజ్య మంత్రి వాంగ్ వెంటావో ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనస్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా తయారీరంగంలో చైనా కంపెనీలు పేరుగాంచాయన్నారు. చైనాతో కలిసి పనిచేయాలనుకుంటున్నట్లు వ్యాఖ్యానించారు. తమ దేశంలో బీజింగ్ పెట్టుబడులు పెడితే దేశ ఆర్థికవ్యవస్థ మలుపు తిరుగుతుందన్నారు. ఇక, దేశ ఆర్థిక వృద్ధిని మెరుగుపరిచి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా తాము ఉన్నట్లు తెలిపారు. పెట్టుబడులు మెరుగు పరచడం, చట్టాలను క్రమబద్ధీకరించడం, వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణం నెలకొల్పడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యం పెరుగుతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని చైనా కంపెనీలకు సూచించిన ఆ దేశాధ్యక్షుడు జిన్‌పింగ్‌కు యూనస్ కృతజ్ఞతలు తెలిపారు.

నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఇటీవల యూనస్ చైనాలో పర్యటించిన విషయం విదితమే. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కూడా భేటీ అయ్యారు. బంగ్లా ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి చైనా నుంచి పెట్టుబడులను పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తీస్తా నది సమగ్ర నిర్వహణ, పునరుద్ధరణ ప్రాజెక్టులో పాల్గొనడానికి చైనా కంపెనీలను బంగ్లాదేశ్ స్వాగతించింది. డ్రాగన్ ఇస్తున్న రుణాలకు వడ్డీలను తగ్గించాలని, ఆ దేశ నిధులు అందుతున్న ప్రాజెక్టులకు కమిట్‌మెంట్ ఫీజ్‌ను మాఫీ చేయాలని, పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వాలని కోరారు.



## 24 గంటల్లో 1,430 మంది ఉక్రెయిన్ సైనికులు హతం

### రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడి

**మాస్కో, జూన్ 3:** ఒకవైపు రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం చర్చలకు సన్నాహాలు జరుగుతున్నప్పటికీ మరోవైపు ఇరదేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. గత 24 గంటల్లో ఉక్రెయిన్‌పై తమ బలగాలు చేసిన దాడుల్లో 1,430 మందికిపైగా ఆ దేశ సైనికులు ప్రాణాలు కోల్పోయినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. కీవ్‌లో డ్రోన్లు, క్షిపణులు, సాయుధ పోరాట వాహనాలు, ఫిరంగి తుపాకులను ధ్వంసం చేశామన్నారు. మరోవైపు మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధంలో తమ సైన్యం దాదాపు 1 మిలియన్ రష్యన్ సైనికులను హతమార్చిందని ఉక్రెయిన్ సాయుధ దళాల జనరల్ స్టాఫ్ ఆఫీస్ ప్రకటించింది. యుద్ధంలో మొత్తం 9,90,800 మంది రష్యన్ సైనికులు మరణించారని.. అందులో 1,100 మంది సైనికులు గత 24 గంటల్లో మరణించారని పేర్కొంది. తమ దాడుల్లో రష్యా 10,881 ట్యాంకులు, 22,671 సాయుధ పోరాట వాహనాలు, 50,607 ఇంధన ట్యాంకులు, 28,623 ఫిరంగి వ్యవస్థలు, 1,402 బహుళ ప్రయోగ రాకెట్ వ్యవస్థలు, 1,176 వైమానిక రక్షణ వ్యవస్థలు, 384విమానాలు, 41 యుద్ధ విమానాలు, 336 హెలికాప్టర్లు, 38,748 డ్రోన్లు, 28 నౌకలు, ఒకజలాంతర్గామిని కోల్పోయిందని ఉక్రెయిన్ జనరల్ స్టాఫ్ తెలిపారు.

రష్యా, ఉక్రెయిన్ మధ్య సోమవారం తుర్కియేలోని ఇస్తాంబుల్‌లోని సిరగాన్ ప్యాలెస్‌లో తుర్కియే విదేశాంగ శాఖ మంత్రి హకన్ ఫిదాన్ అధ్యక్షతన సోమవారం రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగాయి. కాల్పుల విరమణ షరతులపై వారు చర్చించారు. అవి ఫలితమిచ్చినట్లు ఏ వర్గమూ ప్రకటించలేదు. ఈ చర్చలకు ముందు ఉక్రెయిన్ రష్యాపై అతిపెద్ద దాడి చేయడం గమనార్హం. దీనిని ప్రతిగా మాస్కో సైతం ఉక్రెయిన్‌లో 1,000 కిలోమీటర్ల దూరం వెళ్లి.. 472 డ్రోన్‌లతో విరుచుకుపడింది.

## హనీమూన్‌కు మేఘాలయ వెళ్లిన జంట అదృశ్యం!



### భర్త మృతదేహం లభ్యం, ఆచూకీ తెలియని భార్య..

**భోపాల్, జూన్ 3:** గత నెల 20న హనీమూన్ కోసం మేఘాలయ వెళ్లిన ఓ జంట అదృశ్యమైన 11 రోజుల తర్వాత భర్త రాజా రఘువంశీ (29) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. అతడి భార్యసోనమ్ ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మే 23న సోహ్రాలోని ఈస్ట్ కాశీ హిల్స్ జిల్లాలో ఈ జంట అదృశ్యమైన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. నోంగ్రియాట్ గ్రామంలోని ఓ అతిథిగృహం నుంచి బయటకు వెళ్లిన కొద్ది గంటల్లోనే వీరు అదృశ్యమైనట్లు అధికారులు తెలిపారు. అయితే సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో రఘువంశీ మృతదేహాన్ని గుర్తించినట్లు వెల్లడించారు. నోంగ్రియాట్ గ్రామం నుంచి 20 కిలోమీటర్ల దూరంలో అతడి మృతదేహాన్ని గుర్తించి హత్య కేసుగా నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌పోర్టు వ్యాపారి రాజా రఘువంశీ మృతిపై అతడి సోదరుడు సచిన్ రఘువంశీ ఇండోర్‌లో స్పందించాడు. 'నా సోదరుడి హత్య కేసు మిస్టరీని ఛేధించేందుకు సిబిఐతో దర్యాప్తు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. నా సోదరుడిని కోల్పోయా కానీ నా మరదలు సోనమ్‌ని పోగొట్టుకోనేందుకు సిద్ధంగా లేము. ఆమె ఎక్కడ ఉందో ప్రభుత్వం గుర్తించాలి. సెర్చ్ ఆపరేషన్‌లో సైన్యం సహాయం తీసుకోవాలని నేను మొదటి నుంచీ డిమాండ్ చేస్తున్నా. నా సోదరుడి మృతదేహం కుళ్లిన స్థితిలో ఉండటంతో గుర్తించడం కష్టమైంది. కానీ అతడి పేరును 'రాజా' అని చేతిపై టాటూ వేయించుకున్నాడు. మేఘాలయలో భారీవర్షాలు కురుస్తుండటంతో నా వాటర్ ప్రూఫ్ స్మార్ట్‌వాచ్ పెట్టుకుని వెళ్లాడు ఆ వాచి చేతికి ఉండటంతో అతడేనని గుర్తించడం సులువైంది. అని వివరించాడు. 'నా సోదరుడి హత్య, అతడి భార్యఅదృశ్యం కేసులో మేఘాలయలోని స్థానిక హోటల్, రెస్టారెంట్ సిబ్బంది, గైడ్‌లు, ద్విచక్రవాహనాలు అద్దెకు ఇచ్చే వ్యక్తులపై అనుమానం ఉంది. వారిని పోలీసులు గట్టిగా విచారించాలి ' అని కోరాడు. రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగగా, 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయాకు వెళ్లారు. అయితే ఈ జంట మే 22న ఓ ద్విచక్రవాహనాన్ని అద్దెకు తీసుకుని మౌలాకియాత్ అనే గ్రామానికి చేరుకున్నట్లు మేఘాలయ అధికారులు తెలిపారు. ద్విచక్రవాహనాన్ని అక్కడపార్క్‌చేసి అక్కడే ఉన్న ప్రసిద్ధిగాంచిన 'లివింగ్ రూట్ వంతెన'ను చూసేందుకు వెళ్లారనితెలిపారు. రాత్రిఅక్కడబసచేసి మర్నాడు ఉదయం బయటకు వెళ్లారని వివరించారు. ఈ జంట ప్రయాణించిన ద్విచక్రవాహనాన్ని మే 24న షిల్లాంగ్ , సోహ్రా రోడ్డులో ఓ కేఫ్ వద్ద గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో గాలింపు చర్యలు కొనసాగించినట్లు చెప్పారు.

## జస్టిస్ వర్మను ప్రాసిక్యూట్‌చేయాలి

### చీఫ్‌జస్టిస్‌కు బాంబే లాయర్స్ అసోసియేషన్ లేఖ


**న్యూఢిల్లీ, జూన్ 3:** జడ్జి ఇంట్లో నోట్లకట్టల వ్యవహారంపై విచారణ ఎదుర్కొంటున్న హైకోర్టు జడ్జి యశ్వంత్‌వర్మను ప్రాసిక్యూట్ చేయాలని కోరుతూ బాంబే లాయర్స్ అసోసియేషన్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయికి లేఖరాసింది. అప్పటి చీఫ్‌జస్టిస్ సంజీవ్ ఖన్నా ఇటీవలే రాష్ట్ర పతి ద్రౌపదిముర్ము, ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాసారు. ముగ్గురుసభ్యుల కమిటీ సిఫారసులు, జడ్జి స్పందనను కూడా తెలియజేస్తూ లేఖరాసారు. కాగా బాంబే లాయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అహ్మద్ ఎం అబ్ది, కార్యదర్శి ఏక్‌నాథ్ ఆర్ ధోకలేలు సంతకంచేసిన లేఖను అసోసియేషన్ చీఫ్‌ఝస్టిస్‌కు పంపించింది. ఇప్పటికే సర్వోన్నత న్యాయస్థానం గతనెల 21వ తేదీ దాఖలయిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని తిరస్కరించడంతో బిఎల్‌ఎ లేఖరాసింది. విచారణకు ముందుగానే దాఖలుచేసిన పిల్ అని సుప్రీం కోర్టు కొట్టివేసింది. పిటిషనర్లు సరైన అధికార యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించింది. జడ్జిపై క్రిమినల్ ప్రాసిక్యూషన్‌తో పాటు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదుచేయాలని డిమాండ్‌చేసింది.

## నెతన్యాహు మోస్ట్ వాంటెడ్ ఢిల్లీలో వెలిసిన పోస్టర్లు

**న్యూఢిల్లీ,జూన్ 3:** గాజాపై ఇజ్రాయెల్ సైనిక చర్యలు తీవ్రమవుతున్న వేళ, దేశ రాజధాని ఢిల్లీలో ఒక అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును వాంటెడ్ అంటూ పేర్కొంటూ వెలసిన పోస్టర్లు, బెల్జియం దౌత్య కార్యాలయ ప్రాంగణంలో కనిపించడం సంచలనంగా మారింది. ఈ ఘటనకు బాధ్యుడని భావిస్తున్న ఎంబసీ సిబ్బంది ఒకరిని ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చాణక్యపురి లోని దౌత్యవేత్తల నివాస ప్రాంతంలోని బెల్జియం ఎంబసీ కాంపౌండ్‌లోని రెండు స్తంభాలపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఫోటోతో కూడిన వాంటెడ్ పోస్టర్లు దర్శనమిచ్చాయి.

## 'సిందూర్'పై ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు ఏర్పాటుచేయాలి

### ప్రధానికి 16 ప్రతిపక్షాల డిమాండ్



**న్యూఢిల్లీ, జూన్ 3:** ఆపరేషన్ సిందూర్‌పై చర్చించేందుకు ప్రత్యేకపార్లమెంటు సమావేశం ఏర్పాటుచేయాలని దేశంలోని 16 ప్రతిపక్ష పార్టీలు డిమాండ్‌చేసాయి. ఇండియాకూటమి పార్టీలు ఈ సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసాయి. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆర్జేడి, సమాజ్‌వాదిపార్టీ, శివసేన(యుబిటి) పార్టీలప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇండియా కూటమి ఎంపిలు ఇందుకు సంబంధించి ఒక లేఖపై సంతకాలుచేసి ప్రధానమంత్రికి అందించాలని నిర్ణయించారు. పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసి ఆపరేషన్ సిందూర్, పహల్గాంవ్ దాడి జమ్ము సరిహద్దుల్లో ఇళ్లు నష్టపోయినవారికి సాయం వంటి వాటిపై చర్చించాలని పట్టుబట్టారు. కాంగ్రెస్ ప్రతినిధి జైరామ్‌రమేష్, దీపేంద్ర హూడా, టిఎంసి నేత డెరెక్ ఓబ్రెయిన్, ఎస్‌పీ రామ్‌గోపాల్ యాదవ్, ఆర్‌జెడి మనోజ్‌ఝా, శివసేన యుబిటి సంజయ్‌రౌత్‌లు ఈ సమా వేశంలో పాల్గొన్నారు. డిఎంకె పార్టీ ఎంపిలు కూడా సమావేశానికి వచ్చారు. కరుణానిధి శతజయంతి కార్యక్రమాలుం డటంతో సంతకాలు చేసి వెళ్లిపోయారు. ఎన్సీపీ, సిపిఎం, ఐఎంఎల్, సిపిఐ, ఆర్‌ఎస్‌పీ, విడుదలై చిరుతైగల్ కట్చి, కేరళ కాంగ్రెస్, ఎండిఎంకె, సిపిఐఎంఎల్, లిబరేషన్ వంటివారు కూడా ఈ లేఖపై సంతకాలుచేసారు. ఆమ్ ఆద్మీపార్టీ మాత్రం సమావేశానికి హాజరుకాలేదు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేయాలని ప్రత్యేక లేఖరాయాలని నిర్ణయించింది. ఎన్సీపీ ఎస్‌పి కూడా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేయాలన్న పార్టీల కూటమిలోకి రాలేదు. ప్రతిపక్ష పార్టీలు ఎక్కువశాతం పహల్గాంవ్ ఉగ్రదాడి తర్వాత ప్రత్యేక సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేయడంలేదన్న వాదనలు లేవదీస్తున్నారు.

## భారత్‌ను టార్గెట్ చేసేవారికి దూరంగా ఉండండి

### కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్

**ఒట్టావో, జూన్ 3:** భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటువాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూఢిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వకమైన, బలమైన సంబంధాలను కొనసాగించలేదన్నారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు. వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నో యేళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన సంబంధాలు ఏర్పచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీసెమిట్‌లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇది మాత్రమే ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు.

## ప్రీమియం ప్రభుత్వానిది.. బెనిఫిట్ అదానీకి!



### రాహుల్ తీవ్ర ఆరోపణలు

**న్యూఢిల్లీ, జూన్ 3:** ప్రభుత్వరంగంలోని ఎల్ఐసి ఆదానిగ్రూప్‌లో ఐదువేల కోట్లు పెట్టుబడులు కుమ్మరించడంపై తీవ్ర ఆరోపణలుచేసారు. ప్రీమియం ప్రభుత్వానిది, బెనిఫిట్ ఆదానికి అని వ్యాఖ్యలుచేసారు. ప్రైవేటు సంస్థలకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వ సంస్థల నిధులు దుర్వినియోగంచేస్తున్నారని, ప్రభుత్వసంస్థల నిధులు భారీ మొత్తంలో పెట్టుబడులు ఎందుకు పెట్టారో తెలియజెప్పాలన్నారు. మనీ, పాలసీ, ప్రీమియంలు ప్రభుత్వానివని, సెక్యూరిటీ, సర్దుబాటు, బెనిఫిట్ మొత్తం ఆదానికి చేకూరుస్తున్నారని రాహుల్ తన సోషల్ మీడియాలో పోస్టు చేసారు. ఆదాని పోర్టులు, స్పెషల్ ఎకనమిక్ జోన్‌లు భారత్‌లోని అతిపెద్దసమీకృత రవాణా సంస్థగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 15 ఏళ్ల నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లను ఆదాని సెజ్ ఎల్ఐసినుంచి సమీకరించింది. ఈ ఎన్‌సిడి లకు సాలీనా7.75 కూపన్‌రేటును ప్రకటించింది.

ఆప్‌సెజ్ ఆర్థిక స్థిరత్వం పటిష్టంగా ఉందని, దేశీయంగా క్రెడిట్‌రేటింగ్ స్థిరంగాను, ట్రిపుల్ ఎ రేటింగ్‌తో ఉంది. కాగా వీటిని ఎల్ఐసి పూర్తిగా కొనుగోలుచేసింది. బిఎస్ఇలో ఈ డిబెంచర్లను లిస్టింగ్ చేస్తున్నట్లు ఆప్‌సెజ్ ప్రకటించింది. ప్రజలనుంచి ప్రీమియం రూపంలో వసూలు చేసిన సొమ్మును ఎల్ఐసి భారీ ఎత్తున ఆదాని గ్రూపులో పెట్టుబడులుపెట్టిందని ఆరోపించారు. ఎల్ఐసి ప్రభుత్వరంగంలోని ఆర్థిక సంస్థ కాగా భారతీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెడుతోంది.

# నగర, పట్టణ ప్రాంతాల్లో చెత్త సమగ్ర నిర్వహణపై ప్రత్యేక ప్రణాళిక

**విజయవాడ,జూన్ 3,ప్రభాతవార్తప్రతినిధి:**, నగర,పట్టణ ప్రాంతాల్లో అధ్వాన్నంగా మారుతున్న చెత్త సమగ్ర నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించింది. సర్క్యులర్ ఎకానమి పేరుతో ప్రస్తుతం సేకరిస్తున్న చెత్త నుండి తొమ్మిది రకాల వస్తువులను ఆదాయ వనరులుగా గుర్తించింది. అక్కడే చెత్తను నిర్వహించడంతోపాటు సేకరించిన వస్తువులనూ అక్కడికక్కడే కొనుగోలుదారులకు అమ్మే విధంగా ప్రణాళిక సిద్ధం చేసింది. మిగిలిన పొడిచెత్త నుండి విద్యుత్ తయారీకి గుంటూరు, విశాఖపట్నంలో ఉన్న చెత్త నుండి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు తరలించాలని నిర్ణయించారు. దీనిపైముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. చెత్త నుండి సేకరించే మెటీరియల్ ఎవరు కొంటారు, ఎవరికి అమ్మాలనే అంశాలపై సంస్థ ప్రతినిధులు సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. ప్రస్తుతం నగర ప్రాంతాల్లో సేకరిస్తున్న చెత్త నుండి ప్లాస్టిక్, గ్లాసు, పేపర్, కార్డ్‌బోర్డు, క్లాత్ వంటి తొమ్మిది రకాల వస్తువులను వేరు చేయనున్నారు. దీనికోసం ప్లాంట్లలో ఆధు నాతన పద్ధతితో యంత్రాలను వినియోగించ నున్నా రు. అక్కడ మానవ వినియోగాన్ని తగ్గించనున్నారు. మిగిలిన చెత్త ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయనున్నారు. దీనికోసం కడప, కర్నూలు, విశాఖపట్నం, గుంటూరులో ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతోపాటు కంపోస్ట్ ఎరువుల తయారీ కూడా చేపట్టనున్నారు. చెత్త సేకరణ ద్వారా వచ్చే ఆహార వ్యర్థాల ద్వారా కంపోస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకో నున్నారు. సేంద్రీయ ఎరువుల ద్వారా పొలాల్లో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. డంపింగ్ యార్డులు లేకుండా చర్యలు చెత్త నిర్వహణలో భాగంగా నగర ప్రాంతాల్లో డంపింగ్ యార్డులు ఎత్తేయనున్నారు. ఇప్పటికే చెత్త నిర్వహణ పట్టణ ప్రాంతాలకు పెద్ద సమస్యగా ఉంది. నగరాల్లో తయారయ్యే చెత్తను చుట్టుపక్కల గ్రామాల సమీపాల్లోని ప్రభుత్వ స్థలాల్లో వేస్తున్నారు. అక్కడ ఇదొక పర్యావరణ సమస్యగా తయారవుతోంది. దీని తరలింపు కూడా ఖర్చుతో కూడుకున్న వ్యవహారంగా ఉండటంతో చెత్తను ఎక్కడికక్కడ సేకరించి ఆదాయ కేంద్రాలకు తరలించనున్నారు. భవిష్యత్‌లో డంపింగ్ యార్డులు లేకుండా చేయాలనేది తమ ఉద్దేశంగా ఉం దని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు చెప్పారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 1000 టన్నులకుపైబడి చెత్త ఉత్పత్తి అవుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వస్తున్న చెత్తను కూడా కలిపితే ఇది ఇంకా పెరుగుతుంది. ప్రస్తుతం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా పట్టణ ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త నిర్వహణపై దృష్టి సారించారు. సేకరించిన చెత్తను రాష్ట్రంలో 52 పాయింట్లకు తరలించనున్నారు.

అక్కడ చెత్త నుండి తొమ్మిది రకాల వస్తువులను వేరుచేసి వాటిని అమ్మడం ద్వారా సంపద సృష్టి కేంద్రాలుగా మార్చనున్నారు.


మీడియాతో మాట్లాడుతున్న సాకే శైలజానాథ్

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏం చేసిందని సంబరాలు చేసుకుంటారు?

### - మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్

**అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ఏం చేశారని సంబరాలు చేసుకుంటారు..? సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి అమలు చేయనందుకా, ఇంటింటికి వచ్చి రేషన్ పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిలుపుదల చేసినందుకా..? అని మాజీ మంత్రి, శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ప్రశ్నించారు. ఏడాది కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు ఏవి నెరవేర్చకుండా దగా చేసిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాలుగో తేదీన వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నట్లు బూణ వెల్లడించారు. మంగళవారం అనంతపురం వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడితే అమరావతి అంటున్నాడని, ఒక ప్రాంతం అభివృద్ధి పేరుతో ఇతర ప్రాంతాలను దూరంగా నెట్టివేసే ప్రయత్నం జరుగుతోందన్నారు. సీఎంకు అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు జిల్లాలు కనపడవా అని ఆయన ప్రశ్నించారు. గాలేరు నగరి ప్రాజెక్టు గురించి పట్టించుకోలేదని, రాయలసీమ ఎత్తి పోతల పథకం ఊసే లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో కనిపించని భయానక వాతావరణం కనిపిస్తోందన్నారు. ఇన్నాళ్లు వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారులకు సహాయం అందుతోందా..? సూపర్ సిక్స్ పథకాలు తమకు అందేది ఎన్నడూ అని ప్రజలను భయం వెంటాడుతోందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలిచేందుకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా ఒత్తిడి తెచ్చేందుకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఆందోళన చేసేందుకు వైసిపి యత్నిస్తోందని, అందులో భాగమే జూన్ 4వ తేదీన నిరసన కార్యక్రమాలు అన్నారు. శింగనమల నియోజకవర్గానికి సంబంధించి నార్పల మండల కేంద్రంలో నాలుగో తేదీన పెద్ద ఎత్తున వెన్నపోటు దినాన్ని నిర్వహిస్తున్నామని.. ఈ కార్యక్రమంలో కార్యక్రమం, ప్రజలంతా హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సూపర్ సిక్స్ హామీల పేరుతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా లక్షా40వేల కోట్ల వరకు అప్పులు చేశారన్నారు. ఏడాది కాలంలో 70 వేల కోట్ల రూపాయలు ప్రజలకు నేరుగా అందాల్సి ఉన్నా... ఒక రూపాయి కూడా అందించలేదన్నారు. గతంలో ఇంటి వద్దకే రేషన్ అందిస్తుంటే ఈరోజు మళ్లీ రేషన్ దుకాణాల వద్దకు ప్రజలను పిలిపించి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు అని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.. ఓవైపు అమరావతి అంటూ మరోవైపు అనంతపురం జిల్లా వంటి వెనుకబడిన ప్రాంతాలకు ద్రోహం చేస్తున్నారని విమర్శలు చేశారు. ప్రజలకు ఏమి చేయకుండా అన్ని తానే చేశానని మళ్లీ మాటలు చెప్పుకుంటున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పే విధంగా వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నట్లు శైలజనాథ్ తెలిపారు. వైసీపీ ఆధ్వర్యంలో నాలుగో తేదీన జరిగే నిరసన కార్యక్రమాలు అన్ని శాంతియుత పద్ధతుల్లో జరుగుతాయన్నారు. ఆయా నియోజకవర్గాల్లో వైసిపి కార్యకర్తలు, నాయకులు ప్రజలతో కలిసి ర్యాలీలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు సమర్పించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలి : మంత్రి అనగాని

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** వెన్నుపోటు దినమంటూ జగన్ కొత్త నాటకానికి తెరలేపారని మంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు . ఐదేళ్ల ప్రజలకు చేసిన మోసానికి జగన్ ప్రాయశ్చిత్తం చేసుకోవాలని సూచించారు. జూన్ 4న వైకాపా నేతలు పశ్చాత్తప దినంగా నిర్వహించుకోవాలి. కూటమి ప్రభుత్వ పాలన చూసి ఆ పార్టీ నేతలు ఓర్వలేకపోతున్నారు. అలవాటు ప్రకారం అసత్యాల ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. తల్లి చెల్లిని వెన్నుపోటు పొడిచిన జగన్‌ను ప్రజలు నమ్మట్లేదు. ఇదే వైఖరి కొనసాగితే వైకాపా పరిస్థితి గుండున్నానే అని అనగాని విమర్శించారు. దళితులను జగన్ దగా చేసిన చరిత్రను ప్రజలు ఎవరూ మర్చిపోలేరని మంత్రి డీబీవీ స్వామి అన్నారు. కుట్ర పూరిత రాజకీయాలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు.




## వెన్నుపోటు దినం విజయవంతం చేద్దాం!

### చంద్రబాబు హామీలు..లోకేష్ రెడ్‌బుక్‌పై నిలదీద్దాం!

### చిత్తూరు జిల్లా వైసిపి అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి

**చంద్రగిరి, జూన్ 3 ప్రభాతవార్త:** వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని వైసిపి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక నాగాలమ్మ మలుపు వద్ద గల ఓ కల్యాణ మండపంలో మంగళవారం వైసిపి చంద్రగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం కో+సం చంద్రబాబు అలివిగాని హామీలను ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన చంద్రబాబు నిధులు లేవని చెప్పడం ప్రజలను నిలువునా మోసం చేయడమే అన్నారు. నయవంచనతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసిపి చంద్రగిరి నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో బుధవారం (జూన్ 4న) వెన్నుపోటు దినం కార్యక్రమం ద్వారా టవర్ క్లాక్ వద్ద నిరసన వ్యక్తం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్ పరిశీలకుడు, ప్రత్యేక ఆహ్వానితుడు చావా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం చంద్రగిరి నుండే అమలు చేయడం ప్రారంభించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఫలితాలు వెళ్ళడికాగానే వైసిపి నాయకులు, కార్యకర్తలపై భౌతికదాడులు, ఆస్తుల విధ్వంసం చేపట్టినట్లు దుయ్యబట్టారు. అనంతరం చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ చంద్రగిరిలో మాఫియా రాజ్యమేలుతొందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3 వేలు నిరుద్యోగ భృతి ఇప్పటి వరకు ఎంత మందికి ఇచ్చారంటూ ఎద్దేవా చేశారు.

## మూడు సర్వజన ఆసుపత్రుల్లో క్యాథ్ ల్యాబ్‌లు

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** నెల్లూరు. శ్రీకాకుళం, తిరుపతిలోని సర్వజన ఆసుపత్రుల్లో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో గుండె పరీక్షల నిర్వహణకు సంబంధించిన క్యాథ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటితో పాటు విశాఖలోని చాతీ ఆసుపత్రిలో తొలిసారిగా సీటీ స్కాన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.ఇందుకు రూ.27 కోట్లు వెచ్చించనున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. క్యాథ్ ల్యాబ్‌లయంత్రాల ఖరీదుకు రూ.17 కోట్లు ఖర్చు చేయనుంది.

## వేదోక్తంగా ప్రారంభమైన నవగ్రహ మండప ప్రతిష్ఠ


నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పూజాదికాలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 3, ప్రభాతవార్త** బెజవాడ దుర్గమ్మవారి ఆలయంలో వేంచేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయ ప్రాంగణంలో మంగళవారం నవగ్రహ మండప ప్రతిష్ఠ కార్యక్రమాలు వేదోక్తంగా నిర్వహించారు. విఘ్నేశ్వరపూజ, రుత్విక్ వరణ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, అంకురార్పణ, క్షీరాధివాసం, మండప పూజలు, మూలమంత్ర హవనములు, అధివాసములు వేదమంత్ర పఠనాల నడుమ నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒ వికె శీనా నాయక్, ఆలయ ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, మల్లేశ్వర శాస్త్రి, ఉప ప్రధాన అర్చకులు కోట ప్రసాద్, వేదపండితులు, అర్చకస్వాములు పాల్గొన్నారు.



## డ్రగ్స్ దందాపై అత్యున్నత విచారణ జరపాలి

### - ఎంపి డాక్టర్ గురుమూర్తి

**వెంకటగిరి, జూన్ 3, ప్రభాతవార్త** డ్రగ్స్ దందాపై అత్యున్నత విచారణ జరపాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి డిమాండ్ చేశారు. సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రికి లేఖ లేక రాసినట్లు తెలిపారు. తిరుపతి నగరంలోని ఎమ్మార్‌పల్లిలో ఏఆర్ కార్యాలయంలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్ డ్రగ్స్ వ్యవహారంలో పట్టుబడితే, నా దగ్గర విధులలో లేని వ్యక్తికి సంబందించిన వ్యవహారాన్ని నాకు అంటగట్టాలని చూడడం టీడీపీ దగాకోరుతనానికి నిదర్శనమని ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఒకప్పుడు తన దగ్గర గన్‌మ్యాన్‌గా పని చేసిన ఏఆర్ కానిస్టేబుల్ గుణశేఖర్‌ను, ఈ ఏడాది ఫిబ్రవరి 26న ప్రభుత్వానికి తిరిగి పంపానని గుర్తు చేశారు. ఇవన్నీ తాను చెప్పడం కాదని, సంబంధిత రికార్డులు ప్రభుత్వం వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ అంశంపై సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి లేఖ రాసినట్లు తెలిపారు. ప్రజలిచ్చిన బాధ్యతల్ని నిర్వర్తించడం మినహా, తనకు ఇతర అంశాల గురించి తెలియదని స్పష్టం చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలైన తిరుపతి, తిరుమలలో శాంతిభద్రతలు కొరవడ్డాయని, తగిన చర్యలు తీసుకోవాలని ఇటీవల కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షాకి లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తనపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసేవాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకూ పోరాడుతానని ఆయన హెచ్చరించారు.

## అపోలో యాజమాన్యం నుండి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి విముక్తి కల్పించండి

### - నిజ నిర్ధారణ కమిటీ ఎదుట ప్రభుత్వ ఆసుపత్రి పోరాట కమిటీ నాయకులు

**చిత్తూరు, జూన్ 3 ప్రభాతవార్త:** చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో యాజమాన్యం నుండి విముక్తి కల్పించి సామాన్య రోగులకు నాణ్యమైన వైద్యం అందించడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిజ నిర్ధారణ కమిటీ ఎదుట చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు కోరారు. చిత్తూరు అపోలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల చోటు చేసుకున్న నిర్లక్ష్య వైద్య సేవలపై అందిన ఫిర్యాదుల మేరకు ప్రభుత్వం నిజ నిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సభ్యులు మంగళవారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి విచారణ నిర్వహించడంతో ప్రభుత్వ ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు కమిటీ సభ్యులను కలిసి అపోలో ఆసుపత్రి వైద్యులపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో యాజమాన్యం వ్యాపార కేంద్రంగా మార్చి అది ఒక రీసెర్చ్ సెంటర్‌గా రెఫరల్ ఆసుపత్రిగా తప్ప పేద బడుగు వర్గాల ప్రాణాలతో చెలగాటమడుతున్నదని సాక్ష్యాలతో కమిటీ సభ్యులకు వివరించారు. ఇటీవల చిత్తూరు ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన దుర్గను ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు వున్నప్పటికీ ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా కట్టు కట్టి పంపడంతో ఆమె మృతి చెందిందని కమిటీ కో-ఆర్డినేటర్, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్ షణ్ముగం కమిటీ సభ్యులకు వివరించారు. అలాగే రెండు రోజుల క్రితం యానాది కులానికి చెందిన 4 సంవత్సరాల పసిపాప సర్జరీ చేసుకోవడానికి ఆసుపత్రికి వస్తే ఇక్కడ చేయడం సాధ్యం కాదని రెఫర్ చేశారని, తాను దగ్గరుండి ప్రైవేటు ఆసుపత్రిలో డబ్బులు చెల్లించి సర్జరీ చేయడం జరిగిందన్నారు. ఒక నిరుపేద మహిళ తలకు గాయమై సోమవారం చికిత్స నిమిత్తం చిత్తూరు అపోలో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే ఎలాంటి పరీక్షలు నిర్వహించి కుట్లు కుట్టి పంపడం జరిగిందన్నారు. ఆసుపత్రి పోరాట కమిటీ సభ్యులు చెప్పిన విషయాలను ఆలకించిన కమిటీ సభ్యులు ఇక్కడ చెప్పిన విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లోని పిహెచ్‌సిలు, సిహెచ్‌సిల నుండి పేద ప్రజలు వైద్యం కోసం వస్తుంటారని, అపోలో సంస్థ వ్యాపార ధృక్పదంతో ఆసుపత్రిని నిర్వహిస్తుండటంతో రోగులకు సరైన న్యాయం జరుగడం లేదని, నిష్పక్షపాతంగా నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని పోరాట కమిటీ సభ్యులు కమిటీ సభ్యులను కోరారు. ఇప్పటికే చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిని అపోలో నుండి రక్షించాలని కోరుతూ 27 వేల మందికి పైగా ప్రజలు సంతకాలు చేశారన్నారు.

## 'అమృతపథకం'లో భారీస్థాయిలో అవినీతి

### :కావలి ఎమ్మెల్యే దగుమాటి



**కావలి (నెల్లూరు), జూన్ 3, ప్రభాతవార్త :** కావలి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రవేశపెట్టిన అమృతపథకం పనుల్లో వైసిపి పాలనలో భారీస్థాయిలో అవినీతిచోటుచేసుకుందని, కోట్లాదిరూపాయలు దిగమింగారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తనదైనశైలిలో తీవ్రస్థాయిలో అవినీతి ఆరోపణాస్త్రాలు సంధించారు. జూన్ 4వ తేదీకి ఎమ్మెల్యేగా విజయం సాధించి సంవత్సరం అవుతున్న సందర్భంగా మంగళవారం ఆయన వివిధ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పురప్రముఖులు, వివిధ వర్గాలవారికి ఏడాదిలో జరిగిన అభివృద్ధి, వైసిపిపాలన 5యేళ్ల కాలంలో జరిగిన విధ్వంసంపై కావలి పట్టణంలోని దొడ్ల మనోహర్‌రెడ్డి, నారాయణ కళ్యాణమండపంలో "పవర్‌పాయింట్ ప్రజంటేషన్" ఇచ్చారు. జర్నలిస్టుల ముసుగులో అమృతపథకం పైలాన్ విధ్వంసం చేశారని దుయ్యబట్టారు. అమృతపథకం పైలాన్ కూల్చబోతున్నారన్న సమాచారం తెలుసుకుని, దానిని కూల్చవద్దని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, అప్పటి డిఎస్పీ, కమీషనర్, తహశీల్దార్లకు 2020 ఏప్రిల్ 10వ తేదీన జర్నలిస్టులు వినతిపత్రాన్ని అందచేయడం జరిగిందన్నారు. అదే రోజున ఆనాటి వైసిపి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి జూన్ 12వ తేదీన ప్రెస్‌క్లబ్ ఏర్పాటు శంకుస్థాపన చేస్తానని తెలిపిన వీడియో, 11వ తేదీరాత్రి జరిగిన విధ్వంసం, మందాటి చెరువులో వాటి శిథిలాల వీడియోను ఎమ్మెల్యే దగుమాటి ఈ సందర్భంగా బహిర్గతం చేశారు. పైలాన్ స్థలంలో ప్రెస్‌క్లబ్ వద్దని, జర్నలిస్టులు వాదించినా మాజీ ఎమ్మెల్యే పెడచెవినపెట్టారని, 11వ తేదీ అర్ధరాత్రి పైలాన్‌ను కూల్చివేసి 12వ తేదీ ఆ స్థలంలో శంకుస్థాపనకు రావడం కూడా జరిగిన విషయాన్ని మాజీ ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు మాజీ ఎఎంసి ఛైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి తెలిపిన వీడియోను ఈ సందర్భంగా ప్రదర్శించారు. పైలాన్‌లో జరిగిన అవినీతి కనబడకుండా ఉండడానికి జర్నలిస్టులను అడ్డుపెట్టుకుని ప్రెస్‌క్లబ్ ఏర్పాటుచేస్తానని వారిని నమ్మించి మోసం చేయడం జరిగిందన్నారు. ఈ కూల్చివేత విషయంలో జర్నలిస్టులు మౌనంగా ఉండడంతో అప్పట్లో వార్తలు వెంటనే రాలేదన్నారు. ప్రభుత్వ ఆస్తి పైలాన్ ధ్వంసమైతే ఆ పైలాన్‌ను ఆఫ్ట్రాల్ అంటూ ప్రతాప్‌రెడ్డి మాట్లాడడం దుర్మార్గమన్నారు. 57.92 కోట్లతో అమృతపథకం టెండర్లను కెఎస్ఎల్ఆర్ కంపెనీ దక్కించుకుందన్నారు. ట్యాంకులు మాత్రమే కట్టారన్నారు. 160 కిలోమీటర్ల పైప్‌లైనుకుగాను 83 కిలోమీటర్ల పైప్‌లైను వేయకుండా 13కోట్లు దోచుకున్నారన్నారు. ఈ డబ్బులు ఎవరిజేబుల్లోకి వెళ్లాయో నిజం బయటకు రావాలన్నారు. పైప్‌లైన్ వేయకుండా త్రాగునీటి కొరత సృష్టించడం ద్వారా గత వైసిపి ప్రభుత్వం 5యేళ్లు నీటి ట్యాంకర్లతో 9.55కోట్లరూపాయల నిధులు వెచ్చించడం జరిగిందన్నారు. పనులు జరగకపోవడంవల్ల అమృతపథకం కింద ప్రజలనుండి వసూళ్లు కావాల్సిన నీటిపన్ను 4.51కోట్లరూపాయలను కోల్పోవలసి వచ్చిందన్నారు.

## క్రీడలతో మానసిక-శారీరక ఆరోగ్యం: ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూన్ 3, ప్రభాతవార్త :** క్రీడలతో మానసిక-శారీరక ఆరోగ్యం, క్రీడాస్ఫూర్తి, స్నేహభావాలు పెంపొందుతాయని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని జివిజె జెడ్‌పి బాలుర హైస్కూలులో మంగళవారం సమ్మర్ క్రికెట్ కోచింగ్ పూర్తిచేసుకున్న క్రీడాకారులకు శిక్షణ సర్టిఫికెట్లను మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి రాజగోపాల్ పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. కృష్ణా డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ రాజేంద్ర నెల రోజుల సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంపు నిర్వహించటం అభినందనీయమని ప్రశంశించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈతల పోటీల్లో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ముగ్గురు బాలురు విశేష ప్రతిభ ప్రదర్శించి 14 పతకాలు సాధించటంపట్ల ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అభినందించారు. జగ్గయ్యపేట, మణుగూరు బాలురు పొలది వివేక్, కూచిపూడి సుబ్రహ్మణ్య కృష్ణ, కూచిపూడి రేవంత్ హైదరాబాద్ నల్లగండ్ల ఎపిస్టెమో వికాస్ లీడర్‌షిప్ టోర్నిలో పాల్గొని ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన విషయం విదితమే. ఈసందర్భంగా మంగళవారం తనను కలిసిన విజేతలతోపాటు, కోచ్ పొట్టాబత్తిన పాండురంగారావు, పొట్టాబత్తిన సందీప్‌లను వీరు అభినందించారు. జగ్గయ్యపేట పట్టణంలో బైపాస్ రోడ్డు కూడలివద్ద ప్రధాన రహదారిపై ఏర్పాటుచేస్తున్న ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌ను ముఖ్య అతిధిగా ఆహ్వానించినట్లు విగ్రహ ప్రతిష్ఠ కోర్‌కమిటి ప్రతినిధులు మంగళవారం తెలిపారు.

## గుకేశ్‌ది చరిత్రాత్మక విజయం ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** నార్వే చెస్ టోర్నీలో ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌ను ఓడించి ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ చరిత్ర సృష్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ఈ సందర్భంగా గుకేశ్‌ను అభినందించారు. గుకేశ్ చరిత్రాత్మక విజయం సాధించారు. భారత చెస్ రంగంలో ఇదో స్ఫూర్తివంతమైన అధ్యాయం. ఏపీలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది. అంతర్జాతీయంగా గుర్తింపురావడానికి కృషి చేస్తుంది అని "ఎక్స్"లో పేర్కొన్నారు.

## ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ సిలైజకి సిఎస్ కె.విజయానంద్‌తో భేటీ

**విజయవాడ,3 జూన్.ప్రభాతవారప్రతినిధి:** ఆస్ట్రేలియా కౌన్సల్ జనరల్ సిలైజకి, డిప్యూటీ కౌన్సల్ జనరల్ డేవిడ్ ఈగిల్సన్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.ఈసందర్భంగా వారు వివిధ అంశాలకు సంబంధించి కొద్ది సేపు సిఎస్ కె. విజయానంద్ తో చర్చించారు. రాష్ట్రానికి ఆయా రంగాల్లో పరిపూర్ణ సహకారం అందిస్తామని ఆస్ట్రేలియా కౌన్సల్ జనరల్ సిలైజకి,డిప్యూటీ కౌన్సల్ జనరల్ డేవిడ్ ఈగిల్సన్ తెలిపారు.

## పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు వివరాలు వెల్లడించాలి : సిపిఎం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం -బనకచర్లల ప్రాజెక్టు పూర్తి వివరాలను బహిరంగంగా వెల్లడించాలని సిపిఐ(యం) డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి మంగళవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఓ ప్రకటనను విడుదల చేశారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్టును స్వీయ ఆర్థిక (సెల్ఫ్ ఫైనాన్స్) ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి చెప్పినట్లు అధికారులు ప్రకటించారు.. అంటే దీని అర్థం ఏమిటి ? ఇది ఎలా అమలవుతుంది ? ప్రజలపై భారాలు వేస్తారా ? పూర్తి ప్రాజెక్టు వివరాలను బహిరంగంగా వెల్లడించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఆచరణ సాధ్యం కాని ఈ భారీ ప్రాజెక్టు చుట్టూ తిప్పి తక్షణం పూర్తి చేసుకోగలిగిన వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడే నీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యం తగునా ? అని ప్రశ్నించారు.

## విపత్తుల నిర్వహణలో అత్యంత కచ్చితమైన సమాచారం

**విజయవాడ జూన్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇస్రో సహకారంతో ఆర్టీజీఎస్ అవేర్ ప్లాట్‌ఫాంను మరింత అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాలనలో స్పేస్ టెక్నాలజీని విస్తృతంగా ఉపయోగించుకోవడంతో పాటు వ్యవసాయ వాతావరణ, విపత్తుల నిర్వహణ, పట్టణ ప్రణాళిక తదితర 42 కు పైగా అప్లికేషన్లలో ఇస్రోతో కలిసి పనిచేయనుంది. దీనిలో భాగంగా షార్ ఆర్టీజీఎస్ మధ్య సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పందం కుదిరింది. షార్ డైరెక్టర్ రాజరాజన్, ఆర్టీజీఎస్ ఈఈఓ ప్రఖర్ జైన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు .

## వెన్నుపోటు- గొడ్డలివేటు పేటెంట్ జగన్‌రెడ్డికే పరిమితం

### కుంభకోణాల నుండి ప్రజల దృష్టిని మళ్ళించేందుకే

### వైఎస్ఆర్సీపి ధర్నాల డ్రామా : టిడిపి ధ్వజం

**జగ్గయ్యపేట, జూన్ 3, ప్రభాతవార్త :** నవరత్నాల పేరుతో నవ మోసాలుచేసి పేద ప్రజలకు వెన్నుపోటు పొడిచిన వైఎస్ జగన్మోహనరెడ్డి తాను చేసిన అవినీతి కుంభకోణాల నుండి ప్రజల దృష్టిమరల్చేందుకు ధర్నాల డ్రామా మొదలుపెట్టిందని, వెన్నుపోటు-గొడ్డలివేటు పేటెంట్ జగన్‌రెడ్డికే సొంతమని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ నివాసంలో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో రఘురామ్, స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ పలువురు నియోజకవర్గ నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఇంత వరకు ఏప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలను కూటమి ప్రభుత్వం అమలుచేసిందన్నారు. బిసిల వెన్నుపోటుతోనే జగన్ కుటుంబం బెరైటీస్ గని యజమాని అయ్యిందన్నారు. కాంగ్రెస్ పార్టీని అడ్డంపెట్టుకుని లక్షకోట్లు దోచుకుని అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి శివకుమార్ స్థాపించిన వైసిపిని కబ్జాచేసి అతడ్ని వెన్నుపోటు పొడిచిన ఘనుడు జగన్‌రెడ్డి అంటూ విమర్శించారు. ఎత్తుకుని పెంచిన బాబాయిని గొడ్డలివేటుతో నరికి చంపిన కిరాతకుల్ని కాపాడుతూ రక్తసంబంధానికి వెన్నుపోటు పొడిచి, ఆస్తికోసం తల్లి, చెల్లిని ఇంటి నుండి గెంటేసి కుటుంబ వ్యవస్థకు వెన్నుపోటు పొడిచిన జగన్‌రెడ్డి గురించి రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు.అన్నక్యాంటీన్లు రద్దుచేసి పేదల వెన్నుపోటు పొడిచి, ఐదేండ్ల పాలనలో 85 శాతం హామీలకు ఎగనామంపెట్టి, మద్యపాన నిషేదంపై మాటతప్పి విషపూరిత మద్యాన్ని అమ్మకాలుచేసి ప్రజల ఆరోగ్యాలకు వెను న్నపోటుపొడిచి, మెగా డిఎస్సీ హామీపై యువతకు వెన్నుపోటు పొడిచిన జగన్‌రెడ్డి చరిత్ర చెప్పుకుంటూపోతే గంటల వ్యవధి పడుతుందని విమర్శించారు.

## మహిళా ఎంటర్ ప్రెన్యూర్‌లు వీర నారీ మణులు

### సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ వి. వెంకటరెడ్డి

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక రాష్ట్రంలో దేశ రక్షణలో సైనిక కల్నల్ చనిపోవటం స్ఫూర్తిగా తీసుకొని వారి కుటుంబాలకు ఆదరణ కల్పించేందుకు వీర రత్న ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందని రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్ర సైనిక వెల్ఫేర్ డిపార్ట్ మెంట్ ఆధ్వర్యంలో వీర నారీ మణులను చైతన్యవంతులను చేసే అవగాహన కార్యక్రమాన్ని కర్ణాటకకు చెందిన వీర రత్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో, గ్రాండ్ మినర్వ హోటల్ లో మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకటరెడ్డి వీర నారీ మణులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ రక్షణలో వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలే వీర నారీ మణులు అని వారిలో చైతన్యం తీసుకురావడంతోపాటు వారి కుటుంబాలకు మేమున్నామని ఆదరణ కల్పించేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల కుటుంబాలకు కావాల్సిన వనరులను అందించి, వారి కుటుంబాల్లోని వీర నారీ మణులను మహిళా ఎంటర్ ప్రెన్యూర్ లుగా తీర్చిదిద్ది, వారి కుటుంబాలకు ఆసరాగా నిలచేందుకు వీర రత్న ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ సంస్థ కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలతోపాటు ఆంధ్రపదేశ్ లోను వారి సేవలను విస్తరించే విధంగా వీర నారీ మణులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.

4-6P g7exHMNWJQE.qxd:4-6P g7exHMNWJQE.qxd 01/01/01 9:47 AM Page 1



# మిస్ ఇంగ్లండ్ ఆరోపణల్లో వాస్తవం లేదు

## మిస్ వరల్డ్ పోటీలకు రాష్ట్ర ప్రభుత్వ ఖర్చు రూ.10 కోట్లే

### మిగతా రూ. 21 కోట్లు స్పాన్సరర్ల ద్వారా వచ్చాయి

### పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** మిస్ వరల్డ్ పోటీల నిర్వహణకు సుమారు రూ. 31 కోట్ల ఖర్చు అయిందని, వీటి ద్వారా తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం సచివాలయంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్ వేదికగా తెలంగాణ పర్యాటక ప్రమోషన్, సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించడమే లక్ష్యంగా నిర్వహించిన మిస్ వరల్డ్ 2025 పోటీలు విజయవంతం అయ్యాయని, మిస్‌వరల్డ్ ఈవెంట్‌ను అపూర్వవిజయంగా నిలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా మంత్రి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పర్యాటకం, హస్తకళలు, చేనేత ఉత్పత్తులకు మంచి ప్రమోషన్ వచ్చిందని, మన సంస్కృతి, సాంప్రదాయాలు, ఆహారపు అలవాట్లను ప్రపంచానికి పరిచయం చేశామని, ఆ వేడుకల నిర్వ హణ, ఆతిథ్యం పట్ల కంటెస్టెంట్లు, మిస్ వరల్డ్ సంస్థ ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు సైతం ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు అభినందించాల్సి పోయి విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ రూ.31 కోట్లలో, స్పాన్సర్ల ద్వారానే రూ.21 కోట్లు వచ్చాయని, ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.10 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. మరో రూ.12 కోట్ల ఆదాయంపై ఒప్పందాలు ఉన్నాయని వివరిం చారు. ఈ పోటీలపై కొందరు తప్పుడు ప్రచా రం చేశారని, గొప్పగా కార్య క్రమం నిర్వహిస్తే పలుచన చేయాలని చూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విపక్షాల విమర్శలు చూసి నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం లేదన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.200 కోట్లు ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుకు సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌కు రావాలా? అబిడ్స్ చౌరస్తాకు రావాలా? రూ.200 కోట్లు ఖర్చు అయినట్లు నిరూపించకుంటే ముక్కు నేలకు రాయాలి.. అని మంత్రి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పాలనలో టూరిజం ప్రమోషన్లకే రూ.115 కోట్లకు పైగా ఖర్చు చేశారని తెలిపారు. ఇంత పెద్ద ఈవెంట్‌ను తక్కువ ఖర్చుతో ఘనంగా నిర్వహిం చామన్నారు. సొంత పత్రికలు, మీడియా, సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేశారని, అందగత్తెల కాళ్లు కడిగారని విష ప్రచారం చేశారని మండిపడ్డారు. ఐఏఎస్ అధికారులతో కాళ్లు మొక్కించుకున్న ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. కంటెస్టెంట్లకు 30 తులాల బంగారం ఇచ్చారనేది పచ్చి అబద్ధం అని, చౌమహల్లా ప్యాలెస్ విందులో ఒక్కో ప్లేట్ భోజనానికి లక్ష రూపా యాలు ఖర్చు చేశారనేది అవాస్తమని, ఒక్కో ప్లేట్‌కు అయిన ఖర్చు రూ. 8,200 మాత్రమేనని స్పష్టం చేశారు. తన పట్ల మిస్‌బిహేవ్ చేశారని మిస్ ఇంగ్లాండ్ మిల్లా మ్యాగీ చేసిన ఆరోపణలను మంత్రి జూపల్లి ఖండించారు. ఆమె ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. దీనిపై కొందరు బీఆర్ఎస్ నాయకులు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, అవన్నీ అభూతక కల్పనలేనని చెప్పారు. మిస్ ఇంగ్లాండ్‌ను ఇబ్బంది పెట్టారనేది వాస్తవం అయితే మిగతా 108 మంది పోటీదారులు చివరి వరకు ఉండేవారు కాదన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులకు వచ్చిన వాళ్లు చివరిదాకా చాలా హ్యాపీగా ఉన్నారని చెప్పారు. ఏమీ జరగని దానికి ఏదో జరిగినట్టు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వాళ్లను ఇబ్బంది పెడితే.. మళ్లీ మళ్లీ తెలంగాణకు రావాలని ఉందని ఎందుకు చెబుతారని ప్రశ్నించారు మిస్ వరల్డ్ విన్నర్ గా గెలిచిన థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాతకు తెలంగాణ ఆతిథ్యం, ఇక్కడి పర్యాటక ప్రాంతాలు నచ్చాయని చెప్పారు. తన జీవితంలో హైదరాబాద్‌ను మరువ.. అవకాశం వస్తే మళ్లీ ఇక్కడికి వస్తానని ఓపల్ సుచాత చెప్పారన్న విషయాన్ని మంత్రిగుర్తు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మిస్‌వరల్డ్ పోటీలను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతంగా నిర్వహించడాన్ని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతు న్నాయన్నారు. ప్రజల దృష్టి మరల్చేందుకు అనవసర విషయాలను లేవనెత్తుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం అసత్యాలను ప్రచారం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి, పర్యాటక శాఖ డైరెక్టర్ హన్మంతు జండగే, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్ కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు




## ప్లాస్టిక్‌రహిత స్టేట్‌గా చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

### అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత స్టేట్‌గా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని.. పర్యావరణాన్ని నష్టపరచొద్దని మంత్రి చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) పోస్టరును మంగళవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం2025 సందర్భంగా "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం" అనే థీమ్‌తో పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... పర్యావరణం, వన్యప్రాణులు, మానవ ఆరోగ్యంపై ప్లాస్టిక్ కాలుష్యం వల్ల కలిగే హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. స్థిరమైన పద్ధతులను అవలంభించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, రీసైక్లింగ్ చేయడం, సరైన వ్యర్థాల నిర్వహణ అవసరాన్ని మంత్రి నొక్కి చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో సమాజ భాగస్వామ్యాన్ని, వ్యక్తులు పాల్గొనేలా ప్రోత్సహించి ప్లాస్టిక్ కాలుష్యానికి వ్యతిరేకంగా చర్యలు చేపట్టాలని ఆమె సురేఖ సూచించారు. పర్యావరణ సమస్యలను పరిష్కరించడంలో, స్థిరత్వాన్ని ప్రోత్సహించడంలో రాష్ట్రం ప్రభుత్వ నిబద్ధతను మంత్రి నొక్కి చెప్పారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో టీజీపీసీబీ మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 80 శాతం మంది హాజరు

### 150 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మంగళవారం నుంచి ప్రారంభమైన 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 80.87 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదని తెలిపారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 13 వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరిగాయి. మొదటి రోజైన మంగళవారం ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష జరిగింది. పరీక్షకి 8,473 మంది హాజరు కావల్సి ఉండగా.. వారిలో 6,852 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 80.87 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు రాష్ట్రంలో 42832 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో బాలురు 26,286 మంది.. బాలికలు 16,546 మంది ఉన్నారు. పరీక్షల నిర్వ హణ కోసం రాష్ట్రంలోని 150 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నేడు, రేపు మేథోమథనం సదస్సు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధ, గురువారాల్లో మేథోమథనం సదస్సు నిర్వహించ నున్నట్లు నిర్వహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు రాజేంద్రనగర్ లోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ ప్రాంగణంలో జరుగు తుందని, అంగన్‌వాడీలు, స్కీములు, మహిళాశిశు సంక్షేమ పథకాలు కార్యక్రమాలు, నూతన విధానాలపై రెండు రోజులపాటు విస్తృతంగా చర్చించనున్నట్లు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. జిల్లాల్లో అమలవుతున్న బెస్ట్ ప్రాక్టీస్‌లను ప్రజెంట్ చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాల్లో అమలు చేసే కార్యాచరణ, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, దివ్యాంగుల సంక్షేమంపై ఈ సదస్సుల్లో చర్చ జరుగుతుందన్నారు. ఈ సదస్సులో జిల్లా సంక్షేమ అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న చిన్నారెడ్డి, దివ్య.

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 221

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 3, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 221 దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 35 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 42 దరఖాస్తులు, మున్సిపల్ శాఖకు సంబంధించి 19 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 15దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి 01 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 56 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లో సైనిక్ స్కూలు ఏర్పాటుకు చొరవ చూపాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు. ఎనిమిదేళ్లుగా బదలీలు లేకుండా పోయిన తమకు ఇతర స్థానాలకు బదలీలు చేపట్టాలని కోరుతూ ఆబ్కారీ శాఖ హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు దరఖాస్తు అందజేశారు. అందుకు తగిన చర్యలు తీసుకుంటామని చిన్నారెడ్డి, దివ్య వారికి తెలియజేసారు. సీఎం ప్రజావాణీ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి. చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

## పెద్దగోప్లారంలో దంపతులు బలవన్మరణం

**మునిపల్లి, జూన్ 3, ప్రభాతవార్త:** కుటుంబకలహాలతో భార్యభర్తలు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మునిపల్లి మండలం పెద్దగోప్లారంలో జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బేగరి రమేష్(40)కు 14 యేళ్ల క్రితం బిలాల్‌పూర్‌కు చెందిన అనిత(30)తో వివాహం జరిగింది. వారికి ఇద్దరు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. మార్చి నెలలో భార్యభర్తల మధ్య గొడవ జరగటంతో అనిత పుట్టింటికి వెళ్లింది. కాగా కొద్దిరోజుల క్రితం రమేష్ గ్రామ పెద్దల సహాయంతో భార్యను స్వగ్రామానికి తీసుకువచ్చాడు. అయినప్పటికీ వారు తరుచూ గొడవ పడుతుండేవారని గ్రామస్థులు తెలిపారు. సోమవారం రాత్రి వారిద్దరి మధ్య ఏమి జరిగిందో తెలియదుగాని మంగళ వారం ఉదయం తల్లిదండ్రులు ఉరేసుకుని మృతి చెందడం చూసి వారి పిల్లలు రోదిస్తూ గ్రామస్థులకు తెలిపారు. ఘటనా స్థలాన్ని సిఐ వెంకటేష్, ఎస్సై రాజేష్‌నాయక్ సందర్శించారు. శవాలను పోస్టుమార్టం నిమిత్తం సదాశివపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు. తమ తల్లిదండ్రులు మృతి చెందడంతో వారి పిల్లల రోదనలు పలువురిని కంటతడిపెట్టించాయి. ఆడపిల్లలు అర్చన(13), రాధిక(8), కుమారుడు శ్రీనాథ్(5) తమ తల్లిదండ్రులు విగతజీవులుగా మారడంతో బిక్క చూపులు చూడటం అక్కడున్న వారి కలిచివేసింది. కాగా రముష్, అనిత మృతి చెందిన విషయం తెలుసుకున్న రాజనర్సింహ పౌండేషన్ ఛైర్మన్ త్రిష వారి పిల్లలకు రూ.లు 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## జాతీయ విద్యావిధానం అమలులో అగ్రగామిగా జెఎన్‌టియు

### కొత్త కోర్సులతో ఉన్నత ప్రమాణాలు

### వర్సిటీ స్నాతకోత్సవ సభలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ




**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), జూన్ 3, ప్రభాతవార్త:** విశ్వవిద్యాలయం నూతన కోర్సులు, డిజిటల్ ఆధారిత అభ్యాసకేంద్రిత మోడళ్లను ప్రవేశపెట్టి విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు ఏర్పరుస్తున్నదనీ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ కొనియాడారు. కూకట్‌పల్లిలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ, హైదరాబాద్ 13వ స్నాతకోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్, విశ్వ విద్యాలయ చాన్సలర్ జిష్ణుదేవ్‌వర్మ ముఖ్య అతిథిగా హాజరై సభను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు, అధ్యాప కులు, అధికా రులు, సిబ్బంది అందరినీ అభినందిస్తూ, యూని వర్సిటీ సగటు శతాబ్దం (50 ఏళ్ళు) పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. గత 2023-2024 విద్యా సంవత్సరానికి గాను మొత్తం 91,840 డిగ్రీలు ప్రదానం చేయబడ్డాయనీ వీటిలో అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ డాక్టరేట్ ప్రోగ్రాములు ఉన్నాయన్నా రు. పతక విజేతలకు అభినందనలు తెలుపు తూ, ఈ విజయాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు, కుటుంబ సభ్యుల మద్దతు అమోఘ మని పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం (ఎన్ఈపి) అమలులో విశ్వవిద్యా లయం అగ్రగామిగా నిలుస్తున్నదని, నూతన కోర్సులు, డిజిటల్ ఆధారిత అభ్యాసకేంద్రిత మోడళ్లను ప్రవేశపెట్టి విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలు ఏర్పరుస్తున్నదని గవర్నర్ కొనియా డారు. ఈ సందర్భంగా 498 కోట్ల రూపాయల పరిశోధన నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల నుండి పొందినట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాల అనుసరణలో భాగంగా 25 దేశాల నుండి 237 విదేశీ విద్యార్థులు జేఎన్టీయూహెచ్ లో చేరడం విశ్వవిద్యాలయ వైవిధ్యాన్ని గ్లోబల్ గుర్తింపును చాటుతోందని వివరించారు. జ్ఞానాన్ని సంపాదించడమే కాదు, దాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించడమే నిజమైన విద్య అని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న ఈ యుగంలో విద్యార్థులు సృజనాత్మకత, నైతికత మానవీయ విలువలతో ముందుకు సాగాలని సూచించారు. స్వావలంబన భారత్ దిశగా యువత ముందుండి నడిపించాలన్నారు. చివరగా, శాస్త్రీయ పరిశోధన, ఆవిష్కరణలు సమాజసేవలలో విశ్వవిద్యా లయం అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షి స్తూ, అన్ని విభాగాల కృషిని అభినందించారు.

## వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులు జూలై 31 తర్వాత అమలు చేయాలి

### ప్రభుత్వానికి టిపియుఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుస్) డిమాండ్ చేసింది. అలాగే వర్క్ అడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులను జులై 31 తరువాతనే అమలు చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం హన్మంతరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై విద్యా శాఖ కార్యదర్శి, పాఠశాల విద్య డైరక్టర్‌ని మంగళవారం కలిసి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల గ్రేడ్-2 పదోన్నతులతోపాటు, స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) ఎస్జీటీల బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. పదవి విరమణ ద్వారా చాలా ఖాళీలు ఏర్పడ్డాయని వాటిని కూడా వెంటనే భర్తీ చేస్తేనే.. విద్యావ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. వర్క్ అడ్జస్‌మెంట్ ఉత్తర్వులు జులై 31 తరువాత అమలు చేయాలని, అప్పటివరకు పాఠశాలలో అడ్మిషన్లు కొనసాగుతాయి కాబట్టి ప్రస్తుతం ఆ ఉత్తర్వులను నిలుపుదల చేయాలని కోరారు. సీనియర్, జూనియర్ విషయంలో నిర్ణయ అధికారం సీనియర్లకు ఇవ్వాలని, ప్రతి పాఠశాలకు తరగతికి ఒక ఉపాధ్యాయుడిని సర్దుబాటు చేయాలని, సాంఘిక శాస్త్రంలో పోస్టుల కేటాయింపులో 340 మంది విద్యార్థులకు ఒక పోస్టును కేటాయించడం సరైనది కాదన్నారు. అలాగే 221 మంది కంటే ఎక్కువ విద్యార్థులుంటే రెండవ పోస్ట్ కేటాయించాలని వారు కోరారు. వివిధ కారణాల చేత పరస్పర బదిలీలలో అవకాశము లభించని వారికి మరొక మరో అవకాశం కల్పించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఎర్రగడ్డ ఆస్పత్రిలో కలుషిత ఆహారం

### ఒకరు మృతి.. పలువురికి అస్వస్థత

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 3, ప్రభాతవార్త:** ఎర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక చికిత్సాలయంలో కలుషిత ఆహారం తీసుకోవడంతో దాదాపు 30మందికి పైగా అస్వస్తతకు గురి కాగా ఒకరు మృతి చెందారు. ఆసుపత్రిలో కలుషిత ఆహారమా లేక కలుషిత నీరు త్రాగడం వల్ల ఇలా జరిగిందా అనే అంశంలో ఆసుపత్రి అధికారులు అన్ని కోణాలలో విచారణ జరుపుతున్నారు. ఇందుకు సంబందించిన వారు తీసుకున్న నీరు మలం నమూనాలను పరిక్షల కోసం పంపారు. ఆసుపత్రిలో సోమవారం ఆహారంతో పాటు ప్రత్యేకమైన పరమాన్నం వండి వివిధ వార్డుల్లో రోగులకు ఇచ్చారు. మధ్యాహ్నం పరమాన్నంతో పాటు సాదారణ అన్నం, గుడ్లు, అరటిపల్లు రోగులకు అందించారు. అయితే సాయంత్రానికి డిసి వార్డు, కోర్టు వార్డుల్లో కొందరు రోగులకు స్వల్పంగా వాంతులు కావడం తీవ్రంగా విరోచనాలు అయ్యాయి. కొందరు బాధితులు అనేక సార్లు విరోచనాలకు వెళ్ళారు. దీనితో అప్రమత్తమైన ఆసుపత్రి వైద్యులు బాధితులందికి చికిత్స అందించారు. ఇదే ఆహారం తీసుకున్న సిసి వార్డులోని కరణ్(35) అనే బాధితుడు తీవ్ర అస్వస్థతకు గురిఅవడంతో పాటు కొద్ది పాటి జ్వరం రావడంతో పాటు మంగళవారం ఉదయం మృతి చెందాడు. రోగి మృతి చెందడంతో ఆసుపత్రి సూపరెండెంట్ డాక్టర్ అనితా రాయిరాల ఇతర వైద్యాధికారులు వెంటనే హుటాహుటీన ఆసుపత్రిలోని వార్డులు వంటగదికి వెళ్ళి ఆహారాలను పరిశీలించారు. అదేవిధంగా ఆయా వార్డుల్లోని సిబ్బందితో, రోగులతో మాట్లాడి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగుల మలాన్ని పరిక్ష నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రిలోని మైక్రో బయాలజీ విభాగానికి పంపించారు. అదేవిధంగా ఆసుపత్రిలో రోగులు త్రాగే నీటి నమూనాలు కూడా పరిక్షల నిమిత్తం నారాయణ గూడలోని ఐపిఎంకు పంపించారు. మృతి చెందిన రోగి కరణ్ 2023లో భూపాలపల్లి పోలీసులు న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రికి తరలించారు. ఎంతో కాలంగా మానసిక సమస్యలతో బాధ పడుతుండటంతో రోగిని ఆసుపత్రిలో చేర్చిన వైద్యులు చికిత్సను అందించారు. అతనికి సబందితులు ఎవరు లేకపోవడంతో పోలీసులు కూడా ఆరోగిని తిరిగి తీసుకుపోకుండా ఆసుపత్రిలోనే ఉంచారు. ప్రస్తుతం బాధితుడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకోవాలి

### 140 బిసి గురుకుల స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత శుభపరిణామం

### బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత



**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** విద్యార్థులు మంచి లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడానికి కృషి చేయాలని బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు సూచించారు. గత మార్చిలో జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి మంగళవారం వారికి ప్రతిభా పురస్కారాలను అందించారు. బేగంపేటలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించారు.

విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులను అధ్యాపకులను సైతం మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, కమిషనర్ బాల మాయాదేవి, గురుకుల సెక్రటరీ సైదులు పాల్గొ న్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినం దనలు, శుభాకాంక్షలు తెలిపారు. 593 మార్కులు తెచ్చుకున్న దుర్గాభవాని, 590 మార్కులు తెచ్చుకున్న శివాని, 580కి పైగా మార్కులు తెచ్చుకున్న 31 మంది, 570పైన మార్కులు తెచ్చుకున్న 216 మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు రాష్ట్రానికి పేరు తెచ్చారని అన్నారు. బిసి గురుకుల పాఠశాలలు, హాస్టల్స్‌లో లక్షలాది మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరంలో 17 వేల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాస్తే వారిలో 570కి పైగా మార్కులు వచ్చిన వారు వందల్లో ఉన్నారని అన్నారు. 147 స్కూళ్లలో 100 శాతం ఉత్తీర్ణత శాతం ఉందని.. మిగిలిన స్కూల్‌లో ఎందుకు తక్కువ వచ్చిందని రివ్యూ చేసుకోవాలన్నారు. పదవ తరగతి ఇంటర్మీడియట్‌లో భవిష్యత్‌లో మంచి లక్ష్యాలను నిర్ణయించుకోవాలన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్తుకి మీరు మార్గదర్శకులుగా కావాలన్నారు.

593 మార్కులు తెచ్చుకున్న దుర్గాభవాని, 590 మార్కులు తెచ్చుకున్న శివానిలకు ఇతర విద్యార్థులకు అభినందనలు, శుభాకాంక్షలు చెప్పారు. జ్యోతి బాపులే సినిమాను అన్ని గురుకులాల్లో చూపెడ తామని.. తల్లిదంత్రులకు కూడా చూపెడతామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## జన్‌ధన్‌లో బోగస్ ఖాతాలు

### రాష్ట్రంలో 21.25 లక్షల ఖాతాలకు ఆధార్ నో

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** కేంద్రం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జన్ ధన్ పథకానికి వివిధ బ్యాంకులు మోకాలడ్డుతున్నాయి. బోగస్ ఖాతాలకు అడ్డుకట్ట వేయడానికి కేంద్రం ప్రతీ బ్యాంకు జన్ ధన్ ఖాతాకు ఖాతాదారుడి ఆధార్ సంఖ్యను తప్పనిసరిగా అనుసంధానం చేయాలని గతంలోనే ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయాన్ని మాత్రం కొన్ని బ్యాంకులు పట్టించుకోవడం లేదు.

సంక్షేమ పథకాల సొమ్మును జన్ ధన్ ఖాతాలకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ విధానంలో కేంద్రం జమ చేస్తోంది. అయితే తెలంగాణలో 21,24,728 జన్ ధన్ ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడంతో బోగస్ ఖాతాలను గుర్తించడం సాధ్యం కావడం లేదు. ఖాతాదారులకు ఇతర బ్యాంకుల్లో ఉన్న అకౌంట్లను గుర్తించడం సైతం కష్టంగా మారుతుంది. అందుకే వెంటనే అనుసంధానం పూర్తి చేయాలని గత ఏడాది రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సైతం ఆదేశించింది.

అయినప్పటికీ ప్రధాన బ్యాంకుల్లో దాదాపు సగం మేర ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాకపోవడం గమనార్హం. ఈ విధంగానే ఆదిలాబాద్ జిల్లాలో 5.82 లక్షల మంది పేదలకు జన్ ధన్ ఖాతాలుంటే వీటిలో 1.33 లక్షల ఖాతాలకు, హైదరాబాద్‌లో 12.47 లక్షల జన్ ధన్ ఖాతాలకు 1.60 లక్షల ఖాతాలకు ఆధార్ అనుసంధానం కాలేదు. దీంతో ఈ ఖాతాల్లో ఎన్ని బోగస్ ఉన్నాయనేది గుర్తించడం కష్టతరంగా మారిందని అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

## వర్షాకాలంలో కూడా పూర్తి స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

### గనుల్లో నష్టాలు తగ్గించేందుకు నిపుణుల బృందం

### సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఈ వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తి ఏమాత్రం కుంటుబడకుండా పూర్తి స్థాయిలో జరిగేలా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ సూచించారు. గనుల్లో వర్షపు నీటిని తోడి బయటకు పోయడానికి తగినన్ని పంపులు సంసిద్ధంగా ఉంచుకోవాలని అన్ని ఏరియాల జిఎంలకు విజ్ఞప్తి చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాదికి నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలంటే వర్షాకాలంలో కూడా నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా సాధించాలన్నారు. వార్షిక ఉత్పత్తి లక్ష్యాల సాధనకు రోజుకు కనీసం 2.15 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.45 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలని ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకు ఏరియాల వారీగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా నాణ్యత ప్రమాణాలు బాగా పెంచాలన్నారు. నాణ్యతలేని బొగ్గును వినియోగదారులు స్వీకరించడం లేదని కాబట్టి కిందిస్థాయి నుంచి పై అధికారుల వరకు నాణ్యత పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉద్యోగులు యంత్రాలతో షిఫ్ట్ లో పూర్తి పనిగంటలు పనిచేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిరక్ష ్యంగా ఉండే వారిని అవసరమైతే తొలగించాలని కూడా ఆయన ఆదేశించారు. గైర్హాజరు శాతాన్ని గణనీయంగా తగ్గించాలని, ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని కూడా ఆయన సూచించారు. తగినన్ని యంత్రాలను పనిలో పెట్టి లక్ష్యాల మేర రోజు వారీగా ఓవర్ బర్డెన్ తొలగించాలని సూచిం చారు. భూగర్భగనుల్లో నష్టాలను తగ్గించడం కోసం నిపుణుల బృందంతో త్వరలో పరిశీలన జరపనున్నట్లు తెలిపారు. శాంతిఖని, అడ్రియాల లాంగ్ వాల్ గనిలో ఈ బృందం ముందుగా పరిశీలన జరుపుతుందన్నారు. ఈ సమావేశంలో డైరె క్టర్లు డి.సత్యనారాయణ రావు, ఎల్.వి.సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, ఇడి యస్.డి.ఎం.సుభాని తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం ఉత్పత్తిలో రాష్ట్రం నంబర్ వన్

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** ధాన్యం దిగుబడిలో తెలంగాణ అద్భుత ప్రగతిని సాధించింది. 2024-25లో దేశంలోనే అత్యధికంగా బియ్యం పండిస్తున్న రాష్ట్రంగా అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర అర్థ, గణాంక శాఖ తెలిపింది. కేవలం బియ్యం ఒకటే కాకుండా పలు ఇతర పంటల దిగుబడులు సైతం పెరిగినట్లు వివరించింది. దేశంలోని అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తర్‌ప్రదేశ్ కూడా తెలంగాణ తర్వాతే నిలిచింది. తెలంగాణ తర్వాత వరుసగా ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్ ఉన్నాయి. రాష్ట్రంలో 2024-25లో 183.57 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి చేసింది. 2023-24లో అది 168.75లక్షల టన్నులు మాత్రమే. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో పంటల సాగు విస్తీర్ణం, దిగుబడులు పెరిగాయని తాజాగా విడుదల చేసిన అంచనాల్లో వెల్లడించింది. బియ్యం ఒక్కటే కాకుండా పలు ఇతర పంటల దిగుబడి సైతం అంతకు ముందుతో పోలిస్తే గణనీయంగా పెరిగినట్లు వివరించింది. తెలంగాణలో సాధారణ సాగు విస్తీర్ణానికి మించి వరి పంట వేయడంతో దిగుబడులు వెల్లువెత్తాయి. గత ఏడాది ఖరీఫ్, యాసంగిలో కలిపి మొత్తం 275లక్షల టన్నులకు పైగా ధాన్యం ఉత్పత్తి వచ్చింది. దీని నుంచి 183 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి అయినట్లు నివేదిక తెలిపింది. అలాగే గత ఏడాది మొత్తం 224లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండినట్లు కేంద్రం ప్రకటించింది. తృణ, చిరుధాన్యాలు కలిపి తెలంగాణలో 37.19లక్షల టన్నులు, కందులు 1.99లక్షల టన్నులు, శనగ 1.10లక్షల టన్నులు, మినుములు 43,570 టన్నులు, పెసలు 24,170టన్నులు, నూనె గింజలు 5.50లక్షల టన్నులు పండినట్లు అర్థ, గణాంక శాఖ వెల్లడించింది.

4-6pg10.qxd:4-6pg10.qxd 01/01/01 9:06 AM Page 1



# మహిళల వన్డే వరల్డ్ కప్ ఖరారు

## సెప్టెంబరు 30 నుండి ప్రారంభం

## భారత్, శ్రీలంకలో పాల్గొననున్న 8 జట్లు

**న్యూఢిల్లీ:** భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్న మహిళల వన్డే ప్రపంచ కప్ ఖరారైంది. ఈ మేరకు దీనికి సంబంధించిన తేదీలు, వేదికలను ఐసీసీ ప్రకటించింది. ఈ గ్లోబల్ టోర్నమెంట్ 12 ఏళ్ల తర్వాత ఇండియాలో నిర్వహించబడుతోంది. వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ నవంబర్ 2న జరగనుంది. ఈ మ్యాచ్‌లు భారత్, శ్రీలంకలోని ఐదు నగరాల్లో జరుగుతాయి. వాటిలో బెంగళూరులోని ఎం.చిన్నస్వామి, గౌహతిలోని ఏసీఏ, ఇండోర్‌లోని హోల్కర్, విశాఖపట్నంలోని ఏసీఏవీడీసీఏ, కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియాలు ఉన్నాయి. ఈ వన్డే ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ నవంబర్ 2న జరగనుంది. ఇక



ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 30న బెంగళూరులో జరిగే మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. భారత జట్టు ప్రారంభ మ్యాచ్‌లో ఆడనుంది. మొదటి సెమీఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 29న గౌహతి లేదా కొలంబోలో జరుగుతుంది. రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ అక్టోబర్ 30న బెంగళూరులో జరుగుతుంది. ఫైనల్‌కు చేరుకునే రెండు జట్లకు సన్నాహాలకు రెండు రోజుల సమయం లభిస్తుంది. మహిళల వన్డే ప్రపంచ కప్ టైటిల్ మ్యాచ్ నవంబర్ 2న బెంగళూరు లేదా కొలంబోలో జరగనుంది. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్ దేశాలకు చెందిన 8 జట్లు మహిళల వన్డే ప్రపంచ కప్‌లో పాల్గొననున్నాయి. ఆస్ట్రేలియా ఈ టోర్నమెంట్‌లోకి డిఫెండింగ్ ఛాంపియన్‌గా ప్రవేశించనుంది. కాగా 2022లో న్యూజిలాండ్‌లో జరిగిన చివరి ప్రపంచ కప్ ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఆస్ట్రేలియా ఏడుసార్లు టైటిల్‌ను గెలుచుకుంది. టోర్నమెంట్ చరిత్రలో అత్యంత విజయవంతమైన జట్టుగా ఆస్ట్రేలియా నిలిచింది.

# అర్జున్‌పై గుకేష్ తొలి క్లాసికల్ విక్టరీ


## మహిళల ఈవెంట్‌లో హంపి ఓటమి

**న్యూఢిల్లీ:** నార్వే చెస్ టోర్నమెంట్‌లో 7వ రౌండ్ తర్వాత, ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్, భారత్ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేష్ అద్భుతమైన ఆటతీరుతో క్లాసికల్ చెస్‌లో తొలిసారిగా భారత్‌కే చెందినగ్రాండ్ మాస్టర్ ఎరిగైసి అర్జున్‌ని ఓడించాడు. తెల్ల పావులతో ఆడుతూ, గుకేష్ మూడు గంటలకు పైగా వెనుకబడి ఉన్నా కానీ ఒత్తిడిలో కూడా గట్టిగా నిలబడ్డాడు. అర్జున్ తడబడినప్పుడు గుకేష్ ఆ అవకాశాన్ని ఉపయోగించుకున్నాడు. 19 ఏళ్ల దొమ్మరాజు ఇప్పుడు



11.5 పాయింట్లతో డిఫెండింగ్ ఛాంపియన్ మాగ్నస్ కార్ల్‌సెన్ (11)ను అధిగమించాడు. దీంతో అర్జునన్ 7.5 పాయింట్లతో ఐదవ స్థానానికి పడిపోయాడు. ఇక ఫాబియానో కరువానా 6.5 పాయింట్లతో దిగువన ఉన్న వీ యిని ఓడించి 12.5 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. నకమురా 8.5 పాయింట్లతో నాల్గవ స్థానంలో ఉన్నాడు. ఇక మహిళల విభాగంలో జు వెంజున్ 11.5 పాయింట్లతో ముందంజలో ఉంది. అన్నా ముజిచుక్ (11) ఆర్మగెడాన్‌లో భారత్‌కు చెందిన కోనేరు హంపి (10.5)ను ఓడించింది. ఆర్. వైశాలి టైమ్ ట్రబుల్‌లో చైనాకు చెందిన లీ టింగ్జీ చేతిలో ఓడిపోయింది.

**మాగ్నస్ కార్ల్‌సెన్‌ను ఓడించడంపై గుకేష్:** 100కి 99 సార్లు, నేను ఓడిపోయేవాడిని. గుకేష్ వరుసగా సాధించిన రెండో క్లాసికల్ విజయం టైబ్రేక్ అవసరం లేదు మరియు ఎరిగైసి చేతిలో రౌండ్ 2లో ఓడిపోయినందుకు ప్రతీకారం తీర్చుకోవడం ఇది. రౌండ్ 6లో కార్ల్‌సెన్‌పై తిరిగి విజయం సాధించిన తర్వాత కూడా ఈ విజయం జరిగింది.



ఇండోనేసియా ఓపెన్‌లో..

# సింధు విజయం

మాళవిక, అనుపమ, రక్షిత, లక్ష్య, ప్రణయ్ ఔట్

ఆట


**న్యూఢిల్లీ:** ఇండోనేషియా ఓపెన్-2025 మూడు గేమ్‌ల థ్రిల్లర్‌లో మహిళల విభాగంలో భారత్ షట్లర్ పివి సింధు విజయం సాధించగా, మరో భారత షట్లర్ మాళవిక బన్సోడ్ తప్పుకుంది. అలాగే పురుషుల ఈవెంట్‌లో లక్ష్యసేన్, ప్రణయ్, అనుపమ ఉపాధ్యాయ్, రక్షిత రామరాజ్ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించారు. మంగళవారం జరిగిన ఇండోనేషియా ఓపెన్‌లో రౌండ్ ఆఫ్ 32లో జపాన్‌కు చెందిన నోజోమి ఒకుహారాపై జరిగిన మూడు గేమ్‌ల థ్రిల్లర్‌లో రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత సింధు విజయం సాధించగా, లక్ష్య సేన్ మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. గంటా 19 నిమిషాల పాటు జరిగిన హోరాహోరీ పోరులో సింధు 22-20, 21-23, 21-15 తేడాతో గెలిచింది. తొలి గేమ్‌ను కైవసం చేసుకున్న తర్వాత, వరుస గేమ్‌లలో మ్యాచ్‌ను ముగించే దిశగా దూసుకుపోయింది, కానీ ఒకుహరా తిరిగి పోరాడి నిర్ణయాత్మక స్థానాన్ని సంపాదించుకుంది. మూడవ గేమ్‌లో ఎక్కువ భాగం సింధు స్థిరమైన ఆధిక్యాన్ని కొనసాగించింది, బిడబ్ల్యూఎఫ్ సూపర్ 1000 ఈవెంట్‌లో రెండవ రౌండ్‌లో స్థానం సంపాదించడానికి తనకు మరియు ఒకుహారాకు మధ్య తగినంత దూరం ఉంచింది. ఇక పురుషుల సింగిల్స్‌లో లక్ష్య ఈ సీజన్‌లో తన ఐదవ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు, చైనాకు చెందిన షి యు క్వి చేతిలో 11-21, 22-20, 15-21 తేడాతో ఓడిపోయాడు. మరో భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ కూడా ఇండోనేషియాకు చెందిన అల్వి ఫర్హాన్ చేతిలో 17-21, 18-21 తేడాతో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్‌లో, దక్షిణ కొరియాకు చెందిన కిమ్ గా యున్ చేతిలో వరుస గేమ్‌లలో ఓటమి పాలైన తర్వాత అనుపమ ఉపాధ్యాయ నిష్క్రమించింది. స్థానిక క్రీడాకారిణి పుత్రి కుసుమ వార్దానీతో రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్‌లో 23 ఏళ్ల మాళవిక 21-16, 16-15 ఆధిక్యంలో ఉండగా, ఆమె మోకాలికి గాయం అయింది. దీంతో టై ప్రారంభమైన 54 నిమిషాల నుండి ఆమె వైదొలగాల్సి వచ్చింది. కోర్టు వెనుక నుండి కొట్టిన షాట్‌ను తిరిగి కొట్టడానికి ప్రయత్నిస్తుండగా ఎడమ కాలు జారి మాళవిక కిందపడి గాయం కావడంతో ఆటను కొనసాగించలేకపోయింది. అలాగే థాయిలాండ్‌కు చెందిన సుపానిడా కటేథాంగ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆధిక్యంలో ఉన్నప్పటికీ, రక్షిత రామరాజ్ కూడా టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది. భారత క్రీడాకారిణి 21-14, 15-21, 12-21 తేడాతో ఓడిపోయింది.

# బౌలర్లకు గుడ్ న్యూస్

## సింగిల్‌నఇన్నింగ్స్‌లో రెండు బంతులు

## బౌండరీ లైన్ వద్ద అందుకునే క్యాచ్‌లు

## క్రికెట్ కౌన్సిల్ న్యూ రూల్స్



**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ త్వరలోనే కొత్త నిబంధనలు తీసుకురాబోతోంది. ఇది బౌలర్లకు నిజంగా పండగలాంటి వార్తే అని చెప్పవచ్చు. వన్డే క్రికెట్లో గత కొన్ని సంవత్సరాలుగా రెండు బాల్స్ నిబంధన అమలు అవుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రూల్ బౌలర్లకు పెద్దగా అనుకూలంగా లేదని బ్యాటర్లకు ఉపకరిస్తుందన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో క్రికెట్ నిబంధనల్లో పలు కీలక మార్పులను తీసుకురావాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఉన్న మూడు రూల్స్ సవరించాలని ఐసీసీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. బౌలింగ్ జట్టు సింగిల్ ఇన్నింగ్స్ లో రెండు బంతులు వాడటం, బౌండరీ లైన్ దగ్గర అందుకునే క్యాచులు, కంకషన్ సబ్ స్టిట్యూట్ వాడకం వంటి నిబంధనల్లో మార్పులు చేయనుంది. రెడ్ అండ్ వైట్ బాల్ రెండూ ఫార్మట్లలోనూ ఈ మార్పులు జరుగుతాయి. టెస్టుల్లో జూన్ నుంచే, వన్డే ఫార్మాట్లో జులై నుంచి అమలు కానున్నాయి. ప్రస్తుతం వన్డేల్లో బౌలింగ్ జట్లు రెండు బంతులు వాడుతున్నాయి. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచి 50వ ఓవర్ వరకు రెండు బంతులు వాడుతూ బౌలింగ్ చేస్తున్నాయి. అయితే ఇప్పుడు ఈ నిబంధన మారుతుంది. ఇకపై ఈ రూల్ 35 ఓవర్ల వరకే ఉంటుంది. అంటే 34 ఓవర్లు ముగిసే వరకు ఇరు జట్లు రెండు బంతులను వాడుకుని బౌలింగ్ చేస్తారు. కానీ35వ ఓవర్ తర్వాత 50వ ఓవర్ వరకు ఏదైనా ఒకటే బంతితో బౌలింగ్ చేయాలి. ఒకవేళ వర్షం వల్ల లేదా ఇతర కారణాల వల్ల మ్యాచ్ 35 ఓవర్లకు కుదించినట్లయితే ఇరు జట్లు కేవలం ఒక బంతితోనే బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. ఈ మార్పు జులై 2న జరగనున్న శ్రీలంక బంగ్లాదేశ్ మ్యాచ్ నుంచే అమలు కానుంది. ఈ మార్పు వన్డే ఫార్మాట్ పై ప్రభావం చూపే అవకాశం కూడా ఉంది. అలాగే క్రికెట్లో మరోకీలకమైన కంకషన్ సబ్ స్టిట్యూట్ రూల్ ను కూడా ఐసీసీ సవరించింది. మ్యాచ్ ప్రారంభం అవ్వకముందే ఇరు జట్లు ఐదేసీ సబ్ స్టిట్యూట్ ప్లేయర్ల జాబితా ఇవ్వాల్సి ఉంటుంది. దీనిలో ఒక వికెట్ కీపర్, ఒక్కో బ్యాటర్, పేస్ బౌలర్, స్పిన్నర్, ఆల్‌రౌండర్ ఉండాల్సిందే. మ్యాచ్ ఆడుతుండగాప్లేయర్ గాయపడి మైదానాన్ని వీడితే ఇంకో ఆటగాడిని అతని స్థానంలో కంకషన్ గా తీసుకుంటారు. ఇలా కంకషన్ గా వచ్చిన ప్లేయర్ బౌలింగ్ లేదా బ్యాటింగ్ చేయవచ్చు. ఇక ఈ కొత్త నిబంధనలు జూన్ 11 నుంచి డబ్ల్యూటీసీ ఫైనల్ ప్రారంభం కానుంది. లార్డ్స్ వేదికగా ఈ ప్రతిష్టాత్మక మ్యాచులో ఆస్ట్రేలియా సౌతాఫ్రికా తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచులో నిబంధనలు మార్పులేవి ఉండటం లేదు. తాజా డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్లో ఈ సవరించిన నిబంధన అమలు చేయనున్నారు అలాగే రివ్యూ, బౌండరీ లైన్ వద్ద క్యాచ్స్ అంశాల్లోనూ మార్పులు చేయనున్నట్లు సమాచారం.

# క్వార్టర్ ఫైనల్స్‌కు సిన్నర్



**న్యూఢిల్లీ:** రోలాండ్ గారోస్ టోర్నమెంట్‌లో టాప్ సీడ్ జానిక్ సిన్నర్ క్వార్టర్ ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. పారిస్‌లో మంగళవారం జరిగిన ఈ టోర్నీలో 17వ సీడ్ ఆండ్రీ రుబ్లెవ్‌ను 6-1, 6-3, 6-4 తేడాతో టాప్ సీడ్ జానిక్ సిన్నర్ ఓడించాడు. దీంతో తన కెరీర్‌లో 11వ గ్రాండ్ స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు, రోలాండ్ గారోస్‌లో మూడవ స్థానానికి చేరుకున్నాడు. గ్రాండ్ స్లామ్ టోర్నమెంట్‌లో సిన్నర్ వరుసగా 18వ మ్యాచ్ విజయం ఇది. సిన్నర్ ఇప్పటివరకు పారిస్‌లో 12 సెట్లలో కేవలం 30 ఆటలను మాత్రమే కోల్పోయాడు. గ్రాండ్ స్లామ్ ఈవెంట్లలో తన విజయ పరంపరను విస్తరించడం ద్వారా, ప్రపంచ నంబర్ 1 ఓపెన్ యుగంలో తొమ్మిదవ అజేయ స్థానం కోసం ఆండ్రీ అగస్సీ, బోరిస్ బెకర్, మాట్స్ విలాండర్‌లను సమం చేశాడు. మరో నాలుగు విజయాలు సాధిస్తే అతనికి తొలి రోలాండ్‌గారోస్ టైటిల్ మాత్రమే కాకుండా, ఆ అద్భుతమైన జాబితాలో ఏడవ స్థానాన్ని సాధించిన ఏకైక వ్యక్తిగా కూడా నిలవనున్నాడు. కాగా 2022 తర్వాత తొలిసారిగా తన సొంత మూడో రోలాండ్ గారోస్ క్వార్టర్ ఫైనల్ కోసం బిడ్డింగ్ చేస్తున్న రుబ్లెవ్ మ్యాచ్ అంతటా ఫస్ట్‌స్ట్రైక్‌ను కొనసాగించాడు. కానీ ఇటాలియన్ ఆటగాడు అరగంటలో మొదటి సెట్‌ను ముగించడంతో సిన్నర్ సొంత స్ట్రైక్‌ల ద్వారా పూర్తిగా అవుట్ అయ్యాడు. అయితే సిన్నర్ మూడు సెట్లలో 25 విన్నర్లను కొట్టాడు. రెండు గంటల మ్యాచ్‌లో ఎప్పుడూ సర్వీస్‌ను కోల్పోలేదు. చివరి రెండు సెట్లలో కలిపి ఒకే ఒక బ్రేక్ పాయింట్‌ను మాత్రమే ఎదుర్కొన్నాడు. అది మూడవ సెట్‌లో 2-2తో వచ్చింది, కానీ రుబ్లెవ్ రెండవ సర్వ్‌లో బ్యాక్‌హ్యాండ్ రిటర్న్‌తో కోర్టును కనుగొనలేకపోయాడు. మ్యాచ్‌లో 17వ సీడ్ ఆటగాడు చేసిన 39 అన్‌ఫోర్స్డ్ ఎర్రర్‌లలో ఇది ఒకటి. కాగా ర్యాంకింగ్స్‌లో వరుసగా 52వ వారం నంబర్ 1గా నిలిచిన సిన్నర్, తదుపరి ఎటిపి హెడ్2హెడ్ సిరీస్‌లో 3-1తో ఆధిక్యంలో ఉన్న అలెగ్జాండర్ బుబ్లిక్‌తో తలపడనున్నాడు. ప్రపంచ నంబర్ 62 బుబ్లిక్ గతంలో ఐదవ సీడ్ జాక్ డ్రేపర్‌ను ఓడించి చరిత్రలో సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్న తొలి కజకిస్తానీ వ్యక్తిగా నిలిచాడు.

# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, జూన్ 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాల నడుమ ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఆరంభంలోనే తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. ఐటీ, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాలు సూచీలను కిందకు లాగాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి తోడైంది. దీంతో ఆరంభంలో లాభాల్లో కదలాడిన సూచీలు,చివరకు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 81,492.50 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఓ మోస్తరు శ్రేణిలో కదలాడిన సూచి ఇంట్రాడేలో 81,774.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. ప్రధాన షేర్లలో అమ్మకాలతో డీలా పడిన సూచి 80,575.09 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 636 పాయింట్ల నష్టంతో 80,737 వద్ద ముగిసింది. నిఫ్టీ 174 పాయింట్ల నష్టంతో 24,542.50 వద్ద ముగిసింది. అదానీ పోర్ట్స్, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్‌ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎటర్నల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టీసీఎస్, మారుతీ సుజుకీ, అల్ట్రాటెక్ సిమెంట్, యాక్సిస్ బ్యాంక్, ఎన్టీపీసీ, టాటా మోటార్స్, టాటా స్టీల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఎంఅండ్ఎం షేరు మాత్రమే లాభపడింది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.56 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 3,355 డాలర్ల వద్ద కొనసాగింది. ఆల్‌టైం గరిష్ఠానికి బ్యాంక్ నిఫ్టీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి ప్రధాన షేర్లు రాణించడంతో బ్యాంక్ నిఫ్టీ ఆల్‌టైం గరిష్ఠాన్ని తాకింది. ఓ సమయంలో 56,161.40 వద్ద తాజా రికార్డును నెలకొల్పింది. తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో నష్టాల్లోకి జారుకుంది. కొన్ని రోజులుగా కొనుగోళ్లవైపు మొగ్గుచూపిన విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు గత రెండు ట్రేడింగ్ సెషన్ల నుంచి వరుసగా అమ్మకాలకు దిగారు. సోమవారం రూ.2,589 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఇది స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి పెంచింది. అంతర్జాతీయ మార్కెట్లలో



బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 0.57 శాతం పెరిగి 65 డాలర్లకు చేరింది. ఒపెక్+ దేశాల నుంచి ఊహించిన దానికంటే తక్కువ ఉత్పత్తి నమోదు కావడం, రష్యాఉక్రెయిన్ యుద్ధ ఆందోళనలు.. వంటివి మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బ తీశాయి.

# భారత్‌తో త్వరలో ట్రేడ్ డీల్.. అమెరికా మంత్రి


**వాషింగ్టన్, జూన్ 3:** భారత్‌లో ట్రేడ్ డీల్ మరెంతో దూరంలో లేదని అమెరికా వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ ఆశాభావం వ్యక్తం చేశారు. వాషింగ్టన్‌లో జరిగిన భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్య వేదిక నాయకత్వ సదస్సులో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయని పేర్కొన్నారు. ఇరు దేశాల చర్చలు చివరిదశకు చేరిన వేళ ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. ఇవి అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందాన్ని మీరు ఆశించవచ్చు. భారత్ సరైన వ్యక్తిని ఎంపిక చేసి పంపిస్తే, మా నుంచి చర్చలకు తగిన వ్యక్తిని పంపిస్తాం. అమెరికాతో ముందు ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకొన్న దేశాలకు మెరుగైన డీల్ లభిస్తుంది. జులై 4 నుంచి 9లోపు వచ్చే వారికి ఆ అవకాశం అందుకోవచ్చు అని లుట్నిక్ తెలిపారు. భారత్ కూడా ఈ వాణిజ్య ఒప్పందంపై ఆశాభావంగా ఉంది. ఇప్పటికే ప్రతిపాదిత ఒప్పందంపై న్యూఢిల్లీ చురుగ్గా పనిచేస్తోంది. దీనిపై కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్



మాట్లాడుతూ, ఇరు దేశాలు కలిసి పని చేయడంపై ఓ అభిప్రాయానికి వచ్చాయి. పరస్పరం మార్కెట్లలోకి ఇరుదేశాల వ్యాపారాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. మేము ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై పనిచేస్తున్నాం అని పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికా నుంచి వచ్చిన ఓ బృందం న్యూఢిల్లీలో పర్యటిస్తోంది. ఈ క్రమంలో చర్చలను ముందుకు తీసుకెళ్లి, జూన్ చివరికి వీటిని ఒకొలిక్కి సుదీర్ఘకాలంగా జరుగుతున్న చర్చలను ముందుకు తీసుకెళ్లినట్లు వెల్లడించారు. సమీప భవిష్యత్తులోనే భారత్- తేనున్నాయి. 26శాతం ప్రతీకార సుంకాల నుంచి మినహాయింపు కోసం భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.

# 300 మందికి మైక్రోసాఫ్ట్ ఉద్వాసన

**ముంబై, జూన్ 3:** ప్రముఖ సాఫ్ట్‌వేర్ సేవల సంస్థ మైక్రోసాఫ్ట్ తాజాగా 300 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించినట్లు కొన్ని నివేదికలు తెలిపాయి. మే నెలలో దాదాపు 6వేల మంది ఉద్యోగు లను తొలగించినట్లు తెలిపిన కొన్ని రోజుల్లోనే ఇలా మరో 300 మంది ఉద్యోగాలు కట్ చేయడం ఆందోళన కలిగిస్తుంది. ఈ తొలగింపులు సంస్థ విస్తృత సంస్థాగత పునర్నిర్మాణానికి అనుగుణంగా ఉన్నాయని కంపెనీ తెలిపినట్లు తెలిసింది. ఈ లేఆఫ్స్ ద్వారా కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, దీర్ఘకాల ప్రాధాన్యతలపై వనరులను కేంద్రీ కరించడం లక్ష్యంగా పెట్టుకు న్నట్లు పేర్కొంది. ఇటీవల టౌన్ హాల్‌లో మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల ఉద్యోగుల తొలగింపులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ లేఆఫ్స్ పనితీరుకు సంబంధించినవి కావని, వ్యూహాత్మక మార్పులో భాగంగా ఉన్నాయని ఆయన తెలిపారు. కృత్రిమ మేథ సామర్థ్యాలను మైక్రోసాఫ్ట్ వేగంగా విస్తరిస్తోంది. దాంతో ఎఐ మౌలిక సదుపాయాలు, దానిఅభివృద్ధి కోసం భారీగా పెట్టుబడులు పెడుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వివిధ ప్రాజెక్ట్‌ల్లో దాదాపు 30శాతం కోడ్ రాయడానికి సహాయపడుతుందని సత్య నాదెళ్ల తెలిపారు. ఇది ఆటోమేషన్, ఇంటెలిజెంట్ సిస్టమ్స్‌పై అధికంగా ఆధారపడాన్ని సూచిస్తుందని



పేర్కొన్నారు. మైక్రోసాఫ్ట్ తాజాగా ప్రకటించిన లేఆఫ్స్‌లో ఏ కేటగిరీ ఉద్యోగులను తొలగించిందో పేర్కొననప్పటికీ, క్రితం తొలగింపులో ప్రధానంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ప్రాజెక్ట్ మేనేజర్లను లక్ష్యంగా చేసుకున్నారు. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి ప్రక్రియను వేగవంతం చేయడంలో ఎఐ అసిస్టెడ్ కోడింగ్ టూల్స్‌ను మైక్రోసాఫ్ట్, మెటా ప్లాట్‌ఫామ్స్‌తో సహా ఇతర సంస్థలు ఎంచుకుంటున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంతర్గతంగా సంస్థల్లో తక్కువ మంది సిబ్బంది నియామకానికి కారణమవుతుందని సేల్స్‌ఫోర్స్ గత వారం తెలిపింది.

# ఐదేళ్లలో 50 ఎయిర్‌పోర్టులు

**న్యూఢిల్లీ, జూన్ 3:** దేశవ్యాప్తంగా వచ్చే ఐదేళ్లలో 50 కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేసి మొత్తం ఎయిర్‌పోర్ట్‌ల సంఖ్యను 212కు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం (ఐఎటిఎ) వార్షిక సమావేశంలో ఈ మేరకు కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ప్రకటించారు. ఈ విస్తరణలో ఉడాన్ పథకం కీలకంగా వ్యవహరిస్తుందని నిపుణులు చెబుతున్నారు. దేశం అంతటా ప్రజలకు మరింత చౌకగా, అందుబాటు ప్రాంతాల్లో విమానప్రయాణం చేసేలా ఉడాన్ పథకం సంస్కరణలు తీసుకొస్తోంది. ఈ పథకం ప్రారంభించినప్పటి నుంచి 619 కొత్త మార్గాలను నెట్‌వర్క్‌లో జోడించింది. ఇది చిన్న పట్టణాలు, నగరాలకు ప్రత్యక్ష విమాన కనెక్టివిటీని పొందేందుకు దోహదపడుతుంది. విమానాశ్రయాల సంఖ్యను విస్తరించడంపై ప్రభుత్వం దృష్టి సారించడంతోనే ఇది సాధ్యమవుతుందని మంత్రి చెప్పారు. ప్యాసింజర్ కనెక్టివిటీకి మించి భారత్ గ్లోబల్ మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్హాల్ (ఎంఆర్ఒ) హబ్‌గా కూడా నిలదొక్కుకుంటోంది. 2031 నాటికి ఎంఆర్ఒ విభాగం 4 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. దేశీయ, అంతర్జాతీయ విమానాల నిర్వహణ అవసరాలను తీర్చే ప్రపంచ స్థాయి సౌకర్యాలను సృష్టించే దిశగా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.



# వాణిజ్యం

# పెరగనున్న ఉల్లి, టమాటా ధరలు!

**ముంబై, జూన్ 3:** ప్రస్తుతం కాస్త చౌకగా లభి స్తున్న ఉల్లిపాయ, టమాటాలు మరికొన్ని రోజుల్లో భారీగా ధర పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్రలో భారీ వర్షాల కారణంగా ఉల్లిపాయ, టమోటా పంటలు దెబ్బతిన్నాయి. దీని కారణంగా టమాటాలు, ఉల్లిపాయల సరఫరా తగ్గింది. దీని ప్రభావం ధరలలో కనిపిస్తుంది. జూన్‌లోనే టమోటా ధర రిటైల్‌లో రూ.24 నుండి రూ.30కి పెరిగింది. ఇది రాబోయే రెండు వారాల్లో రెట్టింపు అవుతుం దని, నెలలో రూ.80 నుండి రూ.100కి చేరుకుంటుందని అంచనా. మరో వైపు, ఉల్లిపాయల ధరలు కూడా కిలోకు రూ.6 పెరిగాయి.రాబోయే ఒక నెలలో ఉల్లిపాయ ధర రూ.50కి చేరుకోవచ్చు. నిజానికి మే నెల రెండవ పక్షం రోజుల్లో మహారాష్ట్రలో ఉల్లిపాయ ధరలలో 20 శాతం పెరుగుదల కనిపించింది. దీని ప్రభావం దేశంలోని ఇతర మార్కెట్లలో లేదా దేశ రాజధాని ఢిల్లీలో కనిపిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఉల్లిపాయ, టమాటా రెండింటి పంట చాలా దారుణంగా ఉంది. భారీ వర్షాల ప్రభావం సరఫరాపై కూడా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో, ఉల్లిపాయ, టమాటా ధరలు మరింత పెరగవచ్చు. ఢిల్లీలో ఉల్లిపాయ, టమాటా ధరలు ఎంత పెరిగాయి. గత రెండు రోజుల్లో అంటే జూన్ 1, 2 తేదీలలో ఉల్లిపాయ, టమాటా ధరలు 40 నుండి 50 శాతం పెరిగాయి. మే 31న దేశ రాజధాని ఢిల్లీలో ఉల్లిపాయ రిటైల్ ధర కిలోకు రూ. 20 ఉండగా, జూన్ 2న అది కిలోకు రూ. 30కి పెరిగింది. మరోవైపు, గత నెల చివరి రోజున టమాటా రిటైల్ ధర కిలోకు రూ.20గా ఉండగా, అది ఇప్పుడు కిలోకు రూ.35కి పెరిగింది.



# తగ్గనున్న వంట నూనెల ధరలు!

**న్యూఢిల్లీ, జూన్ 3:** ముడి వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 10 శాతం తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో వచ్చే రెండు వారాల్లో రిటైల్ స్థాయిలో వంట నూనెల ధరలు 5-6శాతం తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇటీవలి కాలంలో దాదాపు 17శాతం పెరిగిన వంట నూనె ధరలు ఎట్టకేలకు దిగివచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఇది సింగిల్ డిజిట్‌కు చేరుకుంటుందని భావిస్తున్నట్లు నిపుణులు వెల్లడించారు. తగ్గిన సుంకాలవల్ల కలిగే ప్రయోజనం మరో 15 రోజుల్లో రిటైల్ ధరల్లో ప్రతిఫలిస్తుందని భావిస్తున్నారు. హోల్‌సేల్ మార్కెట్లు ఇప్పటికే ధరలు తగ్గుముఖం పట్టే సంకేతాలను చూపిస్తున్నాయని మార్కెట్ వర్గాలు తెలియచేస్తున్నాయి. ధరలదిద్దుబాటు కేవలం దిగుమతి చేసుకునే నూనెలకే పరిమితం కాదని కూడా తెలిపాయి. దిగుమతులపై ఆధారపడని ఆవనూనె కూడా వంటనూనెలపై కూడా 3-4శాతం తగ్గు దలను చూడవచ్చని తెలిపాయి. ముడి వంట నూనె, రిఫైన్డ్ ఆయిల్ సుంకాల మధ్య వ్యత్యాసం 12.5శాతం నుంచి 22.5 శాతానికి పెరగడం వల్ల కంపెనీలు ముడినూనెను దిగుమతి చేసుకుని దేశీయంగా శుద్ధి చేయడం చాలా ఖర్చుతో కూడుకుంది. అయితే తాజాగా 10 శాతం సుంకం తగ్గింపు నిర్ణయం ఈ విభాగంలోని వ్యాపారాలకు బూస్ట్‌గా నిలుస్తుందని కూడా తెలిపాయి. ప్రభుత్వ నిర్ణయంతో వంట నూనెల దేశీయ రిటైల్ ధరలు క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14